RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,269 | శుక్రవారం 31-07-2026 | పేజీలు -12 | వెల రూ.2/-

## జైలైనా సరే స్వదేశానికే'.. బంగ్లాదేశ్‌కు తిరిగొస్తానన్న మాజీ ప్రధాని షేక్ హసీనా




- అరెస్టు కావడం, జైలు లేదా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ..
- ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ నాటికి స్వదేశానికి వెళ్లాలని నిశ్చయించుకున్నానని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పునరుద్ఘాటించారు.

ఢిల్లి : రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంతో పదవికి రాజీనామా చేసిన 2024 ఆగస్టులో బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు పారిపోయి వచ్చిన హసీనా.. ప్రస్తుతం న్యూఢిల్లీలో

## ఎన్నిసార్లు చెప్పాలి'- జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ భారత్ లో అంతర్భాగమే

- జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ పై తప్పుడు సమాచారం వ్యాప్తి
- ఆ ప్రాంతాలు భారత్ లో అంతర్భాగమేనని స్పష్టం చేసిన విదేశాంగ మంత్రిత్వశాఖ

ఢిల్లి : జమ్మూకశ్మీర్ పై పదే పదే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నవారికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఓ) బుధవారం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఓ ప్రముఖ అమెరికన్




టీవీ షోలోని ఒక క్యారెక్టర్ వైరల్ మీమ్ ను షేర్ చేస్తూ, "నేను మీకు ఇది ఎన్ని సార్లు వివరించాలి?" అనే క్యాప్షన్ ను జతచేసింది. ఈ విధంగా మొత్తం జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగాలే అని మరోసారి స్పష్టం చేసింది. భారత విదేశాంగ శాఖ తన ఇన్ స్టా పోస్టులో "జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలపై పదేపదే అబద్ధాలు చెబుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తే, మా స్పందన ఇలానే ఉంటుంది" అని తేల్చిచెప్పింది. "ప్రస్తుతం పాకిస్థాన్ ఆక్రమణలో ఉన్న ప్రాంతాలతో సహా భారత్ లో ఉన్న జమ్మూకశ్మీర్ , మిగతా..2లో

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్
# విపక్షాల నినాదాల మధ్య ఆమోదం

- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా




ఢిల్లి : యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. 'వుయ్ వాంట్ జస్టిస్' అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది




- సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను పట్టించుకోవడం లేదన్న కవిత
- టీఎస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న
- ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు డ్రామా ఆడుతున్నారని విమర్శ

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలన్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా...

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు
# సుప్రీంకోర్టులో భారీ ఊరట

- తెలంగాణలోని కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఊరట కల్పించింది.
- కేంద్ర పర్యావరణ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండాన్ని రద్దు చేసినప్పటికీ..
- ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులు చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది.



హైదరాబాద్, జులై 29: తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం(రావీ)ను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న మిగతా..2లో

## సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి



సర్ ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

ఢిల్లీ, జులై 29 : ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. మిగతా..2లో

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి




- ఆగస్టు 1న ప్రధాని చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభం
- విమానాశ్రయ ప్రారంభోత్సవానికి తరలిరావాలని ప్రజలకు మంత్రుల విజ్ఞప్తి
- లక్షలాది మంది రాక నేపథ్యంలో స్థానిక నేతలకు మంత్రుల దిశానిర్దేశం

అమరావతి : భోగాపురంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయం అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఈ చారిత్రక ఘట్టాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉత్తరాంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీ జనసమీకరణపై దిశానిర్దేశం : ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం, నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా..2లో

## తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా



- తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.
- దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి.
- పలు చోట్ల వరద ఉద్ధృతికి రహదారులు కొట్టుకుపోయాయి.
- తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా

హైదరాబాద్: తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి. మిగతా..2లో

## తప్పుడు స్టేట్ మెంట్లతో పొగాకు రైతులకు నష్టం చేయొద్దు - జగన్ కు మంత్రి అచ్చెన్నాయుడు హితవు




- పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దన్న మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి : 'రైతుల శ్రేయస్సు కోరుకోవడమే రాజకీయ నాయకుడి లక్షణం', వారికి ఉపయోగపడే నిర్మాణాత్మక సలహాలు ఇస్తే ఆహ్వానిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్

## సమాజానికి ఏం సందేశం ఇస్తారు?
# నేరప్రవృత్తి ఇకనైనా మార్చుకోరా

- సీదిరి పరామర్శకు జగన్ వెళ్లడంపై సీఎం ఆగ్రహం
- వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ నేత ఉన్నారని సీఎం మండిపాటు

అమరావతి : వ్యవస్థలు నిర్మాణం చేసేవాళ్లు, చట్టాలను గౌరవిస్తూ న్యాయనికి లోబడి నడుచుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలంటే గౌరవం లేదని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. వ్యవస్థలు నిర్మాణం చేద్దామనే సంకల్పంతో ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారని, కానీ గొడ్డలి పార్టీ నేతలు అందుకు భిన్నమని సీఎం అభిప్రాయపడ్డారు. సచివాలయంలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధినేత తీరుపై అసహనం వ్యక్తం చేశారు. సీఎం ఆగ్రహం: సీదిరి అప్పలరాజును



పరామర్శించేందుకు రేపు జగన్ జైలు బాట పడుతున్న విషయాన్ని నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ నేత ఉన్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలిచేద్దాం అనుకున్న వారిని పరామర్శించి సమాజానికి ఏం సందేశం ఇస్తారని చంద్రబాబు నిలదీశారు. వైఎస్సార్సీపీది హింసాప్రవృత్తి: మిగతా..2లో

## నల్లమలలో శాశ్వతంగా పులి గర్జన ఉండేలా చేయడమే లక్ష్యం: డిప్యూటీ సీఎం పవన్



- ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా వన్యప్రాణి ప్రేమికులకు పవన్ శుభాకాంక్షలు
- జాతీయ జంతువు పులిని కాపాడుకుందామని పిలుపునిచ్చిన పవన్
- ఏపీలో 68 పులులు, 11 పులి పిల్లలు ఉన్నట్లు తేలిందన్న పవన్

అమరావతి : రాష్ట్రంలో పులుల సంరక్షణతో పాటు వాటి సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## సమాజానికి ఏం సందేశం ఇస్తారు?

# నేరప్రవృత్తి ఇకనైనా మార్చుకోరా

కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం ఆసుపత్రికి తీసుకెళ్లామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదన్నారు. పుట్టిన రోజులకు గొడ్డళ్లతో జంతు బలులు చేసి రాక్షసానందం పొందే హింస ప్రవృత్తి ఆ పార్టీదన్నారు. నేరాల నియంత్రణకు 2014-19 మధ్య 15 వేల సీసీ కెమెరాలు రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తే వైఎస్సార్సీపీ హయాంలో వాటిని నిర్వీర్యం చేశారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే వాటిని పునరుద్ధరించామన్నారు. నేరస్థుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నామన్నారు. రోడ్డు ప్రమాదంలో ఫాస్టర్ ప్రవీణ్ చనిపోతే హత్యగా చిత్రీకరించి రాజకీయ బురద చల్లారన్నారు. నేరస్తులకే ఆయన అండ: సీసీటీవీ ఆధారాలు అన్నీ బయటపెట్టే సరికి తోకముడిచారని వ్యాఖ్యానించారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారన్న చంద్రబాబు, ఆలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారని ఆరోపించారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించటమే పనిగా గొడ్డలి పార్టీ ఉందని దుయ్యబట్టారు.

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

## సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి: భట్టి విక్రమార్క

ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 'సర్'పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏ(దీూూ)లను నియమించినట్లు చెప్పారు. 50 నుంచి 60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో వందశాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

### ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం..

కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు (బుధవారం) జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీ చంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో 'సర్' ప్రక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా

పలు చోట్ల వరద ఉధృతికి రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా తడిసిముద్దవుతోంది.

## జైలైనా సరే స్వదేశానికే.. బంగ్లాదేశ్‌కు తిరిగొస్తానన్న మాజీ ప్రధాని షేక్ హసీనా

ఓ రహస్య ప్రాంతంలో ఉన్న సంగతి తెలిసిందే. స్వదేశానికి తిరిగి రావడం వల్ల కలిగే పరిణామాలను ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆమె చెప్పారు. 'నన్ను చంపొచ్చు.. అరెస్ట్ చేయొచ్చు.. జైల్లో పెట్టొచ్చు' అని ఏఎఫ్‌పీ అడిగిన ప్రశ్నలకు మెయిల్ ద్వారా ఆమె సమాధానం ఇచ్చారు. 'అక్కడకు వెళ్తే నా పరిస్థితి ఎలా ఉంటుందో నాకు పూర్తిగా తెలుసు. అయినా, నా ప్రజలు నన్ను పిలుస్తున్నారు కాబట్టి నేను తిరిగి వెళ్లాలనుకుంటున్నాను.. " అని ఆమె అన్నారు. తాను, తన రాజకీయ మిత్రులు ప్రవాసం నుంచి తిరిగి వచ్చి బంగ్లాదేశ్‌లోని కోర్టులను ఎదుర్కొంటామని హసీనా ఇటీవల రాయిటర్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రమైన అణచివేతకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. "ఒకవేళ మరణమే వస్తే.. అది నా దేశం మట్టిలోనే రావాలని కోరుకుంటున్నానని, ఎక్కడైతే తన తల్లిదండ్రులు సమాధులు ఉన్నాయో? ఎక్కడైతే వారి రక్తం చిందిందో అక్కడే కన్నుమూయాలనేది నా కోరిక' అని హసీనా స్పష్టం చేశారు. జులై 2024లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థుల నేతృత్వంలో జరిగిన నిరసనలపై షేక్ హసీనా ప్రభుత్వం వ్యవహరించిన తీరు, 15 ఏళ్ల ఆమె పాలన ముగియడానికి దారితీసిన ఘటనలపై బంగ్లాదేశ్‌కు చెందిన 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' ఆమెకు మరణశిక్ష విధించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు రిజర్వేషన్లను కల్పించడాన్ని యువత తీవ్రంగా వ్యతిరేకిస్తూ వీధి పోరాటాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఆందోళనకారులపై భద్రతా దళాలు ఉక్కుపాదం మోపడంతో చివరకు దేశవ్యాప్త ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా రూపాంతరం చెందింది. నెలల పాటు కొనసాగిన నిరసనల్లో వందల మందిని నిర్బంధించగా.. ఈ ఘటనల్లో వేలాది మంది గాయపడ్డారు. చివరకు ఆందోళనలు తీవ్రమై దేశం మొత్తం వ్యాప్తిచెందడంతో ఆగస్టు 2024లో ఆమె రాజీనామా చేసి, ప్రాణాలు కాపాడుకోడానికి బంగ్లాదేశ్‌ను వీడారు. అనంతరం మొహమూద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం హసీనా, ఆమె క్యాబినెట్‌లో మంత్రులకు వ్యతిరేకంగా పలు క్రిమినల్ కేసులు నమోదుచేసింది. తర్వాత ఆమె పార్టీ అవామీ లీగ్‌పై నిషేధం విధించి, అదే సమయంలో పలువురు సీనియర్ పార్టీ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) విజయం సాధించి, తారిక్ రెహమాన్ నూతన ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. షేక్ హసీనా, ఆయన తల్లి ఖలేదా జియా మధ్య ఆధిపత్యంలో దశాబ్దాల పాటు సాగిన రాజకీయాల తర్వాత.. ఎన్నికైన మొదటి పురుష ప్రధానమంత్రిగా నిలిచారు. వారి ఇరువురి మధ్య దశాబ్దాల పాటు సాగిన వైరాన్ని 'బ్యాటిల్ ఆఫ్ బేగమ్స్'గా వర్ణిస్తుంటారు.

## బొగ్గు బ్లాక్ అలొకేషన్ కేసు- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

ఈ మేరకు సీజేఐ నేతృత్వంలోని బెంచ్ నిర్ణయం- ఈ కేసులో మన్మోహన్ సింగ్‌కు సీబీఐ క్లీన్‌చిట్- కేసు కొనసాగించిన ట్రైల్ కోర్టు తీరును తప్పు పట్టిన బెంచ్

ఢిల్లీ : మాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. 2005లో ఒడిశాలోని తలబీరా-2 బొగ్గు బ్లాక్ కేటాయింపునకు సంబంధించిన కుంభకోణం కేసులో ఆయనకు క్లీన్ చీట్ ఇచ్చింది. ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టును పరిశీలించి, ప్రత్యేక కోర్టు జారీ చేసిన సమన్లను బుధవారం రద్దు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. కేసును పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు న్యాయమూర్తికి ఎటువంటి కారణం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మన్మోహన్ సింగ్ మరణించిన నేపథ్యంలో ఈ అప్పీల్‌ను కొట్టివేసే అవకాశం ఉన్నప్పటికీ, ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసిన అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం పేర్కొంది. అయితే, సీబీఐ సమర్పించిన క్లోజర్ రిపోర్టులను తిరస్కరించి, నిందితులకు సమన్లు జారీ చేయాల్సిన అవసరం స్పెషల్ కోర్టు జడ్జికి ఎంతమాత్రం లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు నిర్దేశించిన న్యాయ ప్రమాణాల ప్రకారం ఈ వ్యవహారాన్ని పరిశీలించామని వివరించింది.

కేసు వివరాలు!

2005లో ఒడిశాలోని తలబీరా-2 బొగ్గు గనికి సంబంధించిన కేసు ఇది. అయితే, ఆ సమయంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ బొగ్గు, గనుల శాఖల బాధ్యతలను కూడా చూశారు. అప్పట్లో ఈ కేటాయింపులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో సీబీఐ విచారణ ప్రారంభించింది. ఈ కేసులో మన్మోహన్ సింగ్‌తో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ మంగళం బిర్లా, మాజీ బొగ్గు శాఖ కార్యదర్శి పి.సి. పరాఖ్‌తో పాటు మరో ముగ్గురిని ప్రత్యేక సీబీఐ కోర్టు నిందితులుగా పరిగణిస్తూ సమన్లు జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, విచారణ ప్రారంభ దశలోనే సుప్రీంకోర్టు ప్రత్యేక కోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మరోవైపు, ప్రజాప్రతినిధిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటే చట్టం ప్రకారం ముందస్తు అనుమతి తప్పనిసరి అని అప్పట్లో మన్మోహన్ సింగ్ వ్యాఖ్యానించారు. తలబీరా-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు విషయంలో తాను ఎలాంటి నేరపూరిత ఉద్దేశంతో వ్యవహరించలేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ కేసులో సీబీఐ తన ఎఫ్ఐఆర్‌లో పరాఖ్, బిర్లా, మెస్సర్స్ హిండాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఇతర వ్యక్తుల పేర్లను చేర్చింది. ఆ తర్వాత ఏజెన్సీ కోర్టులో నివేదికను దాఖలు చేయగా కోర్టు దానిని స్వీకరించడానికి నిరాకరించింది. మన్మోహన్ సింగ్‌ను, అప్పటి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లోని కొందరు ఉన్నతాధికారులను, అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ టి.కె.ఎ. నాయర్, ప్రైవేట్ సెక్రటరీ బి.వి.ఆర్. సుబ్రమణ్యంతో సహా విచారించాలని కోర్టు సీబీఐని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ మంగళం బిర్లా, మాజీ బొగ్గు శాఖ కార్యదర్శి పి.సి. పరాఖ్, అలాగే ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ముగ్గురికి కూడా ఉపశమనం లభించింది. గతకొంతకాలంగా వీరిపై కొనసాగుతున్న క్రిమినల్ చర్యలకు ముగింపు పలికినట్లయింది. ఇదిలా ఉండగా, భారత 13వ ప్రధాని అయిన మన్మోహన్ సింగ్

# తప్పుడు స్టేట్ మెంట్లతో పొగాకు రైతులకు నష్టం చేయొద్దు - జగన్ కు మంత్రి అచ్చెన్నాయుడు హితవు

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో పొగాకు ధరల పతనంపై ఇటీవల తీవ్ర విమర్శలు చేశారు. పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దని ఆయన హితవు పలికారు. 'నీ స్టేట్‌మెంట్ల వల్ల రైతులు మరింత ఒత్తిడిలోకి గురయ్యే అవకాశం ఉందని, కనీసం అదైనా ఆలోచించు జగన్మోహన్ రెడ్డి' అంటూ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పొగాకు రైతులను గతంలోనూ, ఇప్పుడూ సక్రమంగా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదేనని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు అండగా ఉంటున్నాం: 2014-15లో ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి 20 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి అప్పటి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. గత ఏడాది 25 మిలియన్ కేజీల హెచ్‌డీ బర్లీ పొగాకును రూ. 270 కోట్లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామన్నారు. కేంద్రంతో సంప్రదింపులు పొగాకు కంపెనీలపై ఒత్తిడి తెచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులకు కేజీకి 20 సాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టామన్నారు. అలాంటి స్టేట్ మెంట్లు వద్దు: పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు రూ. 188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశామని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిరోజూ పొగాకు రైతుల సమస్యలపై సమీక్షిస్తూ తగిన ఆదేశాలు ఇస్తున్నారన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యలు జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదా అని నిలదీశారు. 'జగన్మోహన్ రెడ్డి రైతులకు మంచి చేసే పని చేయి, వారిని మభ్యపెట్టడానికే చేసే నీ స్టేట్‌మెంట్లు మానుకోవాలి' అని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు.

# నల్లమలలో శాశ్వతంగా పులి గర్జన ఉండేలా చేయడమే లక్ష్యం: డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజి తరువాయి

వన్యప్రాణి ప్రేమికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 2010లో పులుల సంరక్షణ కోసం చేసిన సంకల్పాన్ని అమలు చేస్తూ, జాతీయ జంతువు పులిని కాపాడుకుందామన్నారు. పులులను సంరక్షించడం అంటే మన అడవులను, జల వనరులను, వన్యప్రాణులను, భావితరాలకు అందించాల్సిన సహజ వారసత్వాన్ని కాపాడటమని తెలిపారు. నల్లమల అడవులో పులి గర్జన: జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పులుల సంరక్షణలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపామని పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తూర్పు కనుమల్లో పులుల పునరుజ్జీవం వైపు అడుగులు వేస్తున్నామన్నారు. నల్లమల అడవుల్లో పులి గర్జన శాశ్వతంగా ఉండేలా చేయడమే లక్ష్యమని పవన్ తెలిపారు. మన దేశంలోనే 75 శాతం పులులు: "ప్రాజెక్ట్ టైగర్" వంటి కార్యక్రమాల ద్వారా నేడు ప్రపంచంలోని పులులలో దాదాపు 75 శాతం మన దేశంలో నివసిస్తున్నాయన్నారు. ఇది భారతదేశం సాధించిన అపూర్వ పర్యావరణ విజయానికి నిదర్శనంగా అభివర్ణించారు. దేశంలోనే అతి పెద్ద పులుల సంరక్షణ ప్రాంతమైన నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్ మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణమన్నారు. తాజా అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 68 పులులు, 11 పులి పిల్లలు ఉన్నట్లు తేలటం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పులుల సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అలాగే వేట నిరోధక వ్యవస్థను బలోపేతం చేశామని వివరించారు. డ్రోన్లు, కెమెరా ట్రాప్‌లు, ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా అటవీ ప్రాంతాల నిఘాను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు: తూర్పు కనుమల్లో పులుల జనాభాను పెంచేందుకు మహారాష్ట్రలోని చంద్రపూర్ అటవీ పరిధి నుంచి 2 ఆడ పులులను, మధ్యప్రదేశ్ నుంచి మరో రెండు ఆడ పులులను తీసుకురావడానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. దీనికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖతో పాటు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో



చర్చించామన్నారు. పులుల సంరక్షమ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా పవన్ అభివర్ణించారు. నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్‌లో వేట నిరోధక శిబిరాల సంఖ్యను 89 నుంచి 150కు పెంచామన్నారు. దీనివల్ల సుమారు 800 మంది గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పవన్ తెలిపారు. పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి నిబద్ధతతో పనిచేస్తోందన్నారు.

# భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి

మొదటి పేజి తరువాయి

ప్రారంభోత్సవ సభకు ఉమ్మడి జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని మంత్రులు తెలిపారు. ఇంతపెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మంత్రులు నారాయణ, రవికుమార్ వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. జనసమీకరణ, భద్రత, రవాణా ఏర్పాట్లపై స్థానిక నేతలకు పలు కీలక సూచనలు చేశారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. భోగాపురంలో విమానాశ్రయం ఏర్పాటు కావడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. గతంలో అశోక్ గజపతిరాజు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దీనికి అడుగులు పడ్డాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం : గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో భోగాపురం విమానాశ్రయ పనులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు విమర్శించారు. అప్పట్లో పనులన్నీ నత్తనడకన సాగాయన్నారు. అయితే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. కూటమి రాకతో విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి



అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. విజయనగరం నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇప్పటి వరకు నగరంలో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సౌకర్యాల కల్పన కోసం రూ. 36 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు ఆయన అధికారికంగా వెల్లడించారు. ఈ నిధులతో నగర రూపురేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలకు చెక్ : విజయనగరం జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. లో-వోల్టేజీ, విద్యుత్ కోతల సమస్యలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాగా, విజయనగరం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్‌లకు స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ఆగస్టు 1న ప్రధాని మోదీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు జయప్రదం చేయాలి. విజయనగరం అభివృద్ధికి మా ప్రభుత్వం రూ. 36 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ విమానాశ్రయానికి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు గారిని ప్రారంభోత్సవానికి ఆహ్వానించాం. వైఎస్సార్సీపీ హయాంలో ఈ పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కూటమి ప్రభుత్వం రాకతోనే పనులు శరవేగంగా పూర్తయ్యాయి." -పి. నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి "ప్రధాని సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నియోజకవర్గాల్లో పర్యటించి స్థానిక నేతలకు దిశానిర్దేశం చేశాం. సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి. అలాగే విజయనగరంలో దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం."

# రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది

మొదటి పేజి తరువాయి



మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్‌కోను పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు. బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జెన్‌కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు.

ఎన్నిసార్లు చెప్పాలి'- జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ భారత్ లో అంతర్భాగమే

లద్దాఖ్ లు భారతదేశంలో విభాజ్య అంతర్భాగాలు. ప్రస్తుతం పీవోకేలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియ, పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణను కప్పిపుచ్చుకోవడానికి, ఆ ప్రాంతంలో జరుగుతున్న ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇస్లామాబాద్ దశాబ్దాలుగా చేస్తున్న వ్యవస్థాగత ఆర్థిక దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు ప్రత్యక్ష పర్యవసానమే పీవోకేలో జరుగుతున్న భారీ నిరసనలు."

- భారత విదేశాంగ శాఖ

ఫ్యాక్ట్ చెక్ భారత విదేశాంగ శాఖ తన ఎక్స్ ఖాతాలో ఇదే సందేశాన్ని షేర్ చేస్తూ, ఒక నెటిజన్ చేసిన తప్పుడు వాదనలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే? ఓ నెటిజన్ తన పోస్టులో జమ్మూకశ్మీర్ గురించి తప్పుడు వాదనలు చేశాడు. "జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ భారత్ లో అంతర్భాగాలు కావు. ఐరాస తీర్మానాల ప్రకారం, ఆ మొత్తం ప్రాంతం వివాదాస్ప భూభాగం. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ, భారత్ 2019లో ఆ ప్రాంతాన్ని అక్రమంగా విలీనం చేసుకుంది. అలాకాకుండా పాక్ అధీనంలోని జమ్మూకశ్మీర్ కు పాక్షిక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంది. కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారాన్ని నిరాకరిస్తూ, ఏజేకే ఎన్నికలను నామమాత్రపు ఎలక్షన్స్ అనడం పూర్తిగా కపటత్వం. కేవలం నియంత్రణ రేఖ (ఎల్ వోసీ)కి భారత్ వైపు ఉన్న ప్రాంతంలోనే బలవంతపు ఆక్రమణ ఉంది" అని అన్నాడు. ఈ వాదనలను భారత విదేశాంగ శాఖ పూర్తిగా తిరస్కరించింది. పాకిస్థాన్ ఆక్రమణలో ఉన్న భూభాగాలన్నీ భారత్ తో విడదీయరాని భాగాలను స్పష్టం చేసింది. ప్రస్తుతం పీఓకేలో పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు కేవలం కంటితుడుపు చర్యలేనని పేర్కొంది. పీఓజేకేలోని రావల్ కోట్ , మిర్పూర్ ప్రాంతాల్లో ప్రాథమిక హక్కుల కోసం జరుగుతున్న నిరసనలపై పాకిస్థాన్ భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో గత రెండు రోజుల్లో పలువురు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎంఈఏ ఈ విధంగా ఘాటుగా స్పందించింది.

పీఓకేలో నిరసనలు

మానవ హక్కులను నిరాకరించడానికి వ్యతిరేకంగా పీఓకే ప్రజలు గత 52 రోజులుగా నిరసనలు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, రసనకారులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఇతర డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ అధికారుల మధ్య సోమవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో, వేలాది మంది ప్రజలు ముజఫరాబాద్ వైపు మార్చ్ కు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రావల్ కోట్ లో పాక్ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పులను ఖండించారు. రావల్ కోట్ లో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో సుమారు 14 మంది మరణించగా, చాలా మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. దీనితో జూన్ 5 నుంచి జులై 28 మధ్య మరణించిన నిరసనకారుల సంఖ్య 67కు చేరిందని జేఏఏసీ చెప్పింది. మరణించిన వారిని 'అమరవీరులు'గా పేర్కొంటూ, తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసింది. మరోవైపు పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రజా సంకల్పాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పీఓజేకే నాయకులు ఆరోపిస్తున్నారు. అరెస్టులు, బెదిరింపులు, భారీ భద్రతా మోహరింపుల ద్వారా అధికారులు ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. మరోవైపు రావల్ కోట్ లో నిరసనకారులపై పాక్ భద్రతా దళాలు జరిపిన మారణకాండపై తక్షణమే, స్వతంత్ర, పారదర్శక విచారణకు ఆదేశించాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ పాకిస్థాన్ అధికారులను కోరింది.

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్ - విపక్షాల నినాదాల మధ్య ఆమోదం

మొదటి పేజి తరువాయి

ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది.

రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాషను వాడారు: జితేంద్రసింగ్

అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాష వాడారని దుయ్యబట్టారు. "ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను 'ఇడియట్' అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది."

### జితేంద్రసింగ్, పీఎంవో సహాయ మంత్రి

కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు- మేజిస్ట్రేట్ ఇస్తారు: జితేంద్రసింగ్ కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్ ఖండించారు. "కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్‌డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్‌డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం." అని జితేంద్ర సింగ్ అన్నారు.

### గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష

పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు-2026ను ఇంతకుముందు కేంద్రం ప్రతిపాదించింది. పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది.

## కాంగ్రెస్ నాయకుల తీరు 'అయిపోయిన పెళ్లికి బాజంత్రీలు వాయిస్తున్నట్లుగా' కనిపిస్తోంది..



మధిర జూలై 30: లోకల్ గైడ్:మధిరలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత అల్పాహార పథకం ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారం చూస్తుంటే,అది అయిపోయిన పెళ్లికి బాజంత్రీలు వాయిస్తున్నట్లుగా అనిపిస్తోంది.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత అల్పాహారం అందించే ఆలోచన చేసి,ఆ దిశగా చర్యలు ప్రారంభించారు.అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది.ఇప్పుడు అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన తర్వాత అదే పథకాన్ని ప్రారంభించి,కొత్తగా తామే తీసుకొచ్చిన కార్యక్రమంలా ప్రచారం చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంగా కనిపిస్తోంది.ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే,ఇటీవలే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రచారం చేశారు.మరి కొద్ది రోజులకే మళ్లీ అదే కార్యక్రమానికి ప్రారంభోత్సవం పేరుతో మరోసారి ప్రచారం చేయడం ఎందుకు? ఒకే కార్యక్రమాన్ని ఎన్నిసార్లు ప్రారంభిస్తారు? ప్రజలను అయోమయానికి గురి చేయడానికేనా ఈ హడావిడి? అంతేకాకుండా, ఈ కార్యక్రమం నిర్వహణలో హరే కృష్ణ చారిటబుల్ కమ్యూనిటీ కిచెన్ కీలక పాత్ర పోషిస్తోంది.అలాగే అరవిందో మరియు డివిస్ ఫార్మా వంటి సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల ద్వారా సహకారం అందిస్తున్నాయి.వారి సహకారంతో అమలవుతున్న కార్యక్రమాన్ని పూర్తిగా కాంగ్రెస్ పార్టీ ఘనతగా చూపించడం సరికాదు.సేవ చేసిన సంస్థలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా పార్టీ ప్రచారంగా మార్చడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే.ఇది ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే అధికారిక కార్యక్రమం.అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు పెద్ద ఎత్తున హాజరై పార్టీ కార్యక్రమంలా ప్రచారం చేయడం ఎందుకు? ఇది ప్రభుత్వ కార్యక్రమమా? లేక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా? మున్సిపాలిటీ పరిధిలో జరిగే కార్యక్రమంలో కనీసం మున్సిపల్ చైర్మన్‌కు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా ఏ ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి.ప్రభుత్వ పథకాలు ఏ ఒక్క పార్టీ సొత్తు కావు.ప్రజల పన్నుల డబ్బుతో,సేవా సంస్థలు,కార్పొరేట్ సంస్థల సహకారంతో అమలయ్యే కార్యక్రమాలను పార్టీ ప్రచార వేదికలుగా మార్చడం మానుకోవాలి.ప్రచారాల కంటే ప్రజలకు సేవ చేయడం ముఖ్యం.ఒకే కార్యక్రమాన్ని పదేపదే ప్రారంభించినట్లు ప్రచారం చేయడం కాదు... వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం అధికారంలో ఉన్న వారి బాధ్యత. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వై.వి.అప్పారావు,కనుమూరి,వెంకటేశ్వరరావుఅరిగె శ్రీనివాసరావు,వంకాయలపాటి వెంకటేశ్వరరావు,పరిసా శ్రీనివాసరావు,ప్యారీ, ధిల్,ఇక్బాల్,సైద్,ఆళ్ల నాగబాబు,వేల్పుల శివ, చిదిరాల రాంబాబు,సీతయ్య,తదితరులు, నాయకులు,పాల్గొన్నారు...

## వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 30 : గత రెండు రోజులుగా ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ భుజంగరావు తెలిపారు. వర్షాల వల్ల జిల్లాలో నెలకొని ఉన్న పరిస్థితులను కంట్రోల్ రూమ్ ద్వారా సమీక్షించడం జరుగుతుందని అన్నారు. భారీ వర్ష సూచనల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధంగా ఉండాలని క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడినట్లు సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలని కంట్రోల్ రూమ్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నామని అన్నారు. వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 - 220183 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్ట్యా



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై30(లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు లో వరద నీటి సమస్య చెప్పిన వెంటనే సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్న వార్డు లో స్వయంగా పర్యటిస్తూ లోతట్టు ప్రాంతాలన్నీ పరిశీలిస్తూ ఆయా వార్డు ప్రజలను అప్రమత్తం చేస్తు వర్షపు నీరు ఎక్కడ నీలువకుండ దగ్గర ఉండి జేసిబి సహాయంతో కాలువలను తిపిస్తున్న సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ రమేష్,7వ వార్డ్ కౌన్సిలర్ వూట్ల వరప్రదీప్ తదితరులు.ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలిగిన వెంటనే ఆయా వార్డు కౌన్సిలర్స్ ని మున్సిపల్ కమిషనర్ కి లేదా చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నకి కాల్ చేయవలసిందిగా తెలియజేయడం జరిగింది.కాల్ చేయవలసిన నంబర్స్7396224440630953229

## చిల్డ్రన్స్ హోమ్‌ను సందర్శించిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పుష్పలత



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 30 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీలో ఉన్న చిల్డ్రన్స్ హోమ్‌ను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత గురువారం సందర్శించారు. ఇటీవల చిల్డ్రన్స్ హోమ్ నుంచి ఇద్దరు బాలికలు పారిపోయిన ఘటనపై అక్కడి ఇన్‌చార్జ్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పారిపోయిన ఇద్దరు బాలికలను నల్లగొండ జిల్లాలో పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఆమెకు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా చిల్డ్రన్స్ హోమ్‌లో పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూను పరిశీలించిన పుష్పలత, ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.బాలబాలికల ఆరోగ్యం, విద్య, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అదేవిధంగా, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, వారి సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 30: నిజామాబాద్ జిల్లా లో ఎంపిక చేసిన ప్రాజెక్టు గ్రామ పంచాయతీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ఏకీకృతం చేసి, అమలు చేసే దిశగా పనిచేయాలని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు ఆయా శాఖలను ఆదేశించారు. సమీకృత వాతావరణం మార్పులను తట్టుకోగల అభివృద్ధి చర్యలతో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఎఫ్ ఎ ఓ ఢ ఐ సి ఎం ఎం ఎం పి టి ఎఫ్ -జే పి సంయుక్తంగా అమలు చేస్తున్న గ్రామాలు పంచాయతీలు వ్యవసాయ అభివృద్ధి ప్రణాళిక తయారీ పై ఎన్ ఐ ఆర్ డి - పి ఆర్ వర్క్ షాప్ ను ఏర్పాటు చేశారు.దీన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. డాక్టర్ నిత్య, డాక్టర్ సుజిత్, డాక్టర్ సాహూ అభివృద్ధి క్షేత్ర పర్యటనలు మహిళా సభ సంప్రదింపుల ద్వారా రూపొందించిన వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికలను, వాతావరణ మార్పులను తట్టుకోగల స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికలను సమర్పించారు. వాతావరణ మార్పులను తట్టుకోగల సుస్థిరమైన వ్యవసాయ అభివృద్ధిని ప్రోత్సహించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వివిధ పథకాలను అనుసంధానించడం ద్వారా ఈ ప్రణాళికను గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో ఎలా ఏకీకృతం చేయవచ్చు వారు వివరించారు. ఎఫ్ ఎ ఓ కు చెందిన వంశీధర్ ఎం ఎం పి టి ఎఫ్ - జే పి సంయుక్తంగా కార్యక్రమ లక్ష్యాలను గురించి వివరించారు. గ్రామీణ జీవనోపాధి బలోపితం చేయవలసిన అవసరాన్ని వివరించారు. స్థానిక రైతులు పండించిన పప్పు ధాన్యాలు, నవార బియ్యం సమీకరణ సమూహిక మార్కెటింగ్ సులభతరం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వర్క్ షాప్ లో జిల్లా వ్యవసాయ అధికారి, ఐ=ఐూ డి ఆర్ డి వో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు. ధర్పల్లి మండల్ హోనాజీపేట్ దుబ్బాక ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ సెక్రటరీలు మండల ఎంపిడివోలు, ఐ కె పి ఎ పి ఎం లు మరియు సిసిఎ లు, సిరికొండ మండలంలో ని న్యావనంది, మైలారం ప్రజా ప్రతినిధులు,సర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రటరీలు, మండల ఎంపిడివో, ఎ పి ఎం, సిసిఎ పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ లో నియామకాలు వెంటనే చేపట్టాలి

### తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, నల్గొండ జిల్లా కమిటీ.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాసా చారి, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు లు డిమాండ్ చేశారు.గురు వారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు నల్లగొండ జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి నూతనంగా ఏర్పాటు చేసిన 124 ప్రీ-ప్రైమరీ పాఠశాలలలో 15 జూన్ 2026 నుండి విద్యార్థుల ప్రవేశ ప్రక్రియ ప్రారంభించబడింది. 124 ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయాల నియామకాల నోటిఫికేషన్ ఇచ్చి నెలలు గడిచిన నేటి వరకు ఆయా ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఉపాధ్యాయులు మరియు ఆయాల నియామకాలు చేపట్టక పోవడం వలన విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితి కారణంగా అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను తిరిగి ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ బాధ్యతలు అదనంగా పడటంతో ఒకటి నుండి ఐదు తరగతుల నిర్వాహణ ఇబ్బందికరంగా మారింది. ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యా లక్ష్యాల సాధనకు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. నూతనంగా ఏర్పాటు చేసిన 124 ప్రీ-ప్రైమరీ పాఠశాలలో అవసరమైన ఉపాధ్యాయులు మరియు ఆయాల నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి, విద్యార్థులకు నాణ్యమైన ప్రీ-ప్రైమరి విద్య అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 30 (లోకల్ గైడ్ తెలంగాణ)పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన అలవాట్లను ప్రతి ఒక్కరూఅలవరచుకోవాలని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ గర్రెపల్లిలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల (3) రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని స్టీల్ ప్లేట్లను తీసుకువచ్చి భోజనం చేయడానికి వినియోగించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు అని పేర్కొన్న ఆయన, ఉపాధ్యాయులు ఆచరించే మంచి అలవాట్లను విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం అనుసరిస్తారని అన్నారు.అందువల్ల పర్యావరణ పరిరక్షణలో ఉపాధ్యాయులు ముందుండి ఆదర్శంగా నిలవాలని, ప్లాస్టిక్‌కు బదులుగా పునర్వినియోగ వస్తువులను వినియోగిస్తూ పర్యావరణ హిత జీవన విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగాసహకరించాలని, చిన్న చిన్న మార్పులే భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలవని మండల విద్యాధికారి శ్రీ ఆరేపల్లి రాజయ్య పిలుపునిచ్చారు.

## హమాలీలు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి.

-సీఐటీయూాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ప్రభుత్వ రంగ సంస్థల లో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న చేసే అమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీంలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎఫ్సిఐ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ పట్టణ కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఎఫ్సీఐ, సివిల్ సప్లై, బేవరేజస్, ఎలక్ట్రిసిటీ స్టోర్, మార్కెట్ యార్డ్ తదితర శాఖలలో ఎగుమతి దిగుమతి పనులు పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మేనేఫెస్టోలో హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వమే వ్యక్తిగత ఇన్సూరెన్స్ చేయించాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని హమాలీ కార్మికుడు పని ప్రదేశంలో చనిపోతే 25 లక్షల ఇవ్వాలని మట్టి ఖర్చుల కింద 50వేల రూపాయలు ఇవ్వాలని ఈ ప్రభుత్వం పైన అనేకసార్లు ఆందోళన పోరాటాలు నిర్వహించిన అమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు ఇప్పటికే ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేబర్ కార్డు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ మండల జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు సెప్టెంబర్ లో చలో అసెంబ్లీ హైదరాబాద్ నిర్వహించాలని కార్యాచరణ రూపొందించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ఎఫ్సిఐ హమాలి వర్కర్స్ యూనియన్ నల్గొండ బిఎస్సి గోడౌన్ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న, కార్యదర్శి పాలకూరి సైదులు కోశాధికారి నకిరేకంటి సత్తయ్య సభ్యులు రాములు సతీష్ వెంకన్న రాంబాబు రవి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి ప్రజల చిరకాల కల బస్సు డిపో...

### దసరా వరకు ఆర్టీసీ బస్సు డిపో నిర్మాణ పనులు పూర్తి..

నూతన బస్సు డిపోతో పెరగనున్న రవాణా సౌకర్యాలు..



పెద్దపెల్లి, జులై,30:( లోకల్ గైడ్ )పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్టీసీ బస్సు డిపో నిర్మాణ పనులను ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి గారితో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న బస్సు డిపో పనులను తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి గారితో కలిసి పరిశీలించడం జరిగింది అని దసరా వరకు పెద్దపల్లి బస్సు డిపో ప్రారంభించే దిశగా పనులు త్వరత్వరగా జరిగేల ఎం.డి అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు తెలిపారని అన్నారు. బస్సు డిపో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష అని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లల్లో బస్సు డిపో ఉన్నప్పటికీ మొదటి నుండి పెద్దపల్లి కూడా రెవేన్యూ డివిజన్ అయినప్పటికీ కూడా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో డిపో లేకపోవడం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి ప్రజల ఆకాంక్ష అయిన బస్సు డిపో మంజూరు చేయమని వినతి పత్రం అందజేసిన తర్వాత పెద్దపల్లి ప్రజలపై ఉన్న మమకారంతో 2024 డిసెంబర్ మాసంలో పెద్దపల్లి ప్రాంతానికి విచ్చేసి యువ వికాసం బహిరంగ సభలో బస్సు డిపో మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి బస్సు డిపోను దసరా వరకు పూర్తి చేస్తామని ఆర్టీసీ ఎండీ తెలిపారని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.

## పేదల గుడిసెల పరిశీలన ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఆరా.

### పుల్లెంల గ్రామ పరిధిలో రోడ్డు వెడల్పు నిర్మాణం ప్రదేశం పరిశీలన.

నిర్మాణంలో ఉన్న అంగన్వాడి, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హాల్ ల పరిశీలనలి..

గ్రామాన్ని అనుసంధా నించే రహదారులు, అంతర్గత రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి పై హామీ.

ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజల సౌకర్యార్థం నిర్మించే భవనాలకు భూమిని కేటాయించాలని దేవదాయ కమిషనర్ కి ఫోను.

సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారాల హామీలిస్తూ పల్లెల్లోని గల్లీల్లో మార్నింగ్ వాక్ లో......

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం, పుల్లెంల గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ వీధులన్నీ తిరుగుతూ సమస్యలను పరిశీలించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...ఇడికుడ గ్రామం నుండి తెరటిపల్లి గ్రామం వరకు రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో పుల్లెంల గ్రామం పరిధిలో జరగాల్సిన రోడ్డు వెడల్పు పనుల ప్రదేశాన్ని పరిశీలించారు.. రోడ్డు వెడల్పులో గ్రామ పరిధిలో ఎన్ని గృహాలు పాక్షికంగా పోతున్నాయి ఎన్ని గృహాలు పూర్తిగా పోతున్నాయి అనే విషయాలపై ఆరా తీశారు... అనంతరం నిర్మాణంలో ఉన్న అంగన్వాడి భవనాన్ని, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్ర భవనాన్ని, గ్రామపంచాయతీ భవనాన్ని, కమ్యూనిటీ హాల్ను పరిశీలించారు. వాటి నిర్మాణం పూర్తి అవ్వడానికి కావలసిన అంచనాలు రూపొందించాలని వ్యక్తిగత సిబ్బందికి ఆదేశించారు... వివిధ గ్రామాలతో పుల్లెంల గ్రామాన్ని అనుసంధానించే రహదారుల మంజూరు టెండర్ల విషయంపై చర్చించారు. నిరుపేదల గుడిసెల సందర్శన గ్రామంలో గుడిసెలు ఉన్న నిరుపేదల ఇంటికి వెళ్లి వారి జీవనస్థితిని పరిశీలించి ఇందిరమ్మ గృహాల మంజూరు తదితర అంశాలపై స్థానిక నాయకులతో పాటు మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు... నిజమైన నిరుపేదలై ఉండి కొన్ని సాంకేతిక సమస్యల వల్ల మంజూరు నిలిచిపోయిన వారిని గుర్తించి జాబితా రూపొందించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.. గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం భూములు కేటాయించాలని దేవాదాయ కమిషనర్ కి ఫోన్ పుల్లెంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించిన గౌరవ ఎమ్మెల్యే ఇరుకుగా ఉన్న తరగతి గదులలో విద్యార్థుల బోధన కష్టంగా ఉంటుందని విశాలమైన ఆటస్థలం తో పాటు నూతన పాఠశాల భవన నిర్మాణానికి కావలసిన భూమిని చూడాలని స్థానిక నాయకులకు చెప్పడంతో గ్రామంలో 26 ఎకరాల దేవాదాయ శాఖ భూమి ఉందని స్థానికులు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు గారికి ఫోన్ చేసి మునుగోడు నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే భవనాలు, పాఠశాలలు నిర్మించడానికి దేవాదాయ శాఖ భూమిని కేటాయించాలని కోరారు. పుల్లెంల గ్రామంలో వీధులని తిరుగుతూ గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను తన దృష్టికి తీసుకురావాలని స్థానిక నాయకులను ఆదేశించారు.. ఈ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో చండూరు మండల నాయకులతో పాటు వివిధ శాఖల మండలాధికారులు, గ్రామాధికారులు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు....

## ఎంఎల్ఏ సారు జెర చూడు మా ఊరి రోడ్డు తీరు. . ...

అద్వాన స్థితిలో చిన్న ఎల్కిచెర్ల -- శ్రీరంగాపూర్ రోడ్.. పరిస్థితి ,.

చినుకు పడితే చిత్తడే గుంతల మయంతో దిన దిన గండమే..



లోకల్ గైడ్ న్యూస్ 30 కొందుర్గ్..కొందుర్గ మండలంలోని చిన్నఎల్కి చర్ల గ్రామం నుండి శ్రీరంగాపూర్ వెళ్లే బి టి. రోడ్స్.పరిస్థితి.చాలా అధ్వానంగా మరి చాలా దారుణంగా తయారైంది మార్గములో వాహనాలు వస్తూ వెళుతూ ఉంటాయి కానీ రోడ్ నిర్మాణం గురించి గానే దాని బాగోగుల గురించి కాని ఈ ఒక్క నాయకులు సరి తూకం వేయరు నిత్యం ఏదో ఒక రకంగా ప్రమాదాలు జరుగుతున్న. ఎవ్వరు స్పందించరు ఆకాశమే హద్దుగా అక్కడ పెద్ద ఎత్తున బహుళ.జాతి కంపెనీలు వెలసిన రోడ్ నిర్మాణం మాత్రం ఎందుకు వెటరన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గోపి నర్సింలు తన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రంగా పూర్ నుంచ చిన్న చిన్న ఎల్కిచెర్ల వెళ్ళే రోడ్డు పూర్తిగా గుంతల మాయంగా మారింది అని వర్షాకాలం ఒక చినుకు పడితే రోడ్డు అంత చిత్తడే అవు తుంది అని వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందీ గా మారింది అని గ్రామనికి స్కూల్ బస్సు లు కానీ ఇతర వాహనాలకు కాని రాకపోకలకు సాగించాలంటే ఇబ్బంది కరంగా మారింది రవాణా సౌకర్యం మా ఊరు మీదుగా వెళ్లే వారికి కూడా కష్టంగా మారింది మాఊరికి మరియు మా ఉరి నుండి వెళ్లే వాహనానాలకి ఇబ్బంది కలగకుండా బి టి రోడ్డు మల్లి వేయాలని మరి అలాగే గర్భిణీ స్త్రీలు వృద్ధులు చిన్న పిల్లలు వికలాంగులు ఈ మార్గంలో వెళ్ళాలంటే చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని




గ్రామంలో నెలకొన్న కంపెనీ లు కూడా ఈ విషయంలో పాలు పంచుకొని రోడ్డు విషయంలో పాల్గొని అభివృద్ధి పాలు పంచుకోవాలి అని రోడ్డు నీ పునఃరుద్ధరించాలి అని భవిష్యత్తు లో ఎలాంటి ప్రమాదం రాకుండా నిలువరించుకో గలం అని పేర్కొన్నారు...

# అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

### అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి



రామగుండం, జులై,30 :(లోకల్ గైడ్ )గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి,మంచిర్యాల జోన్లలోని పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఆపదలో చిక్కుకున్నట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించి పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు. అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని కమిషనరేట్ పరిధిలోని డ్యామ్‌లు, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని,సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ఎవరూ అక్కడికి వెళ్లరాదని సూచించారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీసు శాఖ తరఫున అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ సహకరించాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు,కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ల రాదు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో లేదా పాడైన నిర్మాణాల వద్ద ఆశ్రయం పొందరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తాకరాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు,నాలాలు, డ్యామ్‌లు, జలపాతాలు (వాటర్ ఫాల్స్) వద్దకు వెళ్లరాదు. చేపల వేట కోసం కూడా వెళ్లకూడదు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇంటి నుంచి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్,ఆర్అండ్‌బీ, వైద్య శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ,వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న లేదా నీట మునిగిన ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా ఇరువైపులా బ్యారికేడ్లు,ప్లాస్టిక్ కోన్‌లు,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరువులు, కుంటలు,అలుగులు, ప్రధానరహదారులపై ప్రవహిస్తున్న వాగులు, వంకల వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పోలీసు అధికారులు,సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వరద నీటి కారణంగా చెరువులు, కుంటలు నిండి కట్టలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, గుంతలు ఏర్పడి వాటిలో నీరు నిల్వ ఉండడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. కాబట్టి నెమ్మదిగా, అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. కల్వర్టులు,చిన్న వంతెనలపై నీరు ప్రవహిస్తున్న సమయంలో వాహనాలతో వాటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించరాదని హెచ్చరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు, కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక శిక్షణ పొందిన 30 మంది సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని, పోలీసు సిబ్బంది 24 గంటల పాటు సహాయక చర్యలకు సిద్ధంగా ఉంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# రోగులకు అన్ని సదుపాయాలు ఉండే విధంగా చూడాలి...

### సమయానికి డాక్టర్లు , వ్యాక్సిన్లు అందడం లేదని మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే భగత్ ....



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్..నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో కమలా నెహ్రూ ఆసుపత్రిని బుధవారం నాడు ఆకస్మికంగా సందర్శించి రోగులతో మాట్లాడి వాళ్ళ తెలుసుకున్న నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్.. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడుతూ విస్తుపోయే నిజాలను వారి వద్ద నుంచి అడిగి తెలుసుకున్నారు, డాక్టర్లు సమయపాలన పాటించకపోవడంతో పాటు, అత్యవసర సేవలకు వినియోగించాల్సిన మందులను అందుబాటులో లేవని తెలుసుకొని స్టాక్ రిజిస్టర్ లను, ఇండెంట్ పెట్టిన మందులను స్టోర్ రూమ్ లో పరిశీలించారు. హాస్పిటల్ ను సందర్శించడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బాలింతలకు అందించిన కెసిఆర్ కిట్టుగాని, అప్పుడే పుట్టిన బిడ్డలకు అందాల్సిన వ్యాక్సిన్లు గాని అందుబాటులో ఉండడం లేదని, డాక్టర్లు ఎవరు సమయపాలన పాటించకుండా అత్యవసర సేవలకు అందుబాటులో ఉండడం లేదన్న విషయాన్ని ఆయన ఆయన దృష్టికి తీసుకొచ్చారు రోగులు. అనంతరం నోముల భగత్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాయకులు చేతులో కత్తెర్లు పట్టుకొని బిఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మాణం చేపట్టిన భవనాలను ప్రారంభించడానికి మాత్రమే తిరుగుతున్నారన్న విషయాన్ని కత్తెర్ల కాంగ్రెస్ అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని హంగు, ఆర్భాటాలకు వృధా చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు వైద్యం అందించడానికి ఖర్చు చేస్తే బాగుంటుందని, గతంలో బాలింతలకు అందించిన కెసిఆర్ కిట్టు లాంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేరు మార్చుకొని అయినా పేదలకు సంక్షేమ పథకాలను అందించాలని హితవు పలికారు . రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే పేదల కోసం సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ముందు ధర్నా చేయడానికి కూడా బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందని మండిపడ్డారు నోముల భగత్. ఈ కార్యక్రమంలో చెన్ను సుందర్ రెడ్డి, హీరే కార్ రమేష్ జి, లక్మాల మధు బాబు, సయ్యద్ మక్సూద్, మహమ్మద్ గని, కోడా విజయ్, యాల విజయ్, ఆదాసు విక్రమ్, బండారు లక్ష్మీనారాయణ, జిలాని, కోడా కోదండ, నజీర్, మంద శాంతకుమారి, రఫీ,లక్ష్మణ్ నాయక్, అర్జున్ నాయక్, మహేష్ నాయక్, ధారా రవి, బహదూర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు..

# పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



గండిపేట,జూలై 30 లోకల్ గైడ్: గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయం లో మాజీ కౌన్సిలర్ సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకుల తో కలిసి అరె మైసమ్మ ఆలయం వద్ద ఫుట్ ఓవర్ వంతెను నిర్మాణానికి కృషి చేయాలని ఆయన ఓ వినతి పత్రాన్ని అందించారు. అమ్మవారి ఆలయానికి వెళ్లి భక్తులకు ,పాదచారులకు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజల మౌలిక వసతుల సదుపాయాల కోసం మొదటి ప్రాధాన్యత నిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు బారీ పోలీసు బందోబస్తు -మైలార్దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ సీ హెచ్. శ్రీనివాస్.




రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 2వ తేదీ ఆదివారం నాడు జరిగే ఆషాడం మాసం బోనాల ఉత్సవాలకు అన్ని ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకు అతీతంగా సోదర భావం, భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగానే ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎల్లవేళలా పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రధానంగా భక్తులు అమ్మవారి ఆలయాల ఆధ్యాత్మిక వాతావరణాన్ని వెల్లి విరిసేలా భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. బోనాలు జరిగే ఆలయాల వద్ద తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు పత్రికా ముఖంగా వెల్లడించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు మఫ్టీ పోలీసులు, ఇతర ప్రత్యేక పోలీసులచే నిఘా ఉంటుందన్నారు. ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు గానీ, వాహనాలు కానీ సంచరించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా దయాల్ 100 నంబర్ కు సమాచారం అందించాలని సూచించారు. ఇప్పటికే బోనాల పండుగ బందోబస్తు పై తమ పోలీసు సిబ్బందికి తగ్గిన సూచనలు చేయడం జరిగిందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా శ్రేయస్సు తమకు ముఖ్యమన్నారు. పండుగ వేళల్లో ఎవరు కూడా అతిగా మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారం తమ పోలీసు సిబ్బంది విధులను నిర్వహిస్తారన్నారు. ఇక రౌడీషీటర్లు జాగ్రత్తగా ఉండాలి. పండుగల వేళ రౌడీషీటర్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్టు తెలిస్తే నేరుగా తనకు సమాచారం అందించవచ్చునన్నారు.

# కంటైనర్ లో అంగన్వాడీ కేంద్రం నర్వ మండలం జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలవాలి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 30:నర్వ మండలం జాతీయ స్థాయిలో ఆదర్శ మండలం గా నిలవాలని, ఇక్కడ చేప ట్టే అభివృద్ధి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా మన అందరం కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపు నిచ్చారు. గురువారం నారాయణ పేట జిల్లా నర్వ మండలం(యాస్పరేషన్ బ్లాక్) లోని యాంకీ గ్రామం లో నూతన కంటైనర్ అంగ న్ వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచి కల్యాణి తో కలిసి ఆమె ప్రారంభించారు. కేంద్రంలో సరస్వతి మాత చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రంలో ఎంత మంది చిన్నారులు ఉన్నారని?.అందులో శ్యామ్ మ్యామ్ చిన్నారులు ఎంత మంది ఉన్నారని అంగన్ వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్ర ఆవ రణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చిన్నారి తప్పనిసరిగా విద్యను అభ్యసించాలనీ, ఒక్క విద్యార్థి కూడా చదు వు మానేయకుండా చూడ డం మనందరి బాధ్యత అని తెలిపారు. చాలా సంవత్సరాలుగా ప్రారంభిం చాలని భావించిన ఈ అంగ న్వాడీ కేంద్రం ఈరోజు ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా, పరిశు భ్రంగాఉపయోగించుకోవాలన్నారు. ఇది సాధారణ భవనం కాకుండా కంటైనర్ మోడల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రం అని, అందరూ బాధ్యతతో సంరక్షించాలని ఆమె తెలిపారు. గ్రామంలోని మరో ప్రాంతం లో కూడా అంగన్‌వాడీ కేంద్రం అవసరం ఉంటే, తప్పకుండా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. నర్వ మండలా నికి ఏబీపీ కింద ప్రభుత్వం ప్రత్యేకంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని,మండలానికి చెందిన సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు,సంబంధిత అధికారులు ఈ మండలం లో ఇంకా ఏయే వినూత్న కార్యక్రమాలు చేపట్టవచ్చో, ఇప్పటికే ఉన్న భవనాలను ఎలా మరింత మెరుగు పరచవచ్చో ఆలోచించి ప్రతిపాదనలు తీసుకురావా లని ఆమె సూచించారు. గ్రామాల అవసరాలను యాస్పరేషన్ బ్లాక్ సమ న్వయ కర్త దృష్టికి తీసుకు వస్తే అందుబాటులో ఉన్న నిధుల నుంచి వాటికి ఆమోదం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.నర్వ మండలంలోని సర్పంచ్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధు లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని సూచించారు.ప్రస్తుతం నర్వ మండలంలో యాస్ప రేషన్ బ్లాక్ కింద అనేక భవనాల నిర్మాణాలకు ఆమోదాలు ఇవ్వడం జరిగిందని, ఎన్ఆర్ఈజీ ఎస్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలకు కూడా అను మతులు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ పనులను త్వరగా పూర్తి చేస్తే, బిల్లులు కూడా వెంట నే చెల్లించేలా చర్యలు తీసు కుంటామన్నారు. మండ లంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ, అధి కారులు, సర్పంచ్‌లకు ఆమె సూచించారు.ప్రస్తుతం వర్షా భావ పరిస్థితులలో పత్తి, వరి వంటి సంప్రదాయ పంటలకు బదులుగా కందులు, పెసర్లు వంటి స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాల ని ఈ సందర్భంగా ఆమె రైతులకు సూచించారు. దీనివల్ల వాతావరణ పరి స్థితులకు అనుగుణంగా రైతులు మెరుగైన ఫలితా లు పొందే అవకాశం ఉంటుందని ఆమె తెలిపా రు. అంతకు ముందు డీ డబ్ల్యు ఓ,డిపివో, డీఆర్డీవో, తహసిల్దార్, ఎంపిడివో, సిడిపివో లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, డీఆర్డీవో,డిపివో వెంకట్ రాములు, తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, యాస్పరేషన్ బ్లాక్ సమన్వయ కర్త బాలాజీ, సిడిపివో, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వర్షం నీటిని ఒడిసి పట్టాలి



నారాయణపేట జూలై 30:వర్షం నీటిని ప్రతి ఒక్కరు ఒడిసి పట్టాలని అందుకు జలసిరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఇంకుడు గుంతలు ఊట కుంటలు వీటిని నిర్మాణం చేసుకుంటే రైతులకు పొలంలో నీటి నిలువ శాతం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ను సమర్థంగా నిర్వహించిన వి ఎల్ ఓ సావిత్రమ్మను,జి పి వెంకట రమణ ను సన్మానించారు.

# బిల్లుల ఆమోదం పట్ల హర్షం నందు నామాజీ



నారాయణపేట జూలై 30:పార్లమెంట్ లో పబ్లిక్ ఎగ్జామినేషన్ సవరణ బిల్లు,వందేమాతరం బిల్లును ఆమోదించడం పట్ల కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పబ్లిక్ ఎగ్జామినేషన్ ఈ బిల్లుతో పేపర్ లీకేజీ కి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని,అలాగే వందేమాతరం బిల్లు ద్వారా జాతీయత గౌరవాన్ని అవమానిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. కాగా కేంద్రంలో ప్రతిపక్ష నాయకుడి హోదా మరిచి పార్లమెంట్ సాక్షిగా విద్యార్థులను అవమానించిన రాహుల్ గాంధీ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించారు. జంతర్ మంతర్ ఉద్యమాన్ని ప్రధాని నరేంద్రమోడీ చాకచక్యంగా వ్యవహరించి శాంతింప చేయడంతో దిక్కుతోచని రాహుల్ గాంధీ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ కుటిల నీతిని దేశ ప్రజలు గ్రహిస్తున్నారని తప్పక బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# విద్యుత్ కాంట్రాకర్ అవినీతి నాసిరకం పనులు కూలి పోతున్న దిమ్మెలు



నారాయణపేట జూలై 30: విద్యుత్ కాంట్రాక్టర్ అవినీతి కారణంగా నాసిరకం పనులు చేయడంతో ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెలు కూలి పోతున్నాయి. మక్తల్ పట్టణంలో విద్యుత్ పనుల కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా చేస్తున్న పనుల వల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు. రైతులు అగ్రికల్చర్ డీడీలు కట్టి నెలలు గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ స్తంభాలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగు తోంది. ప్రస్తుతం మక్తల్ పట్టణంలో ఈ కాంట్రాక్టర్ చేసిన మూడు ట్రాన్స్‌ఫార్మ ర్ కట్టల పరిస్థితి తీవ్ర ఆందోళనకలిగిస్తోంది. బసవేశ్వర కాలనీలో కొత్తగా నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్ కట్ట నెల, రెండు నెలలు కూడా కాకముందే పూర్తిగా కూలి పోయి ట్రాన్స్‌ఫార్మర్ నేల కూలింది. దీంతో షార్ట్ సర్క్యూట్ జరిగి కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపో యింది. నూతన ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో కొత్తగా నిర్మించిన ట్రాన్స్‌ఫా ర్మర్ కట్టకు ఇప్పటికే పగుళ్లు కనిపిస్తున్నాయి. మరో ఒకటి, రెండు వానలు పడి తే అది కూడా కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినాయక్ నగర్ చక్కెర హనుమ ప్ప గుడి వెనుక భాగంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కట్ట నిర్మించి నప్పటికీ ఇప్పటికీ కనెక్షన్ ఇవ్వలేదు. కనెక్షన్ ఇవ్వ కముందే కట్టకు పగుళ్లు రావడం అత్యంత ఆందో ళనకరం. ఇలాంటి పరిస్థితి లో విద్యుత్ సరఫరా ప్రారం భిస్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందనీ ఆందోళన చెందుతున్నారు. ఈ మూడు ప్రాంతాల్లో ఉన్న నాసిరకమైన ట్రాన్స్‌ఫార్మర్ కట్టలను వెంటనే తొలగిం చి, నాణ్యమైన మెటీరియ ల్‌తో కొత్త కట్టలను నిర్మించాలని అవినీతి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పట్టణ బిజెపి కార్యదర్శి బ్యాటరీ రాజు నేను డిమాండ్ చేశారు. అదేవిధంగా, రైతులు అగ్రికల్చర్ డీడీలు కట్టి నెలలు గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ స్తంభాలు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెం ట్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ కాంట్రాక్టర్ చేసిన పనులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ప్రస్తుత ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌ను వెంటనే తొలగించి, ప్రజలకు నాణ్యమైన పనులు చేసే కొత్త కాంట్రాక్టర్‌ను నియమించాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### జిల్లాలో అత్యాధునిక సదుపాయాలతో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంరఘునాథపాలెం లోని స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ బాలుర గురుకుల పాఠశాల నెలరోజుల లోపు అందుబాటులోకి రావాలివిద్యతో పాటు క్రీడలు, సాంకేతిక విద్యకు అనుగుణంగా అన్ని వసతుల కల్పన

### ఖమ్మం నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ బాలుర గురుకుల పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై - 30: లోకల్ గైడ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం వైఎస్ఆర్ నగర్ ప్రధాన దారిలో రూ. 200 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్కూల్ నిర్మాణంలో హాస్టల్స్ భవనాలు, అకాడమిక్ బ్లాక్‌లు, డార్మిటరీ భవనం, వంటగది, భోజనశాల, ప్రధాన నివాస గృహం, క్వార్టర్స్ నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజక వర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి అగ్రిమెంట్ ప్రకారం స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌళిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రఘునాథపాలెం మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (బాలుర) గురుకుల పాఠశాల/కళాశాల భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. నెలరోజుల లోపు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త.. 400 స్ప్రింక్లర్ల పంపిణీకి రంగం సిద్ధం

### ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల్, తలకొండపల్లి మండలాలకు 400 స్ప్రింక్లర్లు -- జూలై 31 వరకు దరఖాస్తులకు అవకాశం



ఆమనగల్లు, జూలై 30 (లోకల్ గైడ్):రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల్, తలకొండపల్లి మండలాల రైతులకు వ్యవసాయంలో నీటి పొదుపు సాంకేతికతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 400 స్ప్రింక్లర్లను మంజూరు చేసింది. ఈ మేరకు ఆమనగల్ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహా రైతులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి మండలానికి 100 చొప్పున స్ప్రింక్లర్లు కేటాయించినట్లు తెలిపారు. స్ప్రింక్లర్ పొందాలనుకునే రైతులు రూ. 8,700 డీడీ తీసి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

**దరఖాస్తులకు చివరి తేదీ: జూలై 31, 2026.**

**అవసరమైన పత్రాలు:**

**ఆధార్ కార్డుపట్టాదారు పాస్‌బుక్**

బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ఆర్ఓఆర్ (ఆర్ ఓ ఆర్) ప్రతులురెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలురూ. 8,700 డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ఆసక్తి ఉన్న రైతులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సబ్సిడీతో స్ప్రింక్లర్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఈ పథకం ద్వారా తక్కువ నీటితో అధిక సాగు సాధ్యమవడంతో పాటు రైతులకు సాగు ఖర్చులు కూడా తగ్గనున్నాయని తెలిపారు.

## ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోకల్ గేట్‌ఆమనగల్, జూలై 30: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన జాబ్ డ్రైవ్--ఇంటర్వ్యూ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ (టాస్క్) సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ లభించే ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి సాధించడం ద్వారా వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబానికి భరోసా, సమాజానికి అభివృద్ధి చేకూరుతుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి జాబ్ డ్రైవ్‌లను భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు."యువతకు ఉద్యోగం -- కుటుంబానికి భరోసా -- సమాజానికి అభివృద్ధి" అనే నినాదంతో నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలకు కల్వకుర్తి మండలం నుంచి 7 మంది, ఆమనగల్ మండలం నుంచి 4 మంది, తలకొండపల్లి మండలం నుంచి 5 మంది, కడ్తాల్ మండలం నుంచి 5 మంది చొప్పున మొత్తం 21 మంది నిరుద్యోగ యువత హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు.అభ్యర్థులతో కంపెనీ ప్రతినిధులు వీర, శ్రీనివాస్ ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, కంపెనీ ప్రతినిధులు, ఇంటర్వ్యూలకు హాజరైన యువత పాల్గొన్నారు.ఈ సందర్భంగా యువతలో ఉద్యోగాల పట్ల అవగాహన పెంచి, వారి భవిష్యత్తుకు బాటలు వేసే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

## చెరువులు, గోదావరి పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలి

ముంపుకు గురైన కుటుంబాలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు కల్పించాలి

జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




పెద్దపల్లి, జూలై-30:(లోకల్ గైడ్ )గత 48 గంటలుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, రానున్న 24 గంటల పాటు రెడ్ అలర్ట్ నేపథ్యంలో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.గురువారం ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లతో కలిసి భారీ వర్షాల పరిస్థితిపై జిల్లా అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జిల్లాలోని ఒక్క చెరువు కూడా గండి పడకుండా లేదా తెగిపోకుండా సాగునీటి శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా సాగునీటి శాఖ అధికారి ఆధ్వర్యంలో లస్కర్లు, సహాయ ఇంజినీర్లు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉండి పూర్తి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) చెరువులను పంచాయతీ కార్యదర్శులు, జీపీవోలతో కలిసి నిరంతరం పరిశీలించాలని సూచించారు. చెరువుల్లో గండ్లు, నీటి పొంగిపొర్లడం లేదా ప్రమాదకర పరిస్థితులు కనిపించిన వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించి అత్యవసర నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నీట మునిగిన కాజ్‌వేలు, లోతట్టు రహదారులను వెంటనే రాకపోకలకు మూసివేయాలని, అలాంటి ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, జీపీవోలు, పోలీసు సిబ్బందిని మోహరించి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వర్షాల వల్ల దెబ్బతిన్న తాగునీటి పైప్‌లైన్లను వెంటనే గుర్తించి అత్యవసర మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తహసీల్దార్లు వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, పశువుల నష్టం వంటి ఘటనలను వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిహార ప్రతిపాదనలు సిద్ధం చేసి ట్రెజరీకి పంపించి బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.రానున్న 24 గంటల పాటు రెడ్ అలర్ట్ కొనసాగనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్‌పర్సన్లు తదితర స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.నీట మునిగిన ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించి, అక్కడ ఆహారం, తాగునీరు, వసతి, తదితర అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న పాత ఇళ్లను వెంటనే గుర్తించి వాటిలో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) అధికారులు విద్యుత్ సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించి, దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థలను అత్యవసరంగా పునరుద్ధరించాలని మంత్రి ఆదేశించారు.గోదావరి నదీ పరివాహక ప్రాంతాలు, సరిహద్దు మండలాలు, గ్రామాల్లో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, చేపల వేట, పశువులను మేపడం లేదా ఇతర ప్రమాదకర కార్యకలాపాల కోసం ఎవరూ నదిలోకి వెళ్లకుండా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న లేదా రాకపోకలకు అంతరాయం కలిగిన రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ ప్రధాన కార్యాలయాల్లోనే అందుబాటులో ఉండాలని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఏవైనా అత్యవసర సంఘటనలు జరిగిన వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చాలి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి




నారాయణపేట జులై 30: జిల్లాలో ఉపాధ్యాయులు కొరతను వెంటనే తీర్చాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పీఅర్ టియు టిఎస్ 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ముదుమాల్ పాఠశాలలో నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి. నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను ప్రభుత్వం అత్యవసరంగా భర్తీ చేయాలని కోరారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే సిపిఎస్ రద్దు,పిఅర్ సి , డీఎ ల మంజూరు మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఅర్ టియు టిఎస్ 2026 ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం.ఆర్. అజయ్, గౌరవ అధ్యక్షులు యన్. శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు తిరుమల రావు, చంద్ర శేఖర్, పి శ్రీనివాస్,అర్జున్,పి రాఘవేంద్ర,రామకృష్ణ,రమేష్,అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్,కిశోర్ కుమార్,సంతోషి ఉపాధ్యాయులు, కుర్మన్న,తిమ్మప్ప, శ్రీనివాస్,నాగరాజు, ఆనంద,రాజన్న,షాహీన్,టిరేణుక,రేణుకదేవి,రంగారావు,అర్చన,స్వాతి,గీత,నర్సిములు,ఉషా,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యా యులు దండు శేఖర్, రామకృష్ణ,నరసింహా, ఉపాధ్యాయులు భారతి,రవికుమార్,అమృత,ఆస్మా,జ్యోతి,కళ్యాణి,రుషిక,సుష్మా,శోభారాణి తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్‌లో నూతన ట్రాఫిక్ అవుట్‌పోస్ట్ ప్రారంభించిన:సీపీ రష్మీ పెరుమాళ్

ట్రాఫిక్ నియంత్రణను మరింత బలోపేతం చేయాలని అదనపు సిబ్బంది నియామకం

చేపడతామన్నారు రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు




హుస్నాబాద్, జూలై 30(లోకల్ గైడ్): హుస్నాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ గురువారం ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించిన అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే అవుట్‌పోస్ట్ ద్వారా విధులు ప్రారంభమయ్యాయని, ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు త్వరలో అదనపు సిబ్బందిని నియమిస్తామని వెల్లడించారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సీపీ సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐ శ్రీధర్, చేర్యాల సీఐ రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఐలు లక్ష్మారెడ్డి, అభిలాష్, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ గడ్డమీద సత్యనారాయణ మాతృమూర్తికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళి



సదాశివపేట టౌన్ రిపోర్టర్ లోకల్ గైడ్ తెలంగాణ :సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీద సత్యనారాయణ గారి మాతృమూర్తి శ్రీమతి పార్వతమ్మ పరమపదించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి స్వగృహానికి వెళ్లి పార్వతమ్మ అమృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం గడ్డమీద సత్యనారాయణ గారితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు. పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు చిక్కుల మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, గొల్ల నవీన్ తదితరులు ఉన్నారు.

## పెద్దేముల్‌లో శాశ్వత ఆధార్ సెంటర్ ప్రారంభం.

## - ప్రజలకు అందుబాటులో అన్ని రకాల ఆధార్ సేవలు.

- పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్.




లోకల్ గైడ్ / తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని పాత వ్యవసాయ కార్యాలయంలో శాశ్వత ఆధార్ సెంటర్ గురువారం తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలకు ఇకపై ఆధార్ సేవల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. కొత్త ఆధార్ కార్డు నమోదు, ఆధార్ అప్‌డేట్, బయోమెట్రిక్ నమోదు, మార్పులు చేర్పులు, తదితర అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆధార్ కేంద్ర నిర్వాహకులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సేవలందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల స్వామి, ఎస్సై ప్రశాంత్ వర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ చంద్రశేఖర్, ఎంపీవో రతన్ సింగ్, సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ ప్రసాద్, ఆధార్ సెంటర్ నిర్వాహకులు రసూల్ ఖాన్, వడ్డే రమేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 30: లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలనుబిజెపి జాతీయ సభ్యులు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులు హుందాతనం పాటిస్తూ మాట్లాడాలని, పార్లమెంట్ గౌరవాన్ని కాపాడేలా వ్యవహరించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఉద్దేశించి అనుచిత పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజలు వరుసగా మూడు సార్లు ప్రధానమంత్రిగా ఎన్నుకున్న నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజల తీర్పును అవమానించినట్లేనని అభిప్రాయపడ్డారు.దేశ రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు బదులుగా అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చలు జరగాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలు వంటి సున్నితమైన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా దేశ ప్రజలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వ్యక్తిగత విమర్శల రాజకీయాలను విడనాడి ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమే అయినప్పటికీ, పరస్పర గౌరవాన్ని కాపాడుతూ హుందాతనంతో వ్యవహరించడం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని తల్లోజు ఆచారి స్పష్టం చేశారు.

## మౌనాన్ని వీడండి... హింస చక్రాన్ని విచ్ఛిన్నం చేయండి జడ్జి అవినాష్



నారాయణపేట జూలై 30:మౌనాన్ని వీడండి, హింస చక్రాన్ని విచ్ఛిన్నం చేయండి గృహ హింస ప్రతిఒక్కరి సమస్య, దానిని ఆపడానికి మనమందరం కలిసి పనిచేద్దాం అని నారాయణ పేట జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ కోరారు. నారా యణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ డి.ఎల్.ఎస్.ఏ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణంలో ఉన్న బృందా వన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ కళాశా లలో అంతర్జాతీయ మాన వ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం', 'గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం', మహిళలకు సంబం ధించిన ఇతర చట్టాలు పథకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జూని యర్ సివిల్ జడ్జి కే.అవినా ష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ రోజు, జూలై 30వ తేదీని, ఐక్యరాజ్యసమితి మానవ అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం గా పాటిస్తోందన్నారు. స్వేచ్ఛ, గౌరవాన్ని హరించే నేరమైన మానవ అక్రమ రవాణాను ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. హ్యూమన్ ట్రాఫికింగ్ అంటే ఏమిటి?ట్రాఫికింగ్ అంటే మనుషులను కొనడం, అమ్మడం. పిల్లలు మహి ళలు అతిపెద్ద టార్గెట్ అన్నారు. ఉద్యోగాలు, పెళ్లిళ్లు, చదువులంటూ తప్పుడు వాగ్దానాలతో ఉచ్చులో చిక్కుకున్నారనీ తెలిపారు.మానవ అక్రమ రవాణా బాధితుల పట్ల అవగాహన పెంచడం, ట్రాఫికర్లను అరికట్టడం దీని లక్ష్యం. ఉద్యోగం, విద్య పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ట్రాఫికింగ్ ను గుర్తించి, నివారించి బాధితులకు సహాయం చేయాలి అని సూచించారు అలాగే మహిళల భద్రత, గౌరవం అత్యంత ముఖ్య మని అన్నారు. సమాజం బలంగా ఉండాలంటే మహి ళలు సురక్షితంగా ఉండాల నిపిలుపునిచ్చారు. గృహ హింస కేవలం భర్త లేదా భాగస్వామి చేసేదే కాదు. కుటుంబాలు కూడా ఇందు లో భాగమే. నా దృష్టిలో, మన చుట్టూ ఉన్న ఎవరైనా తల్లిదండ్రులు, తోబుట్టు వులు లేదా బంధువులు ప్రాథమిక మానవ హక్కుల ను ఉల్లంఘించినా అది గృహ హింసే అవుతుందని అన్నారు.గృహ హింస అంటే కేవలం కొట్టడం మాత్రమే కాదని, మానసిక వేధింపు, ఆర్థిక వేధింపు, లైంగిక వేధింపు కూడా ఇందులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని పథకాల మీద అవగాహన కలిపించారు.అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే ప్రతి మహిళలో ఉండవలసిన హెల్ప్‌లైన్ నంబర్లు: 1098 - చైల్డ్ హెల్ప్‌లైన్ (24x7), 181 - మహిళా హెల్ప్‌లైన్, 15100 - చీూూూ ఉచిత న్యాయ సహాయం, 112 - అత్యవసర సేవ టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్, సఖిసెంట్రీ సిబ్బడి, చిల్డ్రన్స్ డిపార్ట్మెంట్స్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దోస్త్ విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం:కలెక్టర్ కె. హైమావతి

సఖి కేంద్రం,వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను పరిశీలించి..అడ్మిషన్ తీసుకున్న ఒక్కరూ కూడా వెనుదిరగొద్దనారు



సిద్దిపేట జూలై 30(లోకల్ గైడ్):సిద్దిపేట, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్- తెలంగాణ)ద్వారా పొందిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే హాస్టల్ సౌకర్యం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. గురువారం గజ్వేల్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ హబ్‌ను, సిద్దిపేటలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం సఖి కేంద్రం వెనుకనున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రం నలుమూలల నుంచి దోస్త్ ద్వారా ఈ కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలో వదిలివేయకుండా ప్రభుత్వం హాస్టల్ వసతి కల్పిస్తుందని చెప్పారు. హాస్టల్ సౌకర్యం లేక ఒక్క విద్యార్థి కూడా కళాశాల నుంచి వెళ్లిపోకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్‌లో ఖాళీగా ఉన్న భవనాలను హాస్టల్‌గా సిద్ధం చేయాలని, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌లో కొన్ని గదులను కేటాయించి బెడ్లు, వాష్‌రూమ్‌లు, వంటగది వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే సిద్దిపేట వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు.అనంతరం కలెక్టర్ సఖి కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిత, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డీడబ్ల్యూఓ శారద, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిత్లా పండుగను ఘనంగా నిర్వహించిన శంకర్ కొండ తాండ బంజారా సోదరులు



లోకల్ గెట్ ఆమనగల్లు: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలోని శంకర్ కొండ తాండలో బంజారా సోదరులు సిత్లా పండుగను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదం, నైవేద్యాలు సమర్పించి కుటుంబాల సుఖశాంతి, గ్రామ ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం తాండ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా వేడుకలను వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, యువతులు పాల్గొనగా, తాండ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా తాండ పెద్దలు మాట్లాడుతూ, సిత్లా పండుగ బంజారా సమాజంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటని, ఇలాంటి వేడుకలు తమ సంస్కృతి, ఐక్యత, సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే ఉత్సాహంతో పండుగను నిర్వహిస్తూ తమ ఆచారాలను పరిరక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ వేడుకల్లో శంకర్ కొండ తాండ గ్రామస్థులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

## జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస జిల్లా కారాగారాన్ని సందర్శించి జైలు పరిసరాలు, ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.




జులై 30: లోకల్ గైడ్: ఖమ్మం.ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అర్హులైన పేద అండర్ ట్రయల్ ఖైదీలు ఆతప్పనిసరిగా జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ప్రతి అర్హుడికి రాజ్యాంగబద్ధంగా ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందని, న్యాయవాది నియామకం, న్యాయ సలహా తదితర సేవలు డీఎల్ఎస్ఏ ద్వారా ఉచితంగా అందించబడుతున్నాయని వివరించారు. ఖైదీల హక్కుల పరిరక్షణతో పాటు, న్యాయం అందరికీ చేరువ చేయడమే న్యాయ సేవా సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు.జిల్లా కారాగార సూపరింటెండెంట్ శ్రీధర్ జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల వేళ అప్రమత్తంగా ఉండండి.. వాగులు, వరద ప్రాంతాల వద్దకు వెళ్లొద్దు: సీపీ రష్మీ పెరుమాళ్



సిద్దిపేట జూలై 30(లోకల్ గైడ్):సిద్దిపేట జిల్లా ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, కల్వర్టులు, వంతెనలను దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని హెచ్చరించారు.నీటిలో మునిగిన ప్రాంతాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దని సూచించారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో నీటి ప్రవాహాలు, విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని సూచించారు.వరద ప్రాంతాలు, వాగులు, చెరువుల వద్ద సెల్ఫీలు, రీల్స్ కోసం వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని సీపీ హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-112, 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.జిల్లాలోని అన్ని పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రజల భద్రత కోసం చర్యలు చేపట్టాలని, పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, నీటి ప్రవాహాల వద్ద ప్రజలు వెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సీపీ రష్మీ పెరుమాళ్ ఆదేశించారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సమాజానికి సేవలందించడానికి రోటరీ ఎప్పుడు ముందుంటుంది. రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ రొటేరియన్ హరిహరప్రసాద్




లోకల్ గైడ్ టౌన్ సదాశివాపేట్ సమాజానికి ఎప్పుడు సేవలందికదికి రొటేటరీ ఇంటర్నేషనల్ ముందుంటని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం హరిహరప్రసాద్ అన్నారు.బుధవారం సాయంత్రం సంగారెడ్డి రోటరీ క్లబ్ ఆఫ్ మంజీర ఇన్స్టలేషన్ కార్యక్రమం పాల్గొని నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారాన్ని చెంచారు.రోటరీ ఫౌండేషన్ ఆశయాల గురించి రోటరీ క్లబ్ ఆఫ్ చందానగర్ అధ్యక్షులు రొటేరియన్ ఎం విజయదుర్గ వివరించారు.రోటరీ క్లబ్ ఆఫ్ మంజీర సంగారెడ్డి కి స్థలాన్ని జిల్లా కలెక్టర్తో మాట్లాడి ఇప్పించడానికి ప్రయత్నం చేస్తానాని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలజెగ్గారెడ్డి హామీ ఇచ్చారు. సంగారెడ్డి రొటేటరీ క్లబ్ చేస్తున్న సేవలను అభినందించారు. గత సంవత్సం రోటరీ క్లబ్ చేసిన సేవలను గత సంవత్సరం అధ్యక్షులు కిషన్ వివరించారు. రాబోయే సంవత్సరం చేయాలనుకన్న కార్యక్రమాలను ప్రస్తుత అధ్యక్షులు సి హ్యేచ్ అంజయ్య వివరించారు రోటరీ క్లబ్ సభ్యులందరూ సహకరించి సంగారెడ్డి జిల్లాలో ఉత్తమ సేవలందించాలని ప్రస్తుత కార్యదర్శి కమలాకర్ రాజు కోరారు. ఈసంవత్సరం 8 మంది కొత్త సభ్యులకు స్వాగతించారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ జి అంజయ్య, మున్సిపల్ చైర్పర్సన్ కున వనిత సంతోష్, సంగారెడ్డి రోటేటరీ క్లబ్ సభ్యులు లింగగౌడ్, విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య, దినేష్, భూమయ్యా, నాగిరెడ్డి, వేణుగోపాల్, పాండురంగంసెట్, దశరథ్, ఉదయభాస్కర్, జనక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం వాజేడు ప్రధాన రహదారి పై గుంతను పూడ్చిన పోలీస్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులు...

హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు..



ములుగు జిల్లా వెంకటాపురం (లోకల్ గైడ్ )చినుకు పడితే చిత్తడే అన్నట్టుగా మారింది ఏజెన్సీ ప్రాంత రోడ్ల పరిస్థితి. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ ప్రాంతం లో రోడ్లన్నీ ధ్వంసం అయి ఎక్కడ రోడ్డు ఉందని వెతుక్కొని ప్రయాణించే దుస్థితి ఏర్పడింది. నిత్యం అభివృద్ధి జపం చేసే పాలకులు రోడ్డు పై ప్రయాణించే ప్రయాణికుల పాట్లు ఎందుకు పట్టవని ప్రశ్నిస్తున్నారు. వెంకటాపురం వాజేడు ప్రధాన రహదారి మార్గంలో అరుగుంట పల్లి జిల్లా కాలనీ గ్రామాల మధ్య పాలెం వాగు బ్రిడ్జ్ సమీపంలో పెద్ద గుంట పడి ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది. గతంలో ఒక గర్భిణీ ద్విచక్ర వాహనం పై నుండి పడి తీవ్ర గాయాలు పాలు అయింది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ గుంతలతో నిండి చేరువులను తలపిస్తున్నాయి. వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి, స్థానిక బర్లగూడెం గ్రామపంచాయతీ అధికారి తాటి మౌనిక, వార్డ్ మెంబెర్ కుంజ మహేష్ జేసీబీ సహాయం తో గుంతలను పూడ్చినారు. రోడ్డు పైన పేరుకుపోయిన నీళ్లని తొలిగించారు. సంబంధిత రోడ్డు అధికారులు అధికారులు పట్టించుకోకపోయినా స్థానిక ఎస్సై, గ్రామపంచాయతీ అధికారి చొరవతో సమస్య పరిస్కారం అయినందుకు ప్రయాణికులు వాళ్లకు హర్షం వ్యక్తం చేసారు.ఇప్పటికైనా సంబంధిత రోడ్డు రవాణా అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.పంచాయతీ సిబ్బంది తాటి నరేష్, కొప్పుల సారబాబు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



అక్బరుపేట--భూంపల్లి జూలై 30(లోకల్ గైడ్):అక్బరుపేట--భూంపల్లి మండల నగరం ఎక్స్‌రోడ్‌లోని రామలింగేశ్వర గార్డెన్‌లో గురువారం జరిగిన పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన బ్యాగరి కృష్ణ--లతల వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ప్యాక్స్ చైర్మన్ కైలాసం, అక్బరుపేట--భూంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మండల కుమార్, కూడవెల్లి రాజు, జంగపల్లి నరసింహరెడ్డి, నగరం నారాయణరెడ్డి, పోతరెడ్డి యేసురాజు, బొమ్మరి శ్రీధర్, ఏలూరు కమలాకర్, దయాకర్ రెడ్డి, పోతరం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే సంక్రాంతి నాటికి పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. నల్గొండ జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణ పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, అనుముల మండలం, యాచారం గ్రామంలో 39 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ పనులను పరిశీలించారు. నిర్మాణ యంత్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, విద్యుత్ కనెక్షన్, ప్రాసెసింగ్ విభాగాలు, పార్కింగ్, ప్రధాన ప్రవేశ ద్వారం తదితర అంశాలను పరిశీలిస్తూ అధికారులను, కంపెనీ ప్రతినిధులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని, రైతులు పండించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్ సమస్య లేకుండా ఈ ప్రాసెసింగ్ యూనిట్ కీలకంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. అందువల్ల రైతులకు ఈ పరిశ్రమ వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.పంట కోసిన వెంటనే సమీపంలోనే ప్రాసెసింగ్ సౌకర్యం అందుబాటులో ఉండడం వల్ల రైతులకు రవాణా వ్యయం తగ్గడమే కాకుండా, పంట నాణ్యతను కాపాడుతూ మంచి ధర లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు.నిర్మాణ పనులు వేగవంతం చేసి, నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ మొత్తం వచ్చిందా ?, ప్రస్తుతం ఏయే పనులు కొనసాగుతున్నాయి? ప్రాసెసింగ్ యూనిట్, పార్కింగ్ స్థలం, ప్రధాన ప్రవేశ మార్గం, ఇతర మౌలిక వసతుల పనులు ఏ దశలో ఉన్నాయనే విషయాలను కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పతంజలి యాజమాన్య ప్రతినిధులు స్పందిస్తూ మిల్లుకు అవసరమైన యంత్రాలలో సుమారు 90 శాతం ఇప్పటికే సైట్‌కు చేరుకున్నాయని, సివిల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే హైటెన్షన్ విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్నాయని, మిగిలిన యంత్రాల ఏర్పాటు, అంతర్గత అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే సంక్రాంతి నాటికి పరిశ్రమను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్‌కు వివరించారు. నిర్మాణ పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, రైతులకు త్వరితగతిన సేవలు అందించే విధంగా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలు, పంట కొనుగోలు విధానం, ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా లభించే సౌకర్యాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జిల్లా హార్టికల్చర్ అధికారి టి. శేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, శాస్త్రవేత్త రాములమ్మ,పతంజలి ప్రతినిధులు సంగని కుమార్,బి యాదగిరి ,బొబ్బిలి వినాయక, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చిన్న గ్రామం నుంచి సుప్రీమ్ కోర్టు వరకు

న్యాయమే లక్ష్యం సేవే జీవితం సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ యర్రంశెట్టి జయభరత్ విజయగాథ



కుత్బుల్లాపూర్ జులై 30( లోకల్ గైడ్ ప్రతినిధి)సమాజంలో కొందరు విజయాన్ని సంపాదిస్తారు... మరికొందరు విజయంతో పాటు గౌరవాన్ని కూడా సంపాదిస్తారు. కానీ అరుదుగా కొంతమంది మాత్రమే తమ విజయాన్ని సమాజానికి అంకితం చేస్తారు. అలాంటి అరుదైన వ్యక్తిత్వమే సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ యర్రంశెట్టి జయభరత్ఒక చిన్న గ్రామంలో జన్మించిన సాధారణ బాలుడునేడు దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీమ్ కోర్టులో న్యాయవాదిగా నిలబడటం వెనుక ఎన్నో కన్నీళ్లు, కష్టాలు, త్యాగాలు,అచంచలమైన ఆత్మవిశ్వాసం, అంతులేని కృషి దాగి ఉన్నాయి. న్యాయాన్ని వృత్తిగా కాకుండా ఒక బాధ్యతగా, సేవగా, జీవిత ధర్మంగా భావిస్తూ వేలాది మంది జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తున్నారు యర్రంశెట్టి జయభరత్.

### విలువలను వారసత్వంగా అందించిన కుటుంబం

పల్నాడు జిల్లా దేవరంపాడు అనే చిన్న గ్రామంలో జన్మించిన జయభరత్ చిన్ననాటి నుంచే విలువలతో పెరిగారు. ఆయన తండ్రి యర్రంశెట్టి రామారావు ప్రజలతో మమేకమై పనిచేసిన రాజకీయ నాయకుడు. ప్రజా సమస్యలపై స్పందించడం, అవసరమైన వారికి అండగా నిలవడం ఆయన స్వభావం.తల్లి తులసి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. విద్యతో పాటు మానవత్వాన్ని బోధించిన గొప్ప గురువు. “కులం కాదు. మతం కాదు. ప్రాంతం కాదు. మనిషే ముఖ్యం. ఎవరికి కష్టం వచ్చినా సహాయం చేయాలి. న్యాయం అందరికీ సమానంగా ఉండాలి” అనే మాటలు చిన్నప్పటి నుంచే జయభరత్ మనసులో నాటుకుపోయాయి.ఈవిలువలే నేడు ఆయన వ్యక్తిత్వానికి పునాదిఅయ్యాయి.

### న్యాయవృత్తి పట్ల చిన్నప్పటి నుంచే ఆసక్తి

జయభరత్ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణకు మారుపేరు. పదో తరగతిలో 520 మార్కులతో ఫస్ట్ క్లాస్ సాధించి తన ప్రతిభను నిరూపించారు. తరువాత ఉన్నత విద్యను పూర్తిచేసిఏపీలాసెట్‌లోరాష్ట్రవ్యాప్తంగా 516వ ర్యాంకు సాధించారు. అనంతరం న్యాయ విద్యలో ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు.అక్కడితో ఆగిపోలేదు.దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీమ్ కోర్టులో అడ్వకేట్‌గా నమోదు కావడం ఆయనజీవితంలోఅత్యంతగర్వకారణమైనమైలురాయిగా నిలిచింది.కళారంగంలో అవకాశాలు. కానీమనసున్యాయరంగంలో 2017, 2018, 2019 సంవత్సరాల్లో టెలివిజన్ సీరియల్స్, సినిమా రంగంలో నటుడిగా తన ప్రతిభను చాటుకున్నారు. నటుడిగా మంచి అవకాశాలు వచ్చినప్పటికీ, సమాజంలో జరుగుతున్నఅన్యాయాలు, బాధితుల పరిస్థితులు, చట్టం తెలియక నష్టపోతున్న ప్రజలను చూసి ఆయన మనసు కలత చెందింది.ఆ సమయంలోనే జీవితంలోఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు పేరు కోసం నటుడిగా కాదు ప్రజల కోసం న్యాయవాదిగా జీవించాలని నిర్ణయించుకున్నారుఆ నిర్ణయమే ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది.తండ్రి మరణం కానీ ఆశయానికి కొత్త బలంమూడేళ్ల క్రితం తండ్రి యర్రంశెట్టి రామారావు మరణం జయభరత్ జీవితంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అయితే ఆ బాధను బలంగా మార్చుకున్నారు.ప్రజలకు సేవ చేయాలి” అని తండ్రి చూపిన మార్గాన్ని, “ప్రతి మనిషికి న్యాయం అందాలి” అని తల్లి నేర్పిన విలువలను జీవిత లక్ష్యంగా స్వీకరించారు.న్యాయం కోసం రాష్ట్రాల సరిహద్దులు దాటిన సేవజయభరత్ సేవలు ఒక రాష్ట్రానికే పరిమితం కాలేదు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు (చెన్నై), మహారాష్ట్ర (నాగపూర్), గోవా, న్యూఢిల్లీ, కర్ణాటక, అస్సాం తదితర రాష్ట్రాల్లో అనేక కేసులు వాదించి బాధితులకు న్యాయం అందించారు.ప్రతి కేసును కేవలం ఒక ఫైల్‌గా కాకుండా, ఒక కుటుంబం భవిష్యత్తుగా భావించి వాదించడం ఆయన ప్రత్యేకత. పేదలకు అండగా నిలిచిన న్యాయవాదిహైదరాబాద్‌లోని చైతన్యపురిలో తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, పేదలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్నారు.చాలామంది న్యాయం కోసం కోర్టుకు వెళ్లడానికి కూడా భయపడే పరిస్థితుల్లో, వారికి ధైర్యం చెప్పి చట్టపరమైన మార్గదర్శనం చేస్తున్నారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి అత్యల్ప ఫీజుతో సేవలు అందించడం ఆయన మానవత్వానికినిదర్శనం.ఆయన నమ్మకం ఒక్కటేన్యాయం ధనవంతుల హక్కు మాత్రమే కాదు ప్రతి భారత పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. సుప్రీమ్ కోర్టు అడ్వకేట్‌గా గుర్తింపుదేశఅత్యున్నతన్యాయస్థానంలోఅడ్వకేట్‌గాసేవలందించడం ప్రతి న్యాయవాది కల.ఆ కలను నిజం చేసుకున్న జయభరత్, నేడు సుప్రీమ్ కోర్టు అడ్వకేట్‌గా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారు.చట్టంపై లోతైన అవగాహన, కేసులపై సమగ్ర అధ్యయనం, బలమైన వాదనలు, నిజాయితీ, నిబద్ధత ఆయన విజయానికి ప్రధాన కారణాలు. వరల్డ్ ఎక్సలెన్స్ రికార్డ్స్‌లో స్థానంసమాజ సేవ, న్యాయరంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా వరల్డ్ ఎక్సలెన్స్ రికార్డ్స్ లో కూడా ఆయన పేరు నమోదు కావడం ఆయన సాధించిన మరో గొప్ప విజయంగా నిలిచింది.ఇది వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదున్యాయం కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటానికి లభించిన అంతర్జాతీయ గుర్తింపు. జడ్జిగా సేవ చేయాలనే మహత్తర లక్ష్యంజయభరత్ ఆశయం కేవలం విజయవంతమైన అడ్వకేట్‌గా ఉండటం కాదు.భవిష్యత్తులో న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి, మరింత మంది జీవితాల్లో న్యాయం వెలుగులు నింపాలని ఆయన కల.చట్టం ముందు అందరూ సమానమే అనే రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో చూపించాలనేది ఆయన జీవిత లక్ష్యం.వ్యక్తిత్వాన్ని నిర్వచించే విలువలు నిజాయితీ ఆయన బలం. క్రమశిక్షణ ఆయన అలవాటు. మానవత్వం ఆయన ఆభరణం. న్యాయం ఆయన మతం. సేవ ఆయన జీవన విధానం. రాజ్యాంగం ఆయనకు పవిత్ర గ్రంథం. యువతకు స్ఫూర్తిచిన్న గ్రామం నుంచి వచ్చిన ఒక యువకుడు...తన ప్రతిభను నమ్ముకున్నాడు.కష్టపడ్డాడు.ఓడిపోలేదు.లక్ష్యాన్ని మార్చుకోలేదు.ప్రజల కోసం జీవించాలని నిర్ణయించుకున్నాడు.అలా నేడు దేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీమ్ కోర్టు అడ్వకేట్‌గా నిలబడ్డాడు.ఇది కేవలం యర్రంశెట్టి జయభరత్ విజయగాథ మాత్రమే కాదుప్రతి గ్రామీణ యువకుడికి, ప్రతి విద్యార్థికి, ప్రతి కలలు కనే యువతకు ఒక సందేశం పుట్టింది ఎక్కడ అనేది కాదు చేరుకోవాలనుకున్న శిఖరం ఎంత ఎత్తులో ఉందన్నదే ముఖ్యంముగింపుసుప్రీమ్ కోర్టు అడ్వకేట్ యర్రంశెట్టి జయభరత్ పేరు నేడు కేవలం ఒక న్యాయవాది పేరు కాదు. అది న్యాయంపై నమ్మకానికి ప్రతీక. సేవాభావానికి చిరునామా. కష్టపడి సాధించిన విజయానికి నిదర్శనం. పేదలకు అండగా నిలిచే మనిషికి నిర్వచనం.ఆయన అడుగులు న్యాయం వైపుసాగుతూనేఉన్నాయి.ఆయన కలలు సమాజ అభ్యున్నతిని లక్ష్యంగాచేసుకున్నాయి...ఆయన సేవలు ఇంకా ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపాలని, భవిష్యత్తులో న్యాయమూర్తిగా దేశ న్యాయ వ్యవస్థకు మరింత సేవ చేయాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.న్యాయం కోసం పోరాటం ఆగదు... సేవ కోసం జీవితం ఆగదు అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ యర్రంశెట్టి జయభరత్ నిజంగా నేటి తరానికి ఒక స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం.91 89777 37101

## రైతులు ఈ వ్యవసాయ సీజన్లో కంది పెసర సజ్జలు జొన్నలు వంటి ఆరతడి పంటలకు వెళ్లాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. ఎల్ నినో కారణంగా జిల్లాలో 40% తక్కువ వర్షపాతం నమోదైన దృష్ట్యా రైతులు ఈ వ్యవసాయ సీజన్ లో కంది, పెసర, , సజ్జలు, జొన్నలు వంటి ఆరుతడి పంటలకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఆరుతడి పంటలకు తక్కువ నీరు అవసరమవుతుందని, దీంతో రైతులకు మేలు కలుగుతుందని,మంచి ఆదాయం వస్తోందని చెప్పారు. అందువల్ల జిల్లాలోని రైతులందరూ ఈ వ్యవసాయ సీజన్లో అరుతడి పంటలు, కూరగాయల పంటల సాగుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన నిడమనూరు మండలం, బంకాపురం గ్రామంలో కంది పంట సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా కంది పంట సాగు వివరాలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో కంది సాగు చేశారని ? పంట వయస్సు ఎంత అని? నల్లరేగడి భూమిలో పంట పరిస్థితి ఎలా ఉందని? ప్రశ్నించారు. దీనికి రైతులు సమాధానమిస్తూ రెండు నెలల క్రితం 15 ఎకరాల్లో కంది సాగు చేశామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాపుతు ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో సాధారణంవర్షపాతం కంటే 40 శాతం తక్కువగా నమోదైందని, ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో డెడ్ స్టోరేజ్ మాత్రమే ఉన్నందున నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు తప్పనిసరిగా ఆరుతడి పంటల వైపు మళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఆరుతడి పంటలు 90 రోజుల వ్యవధిలో చేతికి వస్తాయని, తక్కువ నీటితో మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఒకవేళ భవిష్యత్తులో నీటి లభ్యత మెరుగుపడితే పరిస్థితులకు అనుగుణంగా ఇతర పంటల సాగును ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం వివిధ రకాల పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ఇస్తున్నది, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కంది, పెసర వంటి పంటలను ఎక్కువగా సాగు చేస్తే రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. అలాగే పండ్ల తోటలు, కూరగాయల సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు. పంటల్లో కలుపు మొక్కలు పెరిగిన వెంటనే శాస్త్రీయ పద్ధతుల్లో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని, వ్యవసాయ అధికారులు అవసరైతే రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి కలుపు నివారణ, పంటల నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన సందర్భంగా యాప్ వినియోగంపై ఎలాంటి ఇబ్బందులు లేవని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. .ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ఆరుతడి పంటలు సాగు చేస్తామని చెప్పారు.ఆరుతడి పంటలకు సంబంధించి జిల్లాలో అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిరోజూ సమీక్షించి నివేదిక సమర్పించాలని, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి టి .శేఖర్,ఏ డి ఏ సరిత, ఏ ఈ ఓ మున్నికృష్ణ, తహసిల్దార్ కృష్ణయ్య, ఏఈలు నిషిత, క్రాంతి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకటి సత్యం, సర్పంచ్ చిన్న వెంకటేశం, వ్యవసాయ అధికారులు, రైతులు కలెక్టర్ వెంట ఉన్నారు .

## జితేందర్ మెరుగు ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



గండిపేట్, జూలై 30 (లోకల్ గైడ్): నార్సింగి సర్కిల్ నెక్నంపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి గా జితేందర్ మెరుగు ను స్థానిక 127, 128 కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. డివిజన్ అధ్యక్షులు జితేందర్ మెరుగు మాట్లాడుతూ....అధ్యక్ష పదవులను నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ యాలాల నరేష్ అహ్మద్ షా ఖాన్, ముత్యాలు, మల్లేష్, సావిత్రి, ఇంద్రారెడ్డి, మహేష్ బాబు, పృథ్వీరాజ్, భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కుమార్ ఇమ్రాన్ రవికాంత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో తెగిపోయిన రోడ్డును పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



ములుగు జిల్లా మంగపేట (లోకల్ గైడ్)ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ప్రకృతి విపత్తుల సమయంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,మహిళాడశిశు సంక్షేమ,గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖల మంత్రిడాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం శనగకుంట,నర్సింహసాగర్ గ్రామాలలో పర్యటించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నర్సింహసాగర్ పీఆర్ రోడ్డు మార్గం ద్వారా శనగకుంట గ్రామానికి వెళ్లే దారిలో నిర్మాణంలో ఉన్న వంతెన ప్రక్కన రహదారి తెగిపోయి రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలుసుకున్న చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రజలు,వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకుని,సంబంధిత పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు తక్షణమే సమాచారం అందించారు.ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అత్యవసర మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి,తాత్కాలిక రహదారి సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని అధికారులను కోరారు.ప్రజా సమస్యల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని సూచించారు.అనంతరం నర్సింహసాగర్ గ్రామంలోని ఐబీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న బాధితులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి,భారీ వర్షాల కారణంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ప్రజల కష్టాలు తెలుసుకోవడం మాత్రమే కాకుండా,వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించడం కాంగ్రెస్ పార్టీ నాయకుల బాధ్యత అని చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.బాధితులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురాగా,వాటన్నింటినీ మంత్రిడాక్టర్ ధనసరి అనసూయ సీతక్క దృష్టికి నేరుగా తీసుకెళ్లి,తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు.భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు,నాయకులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రజల కష్టాల్లో అండగా నిలవడం,సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధత అని,మంగపేట మండల ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు గాదె శ్రావణ్ కుమార్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య,జిల్లా నాయకులు మాసిరెడ్డి,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్,జిల్లా నాయకులు కాటేబోయిన నరసింహారావు,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ యర్రం సురేష్,అన్నాల వెంకన్న,దోమల నరేందర్,సాయిరీ సత్యం,మండల మీడియా ఇంచార్జ్ బసారీకారి నాగార్జున్,మండల నాయకులు గూడూరు రంజిత్,బొడ్డు సుధాకర్,బోదేబోయిన హనుమంత్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిలు , క్రీడా యూనిఫామ్‌లు పంపిణీ చేసిన బక్కి వెంకటయ్య



సికింద్రాబాద్ జూలై 30(లోకల్ గైడ్):సికింద్రాబాద్ ట్విన్ ఏరియా రౌండ్ టేబుల్--148 ఆధ్వర్యంలో రామేశ్వరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన “డొనేషన్ ఆఫ్ సైకిల్స్” కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడంతో పాటు తన సొంత నిధులతో క్రీడా యూనిఫామ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, విద్యే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే శక్తివంతమైన సాధనమని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న సికింద్రాబాద్ ట్విన్ ఏరియా రౌండ్ టేబుల్--148 సభ్యులను అభినందించారు.కార్యక్రమంలో పాఠశాలలోని మరుగుదొడ్ల సమస్యను, గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చైర్మన్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి దోమకొండ అంజగౌడ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ప్యాక్స్ చైర్మన్ కైలాసం, సర్పంచ్ రజిత దశరథ్ కుమార్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మండల కుమార్, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

శుక్రవారం - 31 - జూలై - 2026

## ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా అప్పాజీపేటలోని ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ ఐ ఎస్ కళాశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిణి కె.వి. కృష్ణవేణి మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థినికి ఒక లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్య సాధన కోసం ప్రతిరోజూ కష్టపడాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సెలవుల సమయంలో ఇంటి పరిసరాల్లో, డ్రైవర్లు, అపరిచితులు మరియు ఇతర వ్యక్తులతో మెలిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.ఎస్ఐ అంజలి మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా అంటే బలవంతపు భిక్షాటన, వ్యభిచారం, ప్రేమ పేరుతో మోసం చేసి యువతులను అక్రమంగా తరలించడం, బాల కార్మికత్వం వంటి నేరాలకు గురిచేయడం అని వివరించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ మరియు ఆపరేషన్ స్మైల్ ద్వారా బాల కార్మికులను, నిరాశ్రయ చిన్నారులను గుర్తించి రక్షిస్తున్నామని తెలిపారు.శ్రీదేవి (రాఖీ) మాట్లాడుతూ, బాలికలు విద్య ద్వారానే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని, చదువు యొక్క ప్రాధాన్యతను వివరించారు.అనంతరం అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 100, 181, 112, 1930లను విద్యార్థినులకు పరిచయం చేస్తూ వాటి వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సునీత (డీవీ యాక్ట్ కౌన్సిలర్), నాగమణి (సైకో సోషల్ కౌన్సిలర్), నళిని, మానస (భరోసా), నరసింహ (షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్), భవాని (గ్రామ్య ఎన్‌జీఓ), శోభా, ధనమ్మ (అశ్రీత ఎన్‌జీఓ), విద్యార్థినులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్. బ్యాగ్స్. పలకలు పంపిణీ...

### - జి యస్ యస్. సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత...




- ములుగు జిల్లా. వాజేడు (లోకల్ గైడ్ )- ములుగు జిల్లా వాజేడు మండలం బొల్లారం గ్రామంలో పాఠశాల నందు గురువారం జి. య స్. య స్. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 70 మంది నిరుపేద విద్యార్థులకు బ్యాగ్స్. పలకలు. నోటు బుక్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు. వి. విజయలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ సూపర్వైజర్. రాము - మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి నిరుపేద విద్యార్థులకు సేవలందించడమే లక్ష్యంగా మా సమస్త ముందుకు వస్తుందని జి య స్ య స్. స్వచ్ఛంద సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి య స్ య స్ సంస్థ సూపర్వైజర్. రాము. మురళి రెడ్డి. శ్యామ్. నవీన్. బొల్లారం గ్రామస్తులు. విద్యార్థులు పాల్గొన్నారు..

## గ్రేవ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి.. హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ రష్మీ పెరుమాళ్



హుస్నాబాద్ జూలై 30( లోకల్ గైడ్):గురువారం హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న ఆమెకు పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, అనంతరం ఆవరణలో మొక్క నాటారు.ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, రికార్డులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని సీపీ నిశితంగా పరిశీలించారు. ఎస్సీ/ఎస్టీ, పోక్సోతో పాటు ఇతర గ్రేవ్ కేసుల దర్యాప్తును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఏసీపీ సదానందానికి ఆదేశించారు. కార్యాలయ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు. అలాగే సిద్ధిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని, పోలీస్ ఉద్యోగమిత్ర పోర్టల్ గురించి యువతకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐలు శ్రీధర్, రమేష్, ఎస్ఐలు మహేష్, లక్ష్మారెడ్డి, ప్రశాంత్, అభిలాష్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్గొండ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు ఎ.ఎస్.ఐ. ఎన్. ప్రభాకర్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బి. మోహన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. హిదాయత్ అలీలకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం కేవలం వృత్తి మాత్రమే కాకుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు అంకితమైన గొప్ప బాధ్యత అని అన్నారు. సుదీర్ఘకాలం పాటు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించిన ఈ అధికారులు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవిస్తూ సమాజానికి తమ అనుభవాలను పంచుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖతో వారి అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని, శాఖ తరపున వారికి అవసరమైన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. పదవీ విరమణ పొందిన అధికారులు తమ సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర పోలీసు సిబ్బంది , కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ ఎస్పీ రమేష్, ఏ. ఓ శివ ప్రసాద్, ఆర్.ఐ సంతోష్,ఆర్.ఎస్.ఐ జంగయ్య, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు,సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## రాబోయే 25 సంవత్సరాల జనాభాను దృష్టిలో పెట్టుకొని చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలి.

జంగాల కాలనీలో సమస్యల పై కాలనీవాసులతో ముఖాముఖి.

పీహెచ్సీ, బస్టాండ్ తో పాటు నిర్మాణంలో ఉన్న మున్సిపల్ భవనం పరిశీలన.

సరైన రహదారి సౌకర్యం లేకుండా నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ఎలా నిర్మిస్తారంటూ సీరియస్.

పీహెచ్సీలో యునాని మందులు వేసుకున్న ఎమ్మెల్యే. నిరుపేదల ఇండ్ల స్థలాల కోసం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆదేశం..చండూరు మున్సిపాలిటీ పర్యటన లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న చండూరు మున్సిపాలిటీలో రాబోయే 25 సంవత్సరాల జనాభాను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జరగాలన్నారు.చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు తిష్ట వేసిన సమస్యలను నేరుగా ప్రజల నుండి తెలుసుకోవడానికి చండూరు మున్సిపాలిటీలోని పలు వార్డులో పర్యటించారు. ముందుగా జంగాల కాలనీ చేరుకున్న ఆయన అక్కడి నిరుపేదలతో సమావేశమై వాళ్ళ సమస్యలు విన్నారు.జంగాల కాలనీలో ఉన్న గ్రౌండ్ లెవెల్ నీటి ట్యాంకులు సరిగా లేకపోవడంతో మున్సిపాలిటీ వ్యాప్తంగా 10 నూతన గ్రౌండ్ లెవెల్ నీటి ట్యాంకులు నిర్మించి నిరుపయోగంగా ఉన్న మరో 10 నీటి ట్యాంకులని ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం పాతబడిపోవడంతో దాన్ని పూర్తిగా తొలగించి అదే స్థలంలో నూతనంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. యునాని మందులు వేసుకున్న ఎమ్మెల్యే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలిస్తున్న సందర్భంలో అక్కడే ఉన్న యునాని విభాగానికి సౌకర్యాలు కల్పించాలని యునాని డాక్టర్ సౌజన్య గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. యునాని మందుల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు అవి వాడడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చెప్పడంతో అప్పటికప్పుడే కొన్ని మందులను స్వయంగా వేసుకున్నారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. యు నాని వైద్యంపై ప్రజల్లో సరైన అవగాహన లేదని అవగాహన కల్పించి మందులను వాడేటట్లు చేయాలని డాక్టర్ సౌజన్య కి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అభివృద్ధి పనులపై సమీక్ష. ఇప్పటివరకు జరిగిన మున్సిపల్ అభివృద్ధి పనులతో పాటు జరుగుతున్న పనులు మంజూరైన పనులకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.. పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిని, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనుల గురించి ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి కి కి వివరించారు.చండూరు మున్సిపాలిటీలో రాబోయే 25 సంవత్సరాలు దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రస్తుతం నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ భవనానికి రహదారి సౌకర్యం సరిగా లేదని నిర్మాణాన్ని ఆపి వేరేచోట ఒక ఎకరంలో ఆధునిక హంగులతో నూతన మున్సిపాలిటీ కార్యాలయ భవనాన్ని నిర్మించుకోవాలని దీనికి సంబంధించిన పరిపాలన అనుమతుల కోసం రాష్ట్ర మున్సిపాలిటీ శాఖ కమిషనర్ శ్రీదేవి గారితో ఫోన్లో మాట్లాడారు.ఇప్పుడు కడుతున్న భవనాన్ని వేరే అవసరాలకు ఉపయోగించుకొని నూతనంగా మరోచోట మున్సిపల్ కార్యాలయం నిర్మించుకోవచ్చని ఆమె హామీ ఇచ్చారు. దీంతో పట్టణంలో ఉన్న మార్కెట్ యార్డు స్థలంలో కానీ దేవాదాయ శాఖ భూమిలో గాని స్థలం కేటాయింపచేసి దాంట్లో నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.చండూరు పట్టణంలో ప్రధాన రహదారిని అభివృద్ధి చేసుకున్నామని వార్డుల్లోని అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికారులు ప్రణాళికలు రూపొందించి అంచనాల నివేదిక తయారు చేస్తే పరిపాలన అనుమతులు ఆర్థిక అనుమతులతో పాటు నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు.ప్రతి వార్డులో సుమారు 20 మంది నిరుపేదలను గుర్తించి వారందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చేలా ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఎమ్మార్వో ని ఆదేశించారు.ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి వెంట చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, అన్ని వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, డి ఈ మనోహర, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు...

## గౌరారం వాగు - కరకట్ట.. కోత భయం. మంగపేటకు రెండు వైపులా పొంచి ఉంది ప్రమాదం...

ప్రమాదం జరుగుతూనే అధికారులు స్పందిస్తారా...

కరకట్ట నాణ్యత లోపం వల్లే కోతకు గురవుతుంది స్థానికులు ఆవేదన...



ములుగు జిల్లా. మంగపేట (లోకల్ గైడ్ )- ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని గౌరారం వాగు కు రివిట్ మెంట్ కూలిపోయి కోతకు గురవుతుండడంతో సినిమా హాలు వీధిలోనే వడ్డెర కాలనీకి ప్రమాదం పొంచి ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతోపాటు గ్రామంలోని వరదంతా లోతట్టు ప్రాంతమైన సినిమా హాలు వీధిలోనే గౌరారం వాగులోకి నీరు పారుతుండడంతో భూమి కోతకు గురై తాము నివసిస్తున్న నివాస గృహాలకు కోత ముంపు పొంచి ఉందని వడ్డెర కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. మా ఓట్ల కు ఉన్న విలువ మా ప్రాణాలకు లేదా అని వడ్డెర కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరకట్ట నాణ్యత లోపం వల్లే కోతకు గురవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరకట్ట కోతకు గురవడం వల్ల మా ఇండ్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఏ రాత్రి ఏం జరుగుతుందో అని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నామని వడ్డెర కాలనీవాసులు వాపోతున్నారు.. ఈ విషయాన్ని గుర్తించిన మంగపేట పంచాయతీ కార్యదర్శి . బోట సురేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ఇసుక బస్తాలు నింపి కోతకు గురవుతున్న ప్రాంతాల్లో నింపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి. పోలీస్ స్టేషన్ నుండి గౌరారం కొత్త బ్రిడ్జి వరకు కూలిపోయిన కరకట్ట రివిట్ మెంట్ ను పునరుద్ధరించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో మండల కేంద్రానికి అటు గోదావరి కోత. ఇటు గౌరారం వాగు కోతతో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి: అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 30: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు. నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది డ్రైనేజీలు, నాలాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.గతంలో ఎదురైన ముంపు సమస్యలను దృష్టిలో ఉంచుకుని నాలాలు సరిగా లేని ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నగరంలోని ప్రధాన కూడళ్లలో వర్షపు నీరు నిల్వ కాకుండా వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అధిక వర్షపాతం నమోదైన సందర్భాల్లో నీటిని తొలగించేందుకు భారీ మోటార్లు సిద్ధంగా ఉంచాలని, అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా అధికారులు సిద్ధంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు.

## జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య పరిష్కారానికి కృషి.. టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి.

బాలాపూర్ మండలం

కమిటీ కార్యవర్గం ఎన్నిక.

అధ్యక్షులుగా కె.మహిపాల్ రెడ్డి (ఈనాడు)..

ప్రధాన కార్యదర్శిగా ఎస్ .జయంత్ (నవతెలంగాణ).



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సీటీలో జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇండ్ల స్థలాలలో మొదటి ప్రాధాన్యత రంగారెడ్డి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అవకాశాలు కల్పించాలని టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి కోరారు. గురువారం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ కేంద్రంలో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజె (ఐజేయు) బాలాపూర్ మండలం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారత్ ఫ్యూచర్ సీటీలో హైద్రాబాద్ ప్రాంత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నందున, అదే ప్రాంతంలో ఉన్న రంగారెడ్డి జిల్లాలోని గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న అర్హులైనవారందరికి కుడా ఇండ్ల స్థలాలను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కార్పొరేట్ అసుపత్రుల్లో పనిచేసే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో సహ టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ కృషి చేస్తున్నారని దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు, యూనియన్ ద్వారా గతంలో హెల్త్ ఫాలసీ గడువు ముగిసిందని త్వరలోనే యూనియన్ సభ్యులందరికి 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం త్వరలో కల్పించనున్నట్లు హామి ఇచ్చారు. ఆరోగ్యభీమా, జీవిత భీమా గ్రూపులవారిగా చేసుకునేలా ప్రయత్నాలు కోనసాగించాలని సూచించారు.జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజె రాజీలేని పోరాటం చేస్తుందని టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షకార్యదర్శులు సలీంపాషా, మేకల సత్యనారాయణలు అన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలపైతమ సంఘం నిరంతరం పనిచేస్తుందని అందులో భాగంగా అర్హులైన జర్నలిస్టులకు, అక్రిడిటేషన్ కార్డులు. హెల్త్ కార్డులు అందెలా కృషిచేస్తున్నామన్నారు. అనంతరం బాలాపూర్ మండలం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే బాలాపూర్ మండలం నూతన కమిటీ కార్యవర్గం అధ్యక్షుడు కె.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.జయంత్, కోశాధికారి సి.శ్రావణ్ కుమార్ప్రధాన సలహాదారులుఅనంతుల శ్రీనివాస్,సలహాదారులు ఎం. భుజంగారెడ్డి, ఎండి.నిజాముద్దీన్, భూపాల్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్ గౌడ్, ఏం.అమరేశ్వర్ రెడ్డి, ఆర్.రమేష్, సంయుక్త కార్యదర్శులు జి.శ్రీనివాస్,బొల్లంపల్లి రాంబాబు, కే.శ్రావణ్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జిల్లాకార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మాజీ జిల్లా అధ్యక్షులు ఆనంతుల శ్రీనివాస్,జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు పాండు యాదవ్,ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు నర్సింహా, సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, బొల్లంపల్లి ఆంజనేయులు, సూర్యనారాయణ, ఈసీ సభ్యులు సురేందర్, జంగయ్య, శేఖర్, కృష్ణ, రాజ్ కుమార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని జర్నలిస్టుల హక్కుల రక్షణకు స్థానిక కమిటీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంచాల, యాచారం మండలాల పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, మరియు డిజిటల్ మీడియా జర్నలిస్టులు, వివిధ పత్రికల విలేఖరులు, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.టీయూడబ్ల్యూజే బాలాపూర్ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు సన్మానించారు. అనంతరం జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు..

## ప్రజా పాలనలో మారుమూల గ్రామాలకు బలే మహర్దశ...

ప్రజా ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు ..

మండల సమస్యల పరిష్కారం అభివృద్ధికి చిరునామా

మాజీ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివెంద్రంపల్లి రాజు...

గ్రామ సర్పంచ్ నీలయ్య, డిప్యూటీ సర్పంచ్ జంగయ్యలు..



లోకల్ గైడ్ న్యూస్ 30 కొందుర్గ్..జిల్లేడు చౌదరి గూడెం మండలంలోని రావిర్యాలలో గ్రామ సమీపంలో గల పెద్ద వాగుపై బ్రిడ్జి (వంతెన)పై నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం ప్రజా ప్రతినిధి భాగస్వామ్యంగా స్థానిక ఎమ్మెల్యే శంకరన్న ప్రత్యేక చొరవతో రావిర్యాల గ్రామంలోని జిల్లేడు చౌదరి గూడెం నుంచి వీరసముద్రం గ్రామం, ఎదిరా, ముష్టిపల్లి, కాసులబాద్, గుంజల్ పహాడ్, వెంకీర్యాల గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలకు ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఎంతో సౌకర్యవంతం అవుతుంది. సుమారు రూ. 4 కోట్లలతో నిర్మించే బ్రిడ్జి (వంతెన) నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. అనాతి కాలంలోనే వంతెనకు సంబంధించిన పునాది (బేస్) పిల్లర్ల నిర్మాణం పూర్తి కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం బ్రిడ్జి (వంతెన) స్లాబ్ నిర్మాణ పనులను రావిర్యాల గ్రామ సర్పంచ్ నీలయ్య, డిప్యూటీ సర్పంచ్ ఎం.జంగయ్యలు నిర్మాణ పనులను పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వంతెన నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసి చేయాలని అధికారులు, సదరు కాంటాక్ట్ ర్ ను కోరారు.బ్రిడ్జి నిర్మాణం వల్ల చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు మంచి జీవన విధానాన్ని కొనసాగిస్తారని ఈ వంతెన ఇక్కడి గ్రామాల ప్రజల చిరకాల స్వప్నం అని బ్రిడ్జి వల్ల గ్రామాలలో చాలా సంతోషకరమైన పండగ వాతావరణం ఏర్పడింది మరి అలాగే నాణ్యతతో వేగంగా జరిగాలని సూచించారు. గ్రామాలలో సైతం వరుసగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామాలను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం కు రాష్ట్రా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి నియోజక వర్గం ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు అని గ్రామ సర్పంచ్ నీలయ్య, డిప్యూటీ సర్పంచ్ జంగయ్యలు తెలిపారు.

## ఎమ్మెల్యే వినోద్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ను హెచ్చరించారు.గురువారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.తమ ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేయకుండా అందుబాటులో ఉండడం లేదని ఆరోపిస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని,ప్రజలను మభ్య పెట్టడానికే మాజీ ఎమ్మెల్యే తన ఉనికిని కాపాడుకోవడానికి అప్పుడప్పుడు కొన్ని కార్యక్రమాలు చేసుకుంటున్నాడని అన్నారు.గత 10సంవత్సరాల కాలంలో మీ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బెల్లంపల్లి ఎమ్మెల్యే బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేయడానికి దాదాపు 500కోట్ల నిధులు సమీకరిస్తునట్లు తెలిపారు.మీ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు రేషన్ కార్డులు,డబుల్ బెడ్ రూములు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని తమ ప్రభుత్వం హయాంలో 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్లు,డబుల్ బెడ్రూం ఇండ్లు,సకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి,షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,శాంతిఖని లో 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇలా ఎన్నో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో శేజల్ అనే అమ్మాయి తీసుకువచ్చి పాల డైరీ కేంద్రం పెట్టిస్తానని ఆమెను తలెత్తుకోకుండా ఆడవారిని ఎంత అవమానపరిచాడో బెల్లంపల్లి ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు.నెన్నెల మండలానికి చెందిన రామా గౌడ్ ను ఎన్ని చిత్రహింసలకు గురి చేసి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నీవు మా ఎమ్మెల్యే కోసం నీతులు మాట్లాడేందుకు సిగ్గుండాలి అని అన్నారు.ఎక్కడో మార్మూల మండలం నెన్నెలలో ఉండవలసిన నీవు ఈరోజు నియోజకవర్గ కేంద్రంలోని తిరుమల హిల్స్ లో అక్రమంగా చెరువును కబ్జా చేసి కట్టుకున్న నీ ఇల్లు ఎవరు కట్టించారు ఎలా వచ్చిందని బెల్లంపల్లి ప్రజలకు నీ చరిత్ర తెలియదనుకుంటున్నావా అని,నీ చీకటి బాగోతం కబ్జాల కథలు బెల్లంపల్లి ప్రజలు మర్చిపోలేదని,ఒక దళిత ఎమ్మెల్యే అయి ఉండి దళిత బంధువు ఇస్తానని ఎంతమంది దళితులను మోసం చేసి దళిత ద్రోహిగా నిలిచిపోయావో గుర్తుపెట్టుకోవాలి అని,నియోజకవర్గానికి క్షమించరాని పాపాలు చేసిన నిన్ను నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు,కౌన్సిలర్లు చింతల వసంత,జంగం కల్పన,నిజామోద్దీన్,టిపిసిసి మీడియా జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,టీపీసీసీ సభ్యులు చిలుమల శంకర్,నాయకులు దావ రమేష్,జమ్మికుంట విజయ్,ఎలుక ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యకర్తలకు ఆర్మాన్ పై శిక్షణ




నారాయణపేట, జూలై 30నారాయణపేట జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు అర్మాన్ కార్యక్రమంపై ఒకరోజు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ కె. జయచంద్ర మోహన్ అధ్యక్షత వహించగా, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప, పీఓ-ఎంహెచ్ఎన్ డాక్టర్ సుధేష్ణ, పీఓ-ఎన్సీడీ డాక్టర్ లక్ష్మీకాంత్, రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్లు డాక్టర్ సర్వాణి, డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. జయచంద్ర మోహన్ మాట్లాడుతూ, అర్మాన్ కార్యక్రమం ద్వారా ఆరోగ్య కార్యకర్తల నైపుణ్యాలు మెరుగుపడి, మాతా-శిశు మరణాలను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషి స్తుందని తెలిపారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్పగారు మాట్లాడుతూ, ఈ శిక్షణ మాతా-శిశు సంరక్షణ సేవల నాణ్యతను మరింత పెంచుతుందనిపేర్కొన్నారు. పీఓ-ఎంహెచ్ఎన్ డాక్టర్ సుధేష్ణ గారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల సంరక్ష ణతో పాటు హై-రిస్క్ గర్భిణులను గుర్తించి తగిన సేవలు అందించే విధా నాలపై అవగాహన కల్పి స్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి శిక్షకులు డాక్టర్ సర్వాణి, డాక్టర్ విజయ భాస్కర్ అర్మాన్ కార్యక్ర మంలోని వివిధ అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంహెచ్ఎన్ కోఆర్డినేటర్ అరవింద్ కుమార్, ఎన్సీవీబీడీ సీ కోఆర్డినేటర్ అశోక్ కుమార్, ఎన్సీడీ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, సబ్ యూనిట్ అధికారి రాజన్న, డీపీఓ భిక్షపతి తదితర అధికా రులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మణికొండలో జలమండలి అధికారుల పర్యటన




గండిపేట్, జూలై 30 లోకల్ గైడ్: నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని నెమలి నగర్ జే ఎన్ యు ఆర్ ఎం కాలనీ, 60 గజాల ప్రాంతాలలో గురువారం హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్బి (డీజీఎం వెంకటేష్ మేనేజర్ మజీద్ పర్యటించి స్థానిక తాగినీటి సమస్యలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత నెలలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యేకు నీటి సమస్య కోసం స్థానిక ప్రజలు వారికి వివరించారు. దీనికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జలమండలి అధికారులు ప్రత్యక్షంగా కాలనీలలో తాగునీటి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు. జే ఎన్ యు ఆర్ ఎం కాలనీలో మొత్తానికి ఒకే చోట నీటి కనెక్షన్ ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రతి ప్లాంట్ కు వ్యక్తిగత నీటి కనెక్షన్ మంజూరు చేయాలని స్థానికులు అధికారులను కోరారు. అలాగే కొత్త పైప్ లైన్ ఏర్పాటుకు 60 గజాల ప్రాంతంలో ఉన్న నీటి పైప్లైన్ పరిమాణం మరి చిన్నగా ఉండటం పట్ల సరిపడ నీరు అందలేదని దీనికి 185, 207, రోడ్లలో కొత్తగా పైప్ లైన్ వేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు. దీనికి డిజిఎం వెంకటేష్ సానుకూలంగా స్పందిస్తూ... ఎమ్మెల్యే మాట్లాడి ప్రభుత్వ ప్రతినిధులకు నివేదిక పంపి ఈ సమస్యలను త్వర త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో ప్రభుత్వ స్థలంలో లభ్యతను బట్టి ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి డిపార్ట్మెంట్ తరఫున తగిన కృషి చేస్తామని ఆయన తెలిపారు. రానున్న బోనాల పండుగ సందర్భంగా నీతి సరఫరా సమయం పెంచాలని స్థానికులు కోరారు, స్థానికుల విజ్ఞప్తి మేరకు త్రాగునీటి సరఫరా సమయాన్ని మరో 30 నిమిషాలు పెంచాలని డీజీఎం వెంకటేష్ సంబంధిత లైన్మెన్ లకు తక్షణమే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రావణ్ కుమార్, కాలనీ సంఘు అధ్యక్షులు డి వంశీ షరీఫ్ అధ్యక్షుడు సత్యనారాయణ నాయకులు అశోక్ దండిగాల శ్రీను రామాంజనేయులు రఘు మేకల అశోక్ నాగేష్ గౌడ్ లక్ష్మీ సునీత తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బాధితుల పరామర్శ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నల్లగొండ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు లో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై దుకాణము ఇల్లు పూర్తిగా దగ్ధమై సర్వస్వం కోల్పోయిన ఆర్యవైశ్య కుటుంబాలకు చెందిన రంగా శ్రవణ్ కుమార్ కర్నాటి ఎల్లయ్య లకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చెరొక లక్ష రూపాయల ఆర్థిక సాయం గురువారం చెరువుగట్టులో అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలను పరామర్శించి భరోసాను కల్పించారు ధైర్యం కోల్పోవద్దని తిరిగి అందరి సహకారంతో కష్టపడి యధాతద స్థితికి రావాలని దీనికి ఆర్యవైశ్య మహాసభ అండగా ఉంటుందన్నారు. అలాగే దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పానుగంటి మల్లయ్యలు 20 వేలు రూపాయలు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి రేపాల భద్రాద్రి, పదివేల రూపాయలు బాధిత కుటుంబాలకు అందజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండే మల్లికార్జున్, కోశాధికారి రేణిగుంట గణేష్ గుప్తా, ఆర్గనైజేషన్ సెక్రటరీ యి రుకుల రామకృష్ణ, కోఆర్డినేట్ చైర్మన్ చింతల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి గుండా నాగరాజు, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, జిల్లా మహాసభ మాజీ అధ్యక్షులు పాల్గొంటి మల్లయ్య, చెరువుగట్టు చైర్మన్ డైరెక్టర్లు ఇడుపుల సంపత్, వీరవెల్లి రఘునాథ్,సూర్యపేట జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు,రాష్ట్ర మహాసభ కార్యదర్శి మా సిటీ అనంతరాములు,రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులు తేలుకుంట్ల జానయ్య, రాజకీయ కమిటీ కార్యదర్శి నల్గొండ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులు ధారా యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు బెల్ట్ వెంకటేశ్వర్లు,కనగల్ మండలం కమిటీ అధ్యక్షులు కొత్త మాస్ ప్రభాకర్,నార్కట్పల్లి మండలాధ్యక్షుడు రవీందర్ గుప్తా, వాసవి సత్రం అధ్యక్షులు రంగా సీతయ్య, దేవరకొండ నకిరేకల్ నార్కట్పల్లి చిట్యాల మండలాల నుండి విచ్చేసిన ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2న పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు -- పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 30: టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ (టి టి సి ) పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆదేశాల మేరకు భారతీయ నాగరిక సురక్షా సంహిత సెక్షన్--163 కింద నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు పోలీస్ కమిషనరేట్ వెల్లడించింది.ఆగస్టు 2 (ఆదివారం) నిర్వహించే పరీక్షల సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యగా ఈ ఉత్తర్వులు జారీ చేశారు.పరీక్షల సమయంఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు -- ఎడ్యుకేషనల్ సైకాలజీ అండ్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్మధ్యాహ్నం 2:00 నుంచి 3:00 గంటల వరకు -- మెథడ్స్ ఆఫ్ టెక్నాలజీ (జనరల్)మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల వరకు -- మెథడ్స్ ఆఫ్ టెక్నాలజీ (స్పెషల్)పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడరాదు.నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సంచరించరాదు.నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సంచరించరాదు.పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు ఆగస్టు 2 ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు మూసివేయాలి.ఈ నిషేధాజ్ఞలు ఆగస్టు 2 ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనరేట్ స్పష్టం చేసింది. ప్రజలు, పరీక్షార్థులు మరియు నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్--2027 ఉచిత కోచింగ్ ను బీసీ యువత సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన ప్రతి బీసీ అభ్యర్థి గడువులోగా లాంగ్ టర్మ్ కోచింగ్ కు దరఖాస్తు చేసుకోవాలి

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్--2027 ఉచిత లాగ్ టర్మ్ కోచింగ్కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, జూలై - 30 లోకల్ గైడ్:ప్రభుత్వం ప్రతిభావంతులైన బీసీ యువతకు కల్పిస్తున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్--2027 ఉచిత కోచింగ్ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకుని, అత్యున్నత సివిల్ సర్వీసుల లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో టీజీ బీసీ స్టడీ సర్కిల్, ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్--2027 దీర్ఘకాలిక ఉచిత కోచింగ్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి పరిపాలనలో ప్రతిభావంతులైన యువత భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ కోచింగ్ను అందిస్తూ, బీసీ విద్యార్థులకు అండగా నిలుస్తోందన్నారు. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన యువత కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత సర్వీసులను లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగేందుకు ఈ కోచింగ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 2026, ఆగస్టు 24 నుంచి 2027, మే నెల వరకు పూర్తిగా ఉచిత కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు. నాణ్యమైన బోధనతో పాటు, కోచింగ్ సామగ్రి, గ్రంథాలయ సదుపాయం, కరెంట్ అఫైర్స్ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల శిక్షణ, రెగ్యులర్ పరీక్షలు, మాక్ టెస్టులు, వ్యక్తిత్వ వికాస శిక్షణ, ఇంటర్వ్యూ మార్గదర్శకత్వం వంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా కల్పిస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం కోచింగ్ కార్యక్రమానికి మొత్తం 150 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వీరిలో 100 మందిని ఆన్లైన్ స్క్రీనింగ్ పరీక్ష ద్వారా, మరో 50 మందిని ఇప్పటికే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల నుంచి ఎంపిక చేయనున్నట్లు వివరించారు.ఎంపికైన అభ్యర్థులకు స్టైపెండ్, అదనంగా ఒకేసారి పుస్తకాల గ్రాంట్ అందజేస్తామని అన్నారు. ఈ ఆర్థిక ప్రోత్సాహకాలు విద్యార్థులు పూర్తిస్థాయిలో పోటీ పరీక్షలపై దృష్టి కేంద్రీకరించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన విద్యార్థులకు కూడా ఈ సమాచారాన్ని చేరవేసేందుకు అధికారులు ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని, యువత పట్టుదలతో శ్రమిస్తే అత్యున్నత లక్ష్యాలను తప్పకుండా చేరుకోగలరని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కోచింగ్కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా విభాగంలో డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, బీసీ,ఎస్సి, ఎస్టీ వర్గానికి చెందినవారై ఉండాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ 2026 ఆగస్టు 7 వరకు కొనసాగుతుందని, ఆగస్టు 16న ఆన్లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఆగస్టు 19న ఫలితాలు, ఆగస్టు 21 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆగస్టు 24 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అర్హతలు, ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలను టీజీ బీసీ స్టడీ సర్కిల్ అధికారిక వెబ్సైట్లో పరిశీలించి గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి జి. జ్యోతి, డైరెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ గోన శ్రీలత, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి మాధవి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకట్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, టీజీ బీసీ స్టడీ సర్కిల్ ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యస్థానాల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 30 : నిజామాబాదు జిల్లాలో ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమ తమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉండాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ఆయన అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి జిల్లాలో భారీ వర్షాల వల్ల నెలకొని ఉన్న పరిస్థితుల గురించి అధికారులతో సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా వర్షాల వల్ల ఆటంకాలు ఏర్పడితే, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462 220183 కు ఫోన్ చేసి సమాచారం తెలుపాలని ప్రజలకు సూచించారు. చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్ద పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో, బాధ్యతాయుతంగా పని చేయాలని హితవు పలికారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరాకు, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న ప్రాంతాల మీదుగా రాకపోకలను ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్ళించాలన్నారు. ఇదిలాఉండగా, భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను జిల్లాలో పక్కాగా నిర్వహించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా సమగ్ర పరిశీలన చేయాలని అన్నారు. అదేసమయంలో డబుల్ ఓట్లు, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు జాబితాలో లేకుండా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో డీఆర్ఓ గీత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండ పట్టణంలోని పలు డివిజన్లో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పరిశీలన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్గొండ పట్టణంలోని పలు డివిజన్ లో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగాలని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ బాలసదన్ నుండి తప్పిపోయిన ఇద్దరు మైనర్ బాలికలను 12 గంటల్లోనే సురక్షితంగా గుర్తించిన పోలీసులు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 30 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీలో గల బాలసదన్ చిల్డ్రన్ హోమ్ నుండి 29-07-2026 తెల్లవారుజామున ఇద్దరు మైనర్ బాలికలు హాస్టల్ ప్రాంగణంలోని కాంపౌండ్ గోడ దూకి వెళ్లిపోయిన విషయం తెలియగానే, పెద్దపల్లి డీసీపీ శ్రీ రామ్ రెడ్డి, ఐపీస్ ఆదేశాల మేరకు వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. ఈ మేరకు నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, ఒక బృందాన్ని పెద్దపల్లి, మరో బృందాన్ని కరీంనగర్, మరో బృందాన్ని స్థానికంగా సమాచార సేకరణకు, ఇంకో బృందాన్ని బాలికల్లో ఒకరి బంధువుల గ్రామమైన పాలితం ప్రాంతానికి పంపించి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు (టెక్నికల్ ఎవిడెన్స్ ), ప్రయాణ మార్గాలు ఇతర సమాచారాన్ని విశ్లేషించగా, బాలికలు సుల్తానాబాద్ చౌరస్తాకు చేరుకుని అక్కడి నుండి ఆటోలో పెద్దపల్లి రైల్వే స్టేషన్కు వెళ్లి, అక్కడ నుండి రైలులో భువనగిరికి చేరుకుని, అనంతరం బస్సులో నల్గొండకు వెళ్లినట్లు గుర్తించారు. అనంతరం నల్గొండ బస్టాండులో ఉన్న ఇద్దరు బాలికలను పోలీసులు తప్పిపోయిన 12 గంటల వ్యవధిలోనే సురక్షితంగా గుర్తించి రక్షించారు. అనంతరం వారిని భద్రంగా తీసుకువచ్చి సంబంధిత అధికారులకు చట్టపరమైన విధానంలో అప్పగించారు. ఈ ఆపరేషన్లో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పొన్నమనేని రంజిత్ రావు, సుల్తానాబాద్ ఎస్హెచ్ఓ చంద్రకుమార్, హెడ్ కానిస్టేబుళ్లు మహేందర్, కానిస్టేబుళ్లు వెంకటేష్, రవి, రమేష్, అరుణ్, సదానందం రేణుక అలాగే టెక్నికల్ టీమ్ సభ్యులు సమన్వయంతో పనిచేసి బాలికలను వేగంగా గుర్తించి రక్షించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా డీసీపీ శ్రీ రామ్ రెడ్డి, ఐపీస్ ఆపరేషన్లో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, పోలీసు సిబ్బంది టెక్నికల్ టీమ్ను ప్రత్యేకంగా అభినందించారు. వారి సమన్వయం, అప్రమత్తత, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం వల్లే తక్కువ సమయంలో బాలికలను సురక్షితంగా గుర్తించడం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఇంత వేగంగా స్పందించి మైనర్ బాలికలను సురక్షితంగా గుర్తించి రక్షించినందుకు సుల్తానాబాద్ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ విభాగం ప్రతినిధులు స్థానిక ప్రజలు పోలీసు శాఖను అభినందించారు. చిన్నారుల రక్షణ విషయంలో పోలీసులు చూపిన అంకితభావం, వేగవంతమైన చర్యలు ప్రశంసనీయమని వారు కొనియాడారు.

## గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై అధికారుల సమీక్ష సమావేశం

పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్




గండిపేట్ జూలై 30 లోకల్ గైడ్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి పరిధిలోనీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో గురువారం రానున్న గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని అధికారులతో ఉన్నత సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రానున్న వినాయక చవితి ఉత్సవాలు , నిమజ్జన కార్యక్రమాల్లోనూ ఇలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఉత్సవాలు సజావుగా సాగేందుకు జిహెచ్ఎంసి పోలీస్ విద్యుత్ రెవెన్యూ జలమండలి తదితర అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే ప్రాంతాలు నిమజ్జన ఊరేగింపు సాగే మార్గాలలో రోడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అలాగే పారిశుధ్య నిర్వహణ ప్రతిష్టంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ..... రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

అన్నపురెడ్డిపల్లి మండలంలో రూ. 2.77 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి



లోకల్ గైడ్ : అశ్వారావుపేట ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మంత్రి విస్తృతంగా పర్యటించి, రూ. 2.77 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ పర్యటనలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ తదితరులు పాల్గొన్నారు.?రూ. 2.77 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపన?మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి బీజం వేశారు:?గుంపెన: రూ. 45 లక్షల అంచనా వ్యయంతో 9 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.?నరసాపురంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 117.30 లక్షలతో 8 అంతర్గత సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి భూమిపూజ. ?భీమునిగూడెంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం.?కోండాయిగూడెంలో 2బీహెచ్‌కే కాలనీ పరిధిలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.?పెద్దిరెడ్డిగూడెంలో రూ. 75.50 లక్షల హెచ్‌డీపీ నిధులతో 17 అంతర్గత సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేసారు.?ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అభినందనలు?మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల (అగ్గి రాజమ్మ, మాయారా వసంత, వాడే సుజాత, తిరుమలదేవి అనిత, చీపుడు జ్యోతి, మొల్లచవుకు కవిత, వేముల కృష్ణయ్య, పెనుగొండ కోటమ్మ) నూతన గృహప్రవేశ మహోత్సవాల్లో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో పూరిగుడిసెలు లేని తెలంగాణను నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ?అలాగే, సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి వారం రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.అభివృద్ధి మన లక్ష్యం: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారులు, తాగునీరు, మౌలిక వసతులు కల్పించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని తెలిపారు. పనుల నిర్మాణ వేగాన్ని పెంచి, లబ్ధిదారులకు పథకాలు త్వరితగతిన అందేలా అధికారులు పని చేయాలన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ అంకిత్జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ వర్షాకాల పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ జరపాలని, లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకల వద్ద ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, హౌసింగ్ పీడీ, పంచాయతీ అధికారి అనూష, అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ఫరూఖ్‌నగర్ యాదవ కాలనీ బోనాల ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్ యాదవ కాలనీలో నిర్వహించిన బోనాల ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపులో భక్తులతో కలిసి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాలను భక్తి, ఐక్యతతో నిర్వహించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, చీపిరి రవి యాదవ్, బిక్షపతి, చెర్క శివ, అశోక్, బాబా ఘోరీ, మహమూద్, నవీన్, సాయి, అభిలాష్, శ్రీనివాస్ తదితరులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు పే స్కేల్ అమలు చేయాలి

కలెక్టరేట్ ఎదుట గ్రామీణ్ మిషన్ ఉద్యోగుల నల్లబ్యాడ్జీల నిరసన



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి)వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ గ్రామీణ్ మిషన్ ఉపాధి హామీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. నెలల తరబడి వేతనాలు అందక కుటుంబ పోషణ భారంగా మారిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పే స్కేల్ అమలు రాబోయే ఆగస్టు 15వ తేదీలోపు ఉద్యోగులందరికీ పే స్కేల్‌ను తక్షణమే అమలు చేయాలి అని ప్రతి నెలా మొదటి తేదీనే వేతనాలు చెల్లించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలి. ఎస్ ఆర్ డి ఎస్ బోర్డు తీసుకున్న నిర్ణయాలను యథాతథంగా అమలు చేయాలి సెలవు రోజుల్లో విధులు నిర్వహించిన ఉద్యోగులకు తగిన ప్రయోజనాలు కల్పించాలని ఉద్యోగుల క్యాడర్ వర్గీకరణ, పదోన్నతులు (ప్రమోషన్లు), బదిలీలు మరియు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ పాలసీని వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి నెలా జీతాల జాప్యానికి శాశ్వత పరిష్కారం చూపాలని, తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ జమీర్ భాష, ఏపీఓల ప్రెసిడెంట్ కుమారస్వామి, ఈసీలు దుబాసి విటల్, మంగీలాల్, నితిన్, టెక్నికల్ అసిస్టెంట్స్ ప్రెసిడెంట్ దాసిరాజు, సీఓ ప్రెసిడెంట్ రాజేందర్, నాయకులు కుమార్ స్వామి, మధుకర్, రేణుక, శ్రావణ్ కుమార్, ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

## వస్పుల ఎస్సీ బాలుర హాస్టల్‌లో వైద్య శిబిరం

115 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు.. అవసరమైన మందుల పంపిణీ




మిడ్జిల్ జులై 30 (లోకల్ గైడ్ ): విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వస్పుల ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హాస్టల్‌లో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో మొత్తం 115 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్య అధికారులు, సిబ్బంది పరిశీలించి అవసరమైన వైద్య సూచనలు చేశారు. పరీక్షల అనంతరం ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు అవసరమైన మందులను అందజేశారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్యం అందించవచ్చని వైద్య సిబ్బంది తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా హాస్టల్‌లో తాగునీరు, ఆహారం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఏదైనా అనారోగ్య సమస్య ఎదురైతే వెంటనే హాస్టల్ నిర్వాహకులకు తెలియజేసి వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వైద్య శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ మీర్జా అలీ, అయ్యూబ్ ఖాన్, సిబ్బంది సంపత్‌కుమార్, పారిజాత, జంగయ్య పాల్గొని విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. హాస్టల్ వార్డెన్ రవికుమార్, లక్ష్మమ్మ వైద్య శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు సక్రమంగా జరిగేలా హాస్టల్ సిబ్బంది సహకరించారు.

## చెర్కుపల్లి గ్రామానికి విద్యుత్ కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కే. పురుషోత్తం రెడ్డి

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

-- విద్యుత్ లైన్ల పరిశీలన చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి



(లోకల్ గైడ్ కొందుర్గు)కొందుర్గు మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామంలో దీర్ఘకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందనీ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో గ్రామానికి నూతన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరై ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులు పూర్తయ్యాయనీ కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కే. పురుషోత్తం రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి, విద్యుత్ లైన్లను మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి పరిశీలించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో చాలాకాలంగా ఉన్న లో-వోల్టేజ్ సమస్యకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, విద్యుత్ లైన్ మార్పిడి పనుల వల్ల ఇకపై గ్రామానికి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడం ఎమ్మెల్యే ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ యాదయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, మల్లయ్య, శశికుమార్, గుడి కమిటీ చైర్మన్ జీవన్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు కుమార్, వెంకటేష్, శ్రీకాంత్, శ్రీనివాస్తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ, గ్రామ విద్యుత్ సమస్యలను పరిష్కరించి నిరంతరాయ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# పదో తరగతి పిల్లలకు 'అంబ్రెల్లా' స్పెల్లింగ రాదా!

జడ్పీహెచ్ఎస్‌లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.. 30 నిమిషాల పాటు ప్రత్యేక క్లాస్

ఇన్‌చార్జి ఎంఈవోగా హెచ్ఎం.. అయినా పాఠశాలలో ఇలాంటి పరిస్థితులపై ఆగ్రహం



మిడ్జిల్, జూలై 30 (లోకల్ గైడ్ ):మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పాఠశాల నిర్వహణపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుసూదన్ నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల చదువు, బోధనా ప్రమాణాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులను ఇంగ్లిష్ పదాల స్పెల్లింగ్స్ అడగ్గా.. 'అంబ్రెల్లా' (ఖఎఏతీవశ్రీశ్రీఖ) వంటి సాధారణ పదానికి కూడా కొందరు విద్యార్థులు స్పెల్లింగ్ చెప్పలేకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 30 నిమిషాల పాటు ప్రత్యేక క్లాస్‌విద్యార్థులకు స్పెల్లింగ్స్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిని పిలిపించి వివరాలు అడిగారు. అనంతరం స్వయంగా విద్యార్థులతో సుమారు 30 నిమిషాల పాటు ప్రత్యేక తరగతి నిర్వహించారు. పదాలను చదవడం, రాయడం, సరైన స్పెల్లింగ్ గుర్తుంచుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. 'నేను మళ్లీ పాఠశాలకు వస్తా.. మీతో పాటు స్లిప్ టెస్ట్ నేను కూడా రాస్తా' అంటూ విద్యార్థుల్లో ఆసక్తి పెంచారు. ప్రభుత్వ పాఠశాలలోనే నా చదువువిద్యార్థులతో మాట్లాడిన అదనపు కలెక్టర్.. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తన చిన్ననాటి విద్యాభ్యాసాన్ని గుర్తుచేసుకుంటూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని తెలిపారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడుతూ పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారని, వారి కష్టానికి తగిన ఫలితాన్ని మంచి చదువుతో చూపించాలని విద్యార్థులకు హితవు పలికారు. కుళ్లిన కూరగాయలు చూసి ఆగ్రహంపాఠశాల వంటశాలను కూడా అదనపు కలెక్టర్ పరిశీలించారు. అక్కడ కుళ్లిపోయిన కూరగాయలు ఉండటాన్ని గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కూరగాయలతో విద్యార్థులకు భోజనం పెడితే వారి ఆరోగ్య పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రతపై మండిపాటుపాఠశాల ఆవరణలో అపరిశుభ్రత నెలకొని ఉండటంపై పంచాయతీ కార్యదర్శి సాయన్న, ఏపీవో హైమావతిపై అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన పాఠశాలలోనే పారిశుధ్య పరిస్థితులు ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లోని పాఠశాలల పరిస్థితి ఎలా ఉంటుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇన్‌చార్జి ఎంఈవో పాఠశాలే ఇలా ఉంటే..ఇదే పాఠశాలకు చెందిన హెచ్ఎం ప్రస్తుతం ఇన్‌చార్జి ఎంఈవోగా కొనసాగుతున్నారు. మండల విద్యాశాఖకు సంబంధించిన బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి పనిచేస్తున్న పాఠశాలలోనే విద్యార్థులకు కనీస స్పెల్లింగ్స్‌పై పట్టు లేకపోవడం, పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత, వంటశాలలో కుళ్లిన కూరగాయలు బయటపడటం చర్చనీయాంశంగా మారింది. మండల కేంద్రంలోని పాఠశాల పరిస్థితులే ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చదువు, పారిశుధ్యం, మధ్యాహ్న భోజన పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులు ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు.. ఇన్‌చార్జి ఎంఈవోగా కొనసాగుతున్న హెచ్ఎం పాఠశాల నిర్వహణపై కూడా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

మిడ్జిల్‌లో బూత్ కేంద్రాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్.. బీఎల్ఓలు, బీఎల్ఏలతో సమీక్ష



మిడ్జిల్ జులై 30 (లోకల్ గైడ్ ):ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో ఎమ్మార్వోతో కలిసి ఆయన పలు బూత్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించి పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు, బీఎల్ఏలు, జీపీఓలతో సమావేశమైన జాయింట్ కలెక్టర్ ఇప్పటివరకు పూర్తయిన ఓటరు నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఇంటింటి సర్వే పరిస్థితి, ఎన్యూమరేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై వివరాలు సేకరించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని, ఇంటింటికీ వెళ్లి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి అవసరమైన పత్రాలను అందజేసి తమ ఓటరు వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు.

## పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

లింగారెడ్డి గూడా పాఠశాల విద్యార్థుల

సంక్షేమమే లక్ష్యంగా గ్రామ ప్రజాప్రతినిధుల ముందడుగు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడా ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచితంగా షూలను పంపిణీ చేశారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పాఠశాలకు హాజరై విద్యాభ్యాసం కొనసాగించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.సి. ప్రవీణ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామ వార్డు సభ్యుడు వట్టిల మల్లేష్ యాదవ్ పాల్గొని విద్యార్థులకు షూలను అందజేశారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ శంకరయ్య మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమానికి గ్రామ ప్రజాప్రతినిధులు చూపుతున్న సహకారం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## జాతికుంట చెరువు సమీప ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రడగంబాల బస్తిలోని జాతికుంట చెరువును బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి గురువారం సందర్శించి,పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాతికుంట చెరువులో భారీ వర్షం కారణంగా వరద నీరు చేరడంతో పూడిక మూసుకుపోయి వరద నీరు నిండి పరిసర ప్రాంత ప్రజల ఇళ్ళలోకి చేరే ప్రమాదం పొంచి ఉండడంతో మున్సిపల్ సిబ్బందితో చెరువుకు మరొ వైపు గండి కొట్టి నీరును మళ్ళించారు. భారీ వర్షాల నేపథ్యంలో జాతికుంట చెరువు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కంకటి ప్రణీత,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంకటి శ్రీనివాస్,దావ రమేష్,రూరల్ సిఐ హనోక్,టూ టౌన్ ఎస్ఐ తిరుపతి,బస్తీ ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీ వర్షాల హెచ్చరిక: యంత్రాంగం పూర్తి అప్రమత్తం

ప్రాణనష్టం జరగకుండా చూడడమే ప్రధాన లక్ష్యం: సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్

భూపాలపల్లి కలెక్టరేట్‌లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పరిస్థితులను బట్టి స్కూళ్లకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయ

రాష్ట్రంలో రాగల ఐదు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాలు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వర్షాభావ పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. వరదల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణనష్టం జరగకుండా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, నదులు, లోతట్టు ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వర్షాల తీవ్రతను బట్టి పాఠశాలలకు సెలవులు ప్రకటించే అంశంపై జిల్లా కలెక్టర్లే తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. డీజీపీ కార్యాలయంలో ఒక ఎస్పీ ఇన్‌చార్జిగా ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర సహాయక చర్యల కోసం 12 ఎస్‌డీఆర్ఎఫ్, 5 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. నీటి మట్టాలు పెరిగే ప్రమాదం ఉన్న 249 పిక్నిక్ ప్రాంతాలు, 167 పర్యాటక ప్రాంతాల వద్ద నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. ఉప్పొంగుతున్న వాగులు, ప్రమాదకర వంతెనలు, కల్వర్టుల వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాలని సూచించారురాష్ట్రస్థాయి సమీక్ష అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని, అధికారులు ఎవరూ హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లవద్దని స్పష్టం చేశారు. అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్‌లో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ప్రజలు 9030632608 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో, చెట్లు, విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల కింద నిలబడవద్దని కోరారు. ఉప్పొంగి ప్రవహించే వాగులు, కల్వర్టులను దాటే సాహసం చేయవద్దని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com
శుక్రవారం - 31 - జూలై - 2026

## 'మెటాలో ఇక భారీ తొలగింపులు ఉండకపోవచ్చు'




సోషల్ మీడియా దిగ్గజం మెటా కృత్రిమ మేధస్సు ఆధారిత సంస్థగా రూపాంతరం చెందే క్రమంలో ఉద్యోగులకు సంబంధించి కొన్ని పొరపాట్లు జరిగాయని దాని అధినేత మార్క్ జుకర్‌బర్గ్ అంగీకరించారు. అంతర్గత మెమోలో ఉద్యోగులను ఉద్దేశించి, వేగంగా మారుతున్న ఏఐ ప్రపంచంలో ఇలాంటి సవాళ్లు సహజమని జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. "ఈ మార్పుల సంక్లిష్టత దృష్ట్యా మేము తప్పులు చేశాం. భవిష్యత్తులో కూడా కొన్ని తప్పిదాలు జరిగే అవకాశం ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మెటా సంస్థ తన వ్యాపార వ్యూహాన్ని పూర్తిగా ఏఐ చుట్టూ పునర్వ్యవస్థీకరిస్తోంది. ఇందుకోసం డేటా సెంటర్లు, ఏఐ మౌలిక సదుపాయాలు, సూపర్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులపై వందల బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. ఈ క్రమంలో సంస్థలో విస్తృత స్థాయి పునర్నిర్మాణం చేపట్టింది. మే నెలలో ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 శాతం ఉద్యోగులను తొలగించగా, మరో 7,000 మంది ఉద్యోగులను ఏఐ సంబంధిత బృందాలకు బదిలీ చేసింది. అయితే ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలను తగ్గించే ప్రయత్నంలో జుకర్‌బర్గ్ కీలక హామీ ఇచ్చారు. "ఈ ఏడాది సంస్థవ్యాప్తంగా మరోసారి భారీ స్థాయి ఉద్యోగ కోతలు ఉంటాయని మేము భావించడం లేదు" అని స్పష్టం చేశారు. ప్రపంచ పరిస్థితులు వేగంగా మారుతున్నందున అతిగా హామీలు ఇవ్వలేనప్పటికీ, సంస్థాగత స్థిరత్వాన్ని కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏఐ మోడళ్ల శిక్షణ కోసం బదిలీ చేసిన ఉద్యోగులకు కొత్త అవకాశాలు కల్పించేందుకు సంస్థ కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. అవసరమైతే కొన్ని విభాగాల్లో తగ్గించిన సిబ్బందిని తిరిగి ఇతర బృందాలకు మార్చే అవకాశమూ ఉంటుందని చెప్పారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగుల నైపుణ్యాలను వినియోగించుకోవడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మెటాలో జరిగిన ఏఐ ఆధారిత పునర్వ్యవస్థీకరణపై కొంత అసంతృప్తి కూడా వ్యక్తమవుతోంది. కొత్తగా ఏర్పాటైన ఏఐ విభాగాల్లో పని స్వరూపం, బాధ్యతలపై కొందరు ఉద్యోగులు అసహనం వ్యక్తం చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచేందుకు జూలైలో భారీ ఏఐ హ్యాకథాన్, టీమ్ ఈవెంట్లు నిర్వహించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఏఐ పోటీలో ముందంజలో నిలవాలన్న లక్ష్యంతో మెటా దూసుకెళ్తున్నప్పటికీ, ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, సంస్థాగత మార్పులను సమతుల్యం చేయడం కంపెనీకి ఇప్పుడు అతిపెద్ద సవాలుగా మారింది.

## మా ఏఐ మాకే సొంతం..

ఏఐని నియంత్రిస్తున్న దేశాలు రూటు మారుస్తున్నాయి. ఇప్పటిదాకా చిప్‌లను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవటంపై దృష్టి పెట్టినా... ఇపుడు ఏఐ మోడల్స్‌నూ నియంత్రించే చర్యలు మొదలెట్టాయి. అమెరికా ప్రభుత్వం ఆదేశించిన మీదట... ఆంథ్రోపిక్ సంస్థ తన క్లాడ్‌లో మైథోస్--5, ఫేబుల్--5 మోడళ్లను ఇతర దేశాల్లో ఎవరూ వాడకుండా నిషేధించటం... ఒక ఆరంభం మాత్రమే. అత్యాధునిక ఏఐ మోడళ్లను స్వదేశంలో తప్ప ఇంకెక్కడా వాడకుండా చేయటం ద్వారా ఏఐపై గుత్తాధిపత్యం సాధించాలనేది అమెరికా వ్యూహం కావచ్చునేది నిపుణుల మాట. ఇలాంటి చర్యలతో ఏఐ వాడకంలో అంతరాలు తారస్థాయికి చేరుతాయి కాబట్టి భారతదేశం ఏఐ మిషన్‌ను ఆరంభించి, రూ.50వేల కోట్లు కేటాయించాలని టెక్నోక్రాట్ మోహన్‌దాస్ పాయ్ ప్రధాని మోదీని అభ్యర్థించటం గమనించాల్సిన విషయం. అమెరికా నిషేధం నేపథ్యంలో అసలు ఈ మైథోస్--5, ఫేబుల్--5 ఏం చేస్తాయి? నిషేధంతో నష్టాలేంటి? అమెరికా చెబుతున్న భద్రత కారణాలు నిజమేనా?ఇవన్నీ విశ్లేషించేదే ఈ ప్రత్యేక కథనం...

అమెరికాలో మినహా విదేశాల్లో యాక్సెస్ లేకుండా నిషేధించిన మైథోస్, ఫేబుల్ మోడళ్లు అత్యాధునికమే కాదు. శక్తిమంతమైనవి కూడా. ప్రత్యేకించి మైథోస్--5 ఉపయోగించి సైబర్ సెక్యూరిటీని ఉల్లంఘించవచ్చు. ఎదురుదాడులు చేయొచ్చు. అందుకే గ్లాస్‌వింగ్ లాంటి కార్యక్రమాల ద్వారా దీని వాడకాన్ని కొన్ని సంస్థలకే అందించింది ఆంథ్రోపిక్. మైథోస్‌లోని ఫీచర్లన్నీ ఉండి... కొన్ని నియంత్రణలతో అందరికీ అందించిన మోడల్ ఫేబుల్. ఒక్కమాటలో చెప్పాలంటే మైతోస్--5 రేసింగ్ కార్ అయితే... సాధారణ రోడ్లపై తిరగటానికి ఆవిష్కరించిన దాని లీగల్ వెర్షనే ఫేబుల్--5.

మైథోస్--5 ఎందుకు స్పెషల్ అంటే?

అటానమస్ కోడింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, సెక్యూరిటీ అనాలిసిస్, దీర్ఘ కాలిక రీజనింగ్, శాస్త్రీయ పరిశోధనల్లో సాయం విషయంలో మైథోస్‌కు అసాధారణమైన సామర్థ్యాలున్నట్లు ఇప్పటికే వెల్లడైంది.

-ఇక ఫేబుల్ మోడళ్ల విషయానికొస్తే...

అత్యంత భారీ సాఫ్ట్‌వేర్ కోడ్ బేస్‌లను మైగ్రేట్ చేయడానికి

కొన్నేసి గంటల పాటు రెగ్యులర్‌గా అటానమస్ పనులు చేయటానికి...

అడ్వాన్స్‌డ్ కోడింగ్, ఇంజినీరింగ్ టాస్క్‌లు చేయటానికి వాడొచ్చు.

- నిషేధం వల్ల నష్టాలేంటి?

ఆంథ్రోపిక్ విడుదల చేసిన అత్యంత శక్తిమంతమైన మోడళ్లను అమెరికా వెలుపల ఎవరూ యాక్సెస్ చేసుకోలేరు.




మెరుగైన కోడ్‌ను జనరేట్ చేయటం... బగ్స్‌ను కనిపెట్టడం... భారీస్థాయి సాఫ్ట్‌వేర్ మైగ్రేషన్లను ఈజీగా చేసే సామర్థ్యాన్ని డెవలపర్లు కోల్పోతారు.

సైబర్ సెక్యూరిటీలోని లోపాలను కనిపెట్టడానికి ఉపయోగపడే అత్యంత ఆధునిక టూల్స్‌ను పరిశోధకులు వాడలేరు.

అన్నిటికన్నా ప్రధానం... అమెరికా వెలుపల ఉండేవారికి అమెరికాలో ఉండేవారితో పలు అంశాల్లో పోటీపడే సామర్థ్యం తగ్గిపోతుంది. అమెరికన్ కంపెనీలకు ప్రొడక్టివిటీ అడ్వాంటేజ్ పెరిగి... విదేశాల్లోని స్టార్టప్‌ల ఇన్నోవేషన్ సామర్థ్యం స్లో అవుతుంది. అడ్వాన్స్‌డ్ సెమీ కండక్టర్ల మాదిరి ఏఐ సామర్థ్యాలపై కూడా కొన్ని దేశాల ఆధిపత్యం కొనసాగుతుంది.

భారత్‌కు ఇబ్బందులేంటి?

భారత్‌కు ఇది చాలా ప్రధానమైన అంశం. ఎందుకంటే అత్యంత ఆధునికమైన అడ్వాన్స్‌డ్ అమెరికన్ ఏఐ మోడళ్ల యాక్సెస్ మన స్టార్టప్‌లకు ఉండదు. మన సైబర్‌సెక్యూరిటీ సంస్థలు అత్యాధునిక టూల్స్‌ను కోల్పోతాయి. పైపెచ్చు నిషేధం ఎక్కువకాలం కొనసాగితే మన సాఫ్ట్‌వేర్ సంస్థల పోటీ సామర్థ్యం తగ్గొచ్చు. నిశితంగా చూస్తే ఇప్పటిదాకా ప్రభుత్వాలు ఏఐ చిప్‌లను, సెమీకండక్టర్ పరికరాలను, సూపర్ కంప్యూటర్ల హార్డ్‌వేర్‌ను మాత్రమే నియంత్రించాయి. ఇపుడు ఏఐ మోడల్‌ను సైతం అమెరికా ఓ సాఫ్ట్‌వేర్‌లా కాకుండా కీలకమైన మిలిటరీ టెక్నాలజీలా చూడటం ఆరంభించింది. ఈ కారణాల వల్లే అమెరికా మోడళ్లపై పూర్తిగా ఆధారపడకుండా భారత్‌కు సొంత ఏఐ మోడళ్లు ఉండాలని మోహన్‌దాస్ పాయ్ వంటి టెక్నోక్రాట్లు చేస్తున్న వాదనకు బలం చేకూరుతోంది. ఈ ఏఐ నియంత్రణ మున్ముందు మరిన్ని మలుపులు తిరుగుతుందన్నది కాదనలేని నిజం.

### ఆంథ్రోపిక్ కొత్త ఏఐ మోడళ్లు వెనక్కి

వాషింగ్టన్: ట్రంప్ విధానాలతో దేశాలు మాత్రమేకాదు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు సైతం ఇబ్బందులు పడుతున్నాయి. కోట్ల రూపాయలు ఖర్చుచేసి పరిశోధన పూర్తిచేసి వినియోగదారులకు అందుబాటులోకి తెచి?చున అధునాతన కృత్రిమమేధ (ఏఐ) టూల్స్‌ను కంపెనీలు వెనక్కి(రీకాల్) చేయాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఆ జాబితాలో ఇప్పుడు ఏఐ దిగ్గజ సంస్థ 'ఆంథ్రోపిక్'చేరింది. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల అందుబాటులోకి తెచి?చన క్లాడ్ ఫేబుల్5, మైథోస్5 ఏఐ మోడళ్లను వెనక్కితీసుకుంటున్నట్లు ఆంథ్రోపిక్ శనివారం ప్రకటించింది. భద్రతా కారణాలు చూపి వీటిపై అమెరికా ప్రభుత్వం ఆంక్షల విధించడంతో తప్పనిపరిస్థితుల్లో వీటిని మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆంథ్రోపిక్ ఒక ప్రకటనలో పేర్కొంది. "భద్రత లేని, క్షేమదాయకంకాని మోడళ్లపై ఆంక్షలు విధించే అధికారం ప్రభుత్వానికి ఉంది. కానీ అత్యంత భద్రమైన మా మోడళ్లకు ఏ సాంకేతిక లోపాల మాటున అడ్డుచెబుతున్నారో ప్రభుత్వం వివరిస్తే బాగుండేది. అప్పుడే ఈ ఆంక్షల ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛగా జరుగుతుందని అంతా భావిస్తారు'అని ఆంథ్రోపిక్ తన అసహనం వ్యక్తంచేసింది.

## ఎలక్ట్రానిక్స్ రంగం రూ.14.4 లక్షల కోట్లు!

### 2030 నాటికి అంచనా
### మూడు రెట్లు పెరగనున్న ఈఎంఎస్ మార్కెట్
### విడిభాగాలు, డిజైన్, ఐపీపై దృష్టి సారించాలి
### కేపీఎంజీ ఇండియా నివేదిక అంచనా



ముంబై: ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల (ఈఎంఎస్) రంగం వచ్చే ఐదేళ్లలో భారీగా విస్తరించనుంది. 2030 నాటికి మూడు రెట్లకు పైగా పెరిగి 150 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.14.4 లక్షల కోట్లు) ఈఎంఎస్ మార్కెట్ చేరుకుంటుందని కేపీఎంజీ ఇండియా నివేదిక అంచనా వేసింది. దేశీ డిమాండ్‌కు తోడు ప్రభుత్వపరమైన ప్రోత్సాహకాలు. చైనాకు ప్రత్యామ్నాయంగా విశ్వసనీయమైన సరఫరా వ్యవస్థల కోసం అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపిస్తుండడం (చైనా ప్లస్ వన్ విధానం) ఈ మార్కెట్ విస్తరణకు దన్నుగా నిలవనున్నట్లు తెలిపింది. 2025లో ఈఎంఎస్ మార్కెట్ పరిమాణం 40--45 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు పేర్కొంది. అయితే ఈ రంగం వృద్ధి విస్తృతంగా కాకుండా పరిమితంగా ఉండడాన్ని ఎత్తి చూపించింది. అధిక విలువను తీసుకొచ్చే డిజైన్, విడిభాగాలు, మేధో హక్కుల (ఐపీ) పరంగా దేశీ సంస్థల పాత్ర పరిమితంగానే ఉన్నట్టు తెలిపింది. అదే సమయంలో మొబైల్, అధికంగా అమ్ముడుపోయే కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల అసెంబ్లింగ్‌కే భారత కంపెనీలు ఎక్కువగా పరిమితమైనట్టు వివరించింది. దీని స్థానంలో డిజైన్, తయారీ, ఐపీ, వ్యాల్యూ చైన్‌తో కూడిన సమగ్రమైన ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా భారత్ అవతరించాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది.

#### వృద్ధికి అపార అవకాశాలు..

అంతర్జాతీయ ఈఎంఎస్ మార్కెట్ 2025లో 640--650 బిలియన్ డాలర్లుగా ఉంటే, 2030 నాటికి ట్రిలియన్ డాలర్లకు పెరగనున్నట్టు కేపీఎంజీ నివేదిక అంచనా వేసింది. అనుసంధానత, ఎలక్ట్రిఫికేషన్, ఓఈఎం అవుట్‌సోర్సింగ్ ఈ మార్కెట్ విస్తరణకు దోహదం చేయనున్నట్టు తెలిపింది. అంతర్జాతీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం కేవలం ఖర్చులను నియంత్రించుకోవడం కంటే, నమ్మకమైన ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడంపై ఎక్కువగా దృష్టి పెడుతున్నట్టు పేర్కొంది. దీంతో ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో భారత్ వాటా 5--6 శాతంగానే ఉండగా, ఇక్కడి నుంచి భారీ వృద్ధి సాధించడానికి బలమైన అవకాశాలు ఉన్నట్టు వెల్లడించింది.

#### ఈ చర్యలు అవసరం..

ఎలక్ట్రానిక్స్ తయారీకి అవసరమైన కీలక విడిభాగాల కోసం భారత్ ఇప్పటికీ 80--95 శాతం మేర దిగుమతులపైనే ఆధారపడి ఉన్నట్టు ఈ నివేదిక వెల్లడించింది. దీనివల్ల ఇక్కడి కంపెనీల లాభాల మార్జిన్లు తగ్గిపోతున్నాయని.. దీన్ని అధిగమించడం అత్యంత ముఖ్యమని ఈ నివేదిక సూచించింది. సాధారణ ఎలక్ట్రానిక్స్ వస్తువుల తయారీ ద్వారా మార్కెట్ పరిమాణం పెరిగినప్పటికీ.. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం క్లిష్టమైన సాంకేతికత కలిగిన ఆటోమోటివ్, ఇండస్ట్రియల్, ఏరోస్పేస్ రంగాలపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొంది. ఈ రంగాల్లో అధిక విలువ సృష్టికి అవకాశాలున్నట్టు వివరించింది. ఎలక్ట్రానిక్స్ తయారీలో తక్కువ వ్యయాలతో అంతర్జాతీయంగా భారత్ పోటీపడేందుకు కేవలం సామర్థ్య ఆధారితం కాకుండా నైపుణ్య ఆధారితంగా ఎదగాల్సి ఉందని పేర్కొంది. "ఇందుకోసం ప్రభుత్వం, తయారీ సంస్థలు సమన్వయంతో పనిచేయాలి. దేశీయంగా విడి భాగాల తయారీని పెంచడంతోపాటు కారి?మకుల్లో నైపుణ్యాలను పెంచాలి. ఇంజనీరింగ్--డిజైన్‌పై పెట్టుబడులు పెట్టడం, అంతర్జాతీయ విలువ ఆధారిత వ్యవస్థతో అనుసంధానం కావడంపై దృష్టి సారించాలి"అని ఈ నివేదిక సూచించింది.

## సముద్రంపై ఏఐ సామ్రాజ్యం!
## శామ్‌సంగ్ కొత్త ప్రయోగం

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న కొద్దీ డేటా సెంటర్ల అవసరం మరింతగా పెరుగుతోంది. అయితే భూమిపై స్థలం కొరత, భారీ విద్యుత్ అవసరాలు, శీతలీకరణ సమస్యలు టెక్ దిగ్గజాలకు సవాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ కొరియాకు చెందిన శామ్‌సంగ్ హెవీ ఇండస్ట్రీస్ సముద్రంపై తేలియాడే ఏఐ డేటా సెంటర్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది.

### మూడు సంస్థలు కలిసి..

తేలియాడే డేటా సెంటర్ల అభివృద్ధి కోసం శామ్‌సంగ్ హెవీ ఇండస్ట్రీస్, గ్రీకు షిప్పింగ్ సంస్థ క్యాపిటల్ క్లీన్ ఎనర్జీ క్యారియర్స్, సముద్ర భద్రతా ప్రమాణాల సంస్థ లాయిడ్స్ రెజిస్టర్ కలిసి సంయుక్త అభివృద్ధి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇటీవల గ్రీస్‌లో జరిగిన ప్రముఖ అంతర్జాతీయ షిప్పింగ్ ఎగ్జిబిషన్ 'పోసిడోనియా 2026' సందర్భంగా ఈ ఒప్పందాన్ని ప్రకటించారు. ఇందు లో శామ్‌సంగ్ సాంకేతిక రూపకల్పన, నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, క్యాపిటల్ పెట్టుబడులు, ప్రాజెక్టు అభివృద్ధిని పర్యవేక్షిస్తుంది. లాయిడ్స్ రిజిస్టర్ భద్రతా ధ్రువీకరణలు, నియంత్రణ అంశాలను చూసుకుంటుంది.

### డేటా సెంటర్లు సముద్రంపై ఎందుకు?

భారీ ఏఐ డేటా సెంటర్లకు విస్తారమైన స్థలం, అపారమైన విద్యుత్ సరఫరా, అధిక శీతలీకరణ వ్యవస్థలు అవసరం. అమెరికా, యూరప్ వంటి ప్రాంతాల్లో భూమి లభ్యత తగ్గిపోవడం, విద్యుత్ గ్రిడ్ కనెక్షన్ల ఆలస్యం కారణంగా కొత్త డేటా సెంటర్ల నిర్మాణం కష్టమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సముద్రంలో లేదా నదులపై తేలియాడే డేటా సెంటర్లు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నాయి. సముద్రపు నీటినే నేరుగా శీతలీకరణ కోసం వినియోగించడం వల్ల విద్యుత్ వినియోగం కూడా తగ్గే అవకాశం ఉంది.

### 50 మెగావాట్ల సామర్థ్యం.. వేలాది ఏఐ సర్వర్లు

శామ్‌సంగ్ అభివృద్ధి చేస్తున్న తొలి ఫ్లోటింగ్ డేటా సెంటర్ సామర్థ్యం 50 మెగావాట్లు గా ఉంటుంది. ఇది వేల సంఖ్యలో ఏఐ సర్వర్లను నడిపించే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ కేంద్రం రెండు విధాలుగా విద్యుత్తును పొందగలదు. తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్నప్పుడు సముద్ర అడుగు కేబుళ్ల ద్వారా విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానమవుతుంది. అవసరమైతే ద్రవీకృత సహజ వాయువు ఆధారిత సాలిడ్ ఆక్సైడ్ ఫ్యూయల్ సెల్స్ ద్వారా స్వయంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకునే సౌకర్యం కూడా ఉంటుంది.




### సర్వర్లకు సముద్రం సవాలే!

అయితే సముద్రంలో ఏఐ సర్వర్లను దీర్ఘకాలం నిర్వహించడం అంత సులభం కాదు. ఓడల కదలికలు, కంపనాలు, ఉప్పునీటి ప్రభావం, తేమ వంటి అంశాలు సున్నితమైన హార్డ్‌వేర్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ సవాళ్లను అధిగమించేందుకు శామ్‌సంగ్ హెవీ ఇండస్ట్రీస్, సూపర్‌మైక్రో సంస్థతో కలిసి పరిశోధనలు నిర్వహిస్తోంది. సముద్ర వాతావరణంలో సర్వర్ల పనితీరును పరీక్షించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

### షిప్పింగ్ పరిశ్రమకు కొత్త వ్యాపార అవకాశాలు

ఫ్లోటింగ్ డేటా సెంటర్లు షిప్పింగ్ పరిశ్రమకు కూడా కొత్త ఆదాయ మార్గాలను తెరవవచ్చు. ఇప్పటివరకు సరుకు రవాణాపైనే ఆధారపడిన ఓడ యజమానులు, భవిష్యత్తులో టెక్ కంపెనీలు, క్లౌడ్ సేవల సంస్థలకు డేటా సెంటర్ సామర్థ్యాన్ని దీర్ఘకాలిక లీజుకు ఇవ్వడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంది.

### మరిన్ని సముద్ర డేటా సెంటర్లు

ఈ రంగంలో శామ్‌సంగ్ ఒక్కటే కాదు. జపాన్‌కు చెందిన మిత్సుయి ఒ.ఎస్.కె. లైన్స్ , టర్కీకి చెందిన కర్పవర్‌షిప్ కలిసి 73 మెగావాట్ల తేలియాడే డేటా సెంటర్‌ను 2027 నాటికి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. చైనాలో షాంఘై సమీపంలో 24 మెగావాట్ల నీటి అడుగున డేటా సెంటర్ ఇప్పటికే పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో నాటిలస్ డేటా టెక్నాలజీస్ 6.5 మెగావాట్ల బార్జ్ ఆధారిత డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది.

## మోటోరోలా సరికొత్త '5జీ' స్మార్ట్‌ఫోన్లు!



న్యూఢిల్లీ: భారత్‌లో లీడింగ్ కృత్రిమ మేధ (ఏఐ) స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ 'మోటోరోలా' దేశీయ మార్కెట్లోకి సరికొత్త ఫీచర్లతో రెండు 5జీ స్మార్ట్‌ఫోన్లను ప్రవేశపెట్టింది. 'మోటో జీ37', 'మోటో జీ37 పవర్' పేర్లతో వస్తున్న మోడళ్లపై పరిమిత కాల ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తూ, భారీ డిస్కౌంట్లను అందుబాటులోకి తెచ్చింది. వినియోగదారుల బడ్జెట్‌కు తగినట్లుగా అత్యంత తక్కువ ధరకే ప్రీమియం తరహా ఫీచర్లు, అత్యుత్తమ బ్యాటరీ పర్ఫార్మెన్స్, మిలిటరీ గ్రేడ్ ల్యాబ్ సర్టిఫైడ్ రక్షణతో ఈ ఫోన్లను తీసుకొచి?చనట్లు కంపెనీ పేర్కొంది. ఈ స్మార్ట్‌ఫోన్లు ఆకర్షణీయమైన పాంటోన్ కలర్ ఆప్షన్లలో లభిస్తాయి.

### ఫీచర్లు ఇవే

మోటో జీ37, మోటో జీ37 పవర్.. ఈ రెండు ఫోన్లలోనూ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన భారీ 6.7 అంగుళాల డిస్‌ప్లేను అందించారు. సినిమాటిక్ ఆడియో అనుభూతిని అందించే వినూత్నమైన 'డాల్బీ అట్మోస్' స్టీరియో స్పీకర్లు ఉన్నాయి. ఫోటోగ్రఫీ కోసం గూగుల్ ఏఐ ఎడిటింగ్ టూల్స్ సపోర్ట్ చేసే '50ఎంపీ క్వాడ్ పిక్సెల్ ఏఐ కెమెరా'ను ఈ రెండు మోడళ్లలోనూ అమర్చారు. ముఖ్యంగా 'మోటో జీ37 పవర్' ఫోన్‌లో మూడు రోజుల పాటు నిరంతరాయంగా పనిచేసే భారీ 7000ఎంఏహెచ్ బ్యాటరీ, 33డబ్ల్యూ టర్బోపవర్ ఛార్జింగ్ సదుపాయం ఉన్నాయి. అలాగే ఇందులో శక్తివంతమైన మీడియాటెక్ డైమెన్సిటీ 6400 ప్రాసెసర్, 128జీబీ స్టోరేజ్, గరిష్టంగా 24జీబీ వరకు ర్యామ్ బూస్ట్ చేసుకునే ఆప్షన్ అందించారు. దీనికి రక్షణగా స్క్రీన్ పై గొరిల్లా గ్లాస్ 7ఐ, ఎంఐఎల్--ఎస్‌టీడీ--810 హెచ్ మిలిటరీ గ్రేడ్ సరి?టఫికేషన్, ఐపీ64 వాటర్--రెసిస్టెంట్ డిజైన్ ఉన్నాయి. స్మార్ట్ యూజర్ అనుభూతి కోసం గూగుల్ 'జెమిని', 'సర్కిల్ టు సెర్చ్' వంటి ఏఐ ఫీచర్లు ఇందులో ఇన్‌బిల్ట్‌గా వస్తాయి. ధరల విషయానికొస్తే: మోటో జీ37 బేసిక్ మోడల్ ప్రత్యేక పరిమిత కాల ఆఫర్ ధర రూ.13,999 గా ఉంది (దీని అసలు ధర రూ.14,999). ఇక 'మోటో జీ37 పవర్' మోడల్ 4జీబీం128జీబీ వేరియంట్ ప్రారంభ ధర రూ.15,999 గా ఉండగా , దీని టాప్ వేరియంట్ (8జీబీం128జీబీ) అసలు ధర రూ.21,999 కాగా.. రూ.2,000 బ్యాంక్ ఆఫర్‌తో రూ.19,999 కే లభిస్తుంది. వినియోగదారులు ఈ ఫోన్లను ఈ--కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్, మోటోరోలా అధికారిక వెబ్‌సైట్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రిటైల్ స్టోర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు.

## అభివృద్ధి సంక్షేమం కరపత్రాలను పంపిణీ చేస్తున్న విక్కుర్తి యాస

### ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



అవనిగడ్డ అవనిగడ్డ నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు, రెండు ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం. పేరుతో నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో గురువారం విక్కుర్తి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో విక్కుర్తి పాల్గొని, కరపత్రాలను పంపిణీ చేశారు. అవనిగడ్డ పంచాయతీలోని ఒకటవ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు రెండు సంవత్సరాల నుంచి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని విక్కుర్తి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యువనేత నారా లోకేష్ సూచనల మేరకు అవనిగడ్డ నియోజకవర్గంలోని 6 మండలాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అవనిగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, విక్కుర్తి రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, అశ్వరావుపాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, పరుచూరి దుర్గాప్రసాద్, అవనిగడ్డ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచర్ల ఆనంద్,దేగల రాఘవ, మెగావత్తు గోపి, లుక్కా శ్రీనివాసరావు, నాగిడి రాంబాబు, లింగం బాబురావు, జటావత్తు శ్రీను, పిరాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం నిర్వహిస్తున్న జూపూడి వీరబాబు లావణ్య దంపతులు అంగరంగ వైభవంగా

### శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం




అవనిగడ్డ జులై 30 శ్రీవార్త : శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, గురువారం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయం శ్రీ దేవి శ్రీ భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవార్ల దేవాలయ సముదాయం, 7వ వార్డు లోని ప్రాంగణంలో ప్రతి నెల నిర్వహించే శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ నడుమ నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్లాస్టిక్ రహితంగా స్టీల్ ప్లేట్లు గ్లాసుల ను ఉపయోగించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ ఎన్ ఆర్ వి సేవాసమితి దేశ అన్నపూర్ణమ్మ. బెజవాడ ధన సురేష్. కొల్లిపర్ర రాధాకృష్ణ. విశ్వం శెట్టి శ్రీనివాస్. చెన్నగిరి లోకేష్. కోడూరు పవన్. వేముల నరేష్. ఆరవ శ్రీనివాసరావు లతోపాటు పలువురు పాల్గొని సేవలను అందించారు,

## సారే సమర్పిస్తున్న భక్తులు

### అమ్మవార్లకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలు సమర్పణ




అవనిగడ్డ దివిసీమకు కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామ దేవత శ్రీ లంకమ్మమ్మ వారికి గురువారం ఆరో వార్డు నుండి మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా తీన్మార్ డప్పు కోలాటాల నడుమ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సరే సమర్పించారు. ఏడో వార్డులోని శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సీతమ్మ తల్లికి దేసు అన్నపూర్ణమ్మ సంకల్పంతో వారి నేతృత్వంలో భక్తుల అందరి చేతుల మీదుగా ఘనంగా ఆసాడసారే సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ఆయా అమ్మవార్లకు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన వస్త్రాలు సమర్పించి పసుపు కుంకుమ చలిమిడి వడపప్పు లతోపాటు పలు రకాల స్వీట్లు. పూలు పళ్ళతో సరే సమర్పించారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను లంకమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ అన్నపురెడ్డి వెంకట స్వాములు స్వయంగా పర్యవేక్షించగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఎస్ వి ఎస్ ఆర్ వి సేవాసమితి స్వయంగా పర్యవేక్షించింది,

## నేడే సర్వసభ్య సమావేశం

అవనిగడ్డ శుక్రవారం ఉదయం10 గంటలకు అవనిగడ్డ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అయిన తుంగల సుమతీదేవి అధ్యక్షతన సమావేశ మందిరంలో జరుగుతుందని ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని మండల్ పరిషత్ అభివృద్ధి అధికారిని ఎం మరియాదేవి గురువారం ఒక ప్రకటనలో కోరారు. సర్వసభ్య సమావేశానికి 27 శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి సమాచారంతో నిర్ణయించిన సమయానికి హాజరు కావాలని ఆమె కోరారు,

## కృష్ణా--పెన్నార్ నదుల అనుసంధానానికి కేంద్రం కీలక ముందడుగు ....ఎంపీ బాలశౌరి

### డి పి ఆర్ పూర్తయింది, 6 సార్లు చర్చలు - లోక్‌సభలో ఎంపీ వల్లభనేని బాలశౌరి



మచిలీపట్నం కృష్ణా--పెన్నార్ నదుల అనుసంధాన ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదిక 2022లోనే పూర్తయిందని, సమగ్ర ప్రాజెక్టు నివేదికను 2024 జనవరిలో రాష్ట్రాలకు పంపామని కేంద్ర జలశక్తి శాఖ లోక్‌సభలో తెలిపింది. పార్లమెంట్‌లో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సమాధానమిస్తూ, కృష్ణా(నాగార్జునసాగర్)--పెన్నార్(సోమశిల) లింక్ గోదావరి(ఇంచంపల్లి)--కావేరి ప్రాజెక్టులో భాగమని పేర్కొంది. ఈ ప్రాజెక్టులో గోదావరి--కృష్ణా, కృష్ణా--పెన్నార్, పెన్నార్--పాలార్--కావేరి అనే మూడు ప్రధాన అనుసంధానాలు ఉన్నాయని తెలిపింది. డి పి ఆర్ ను 2024 జనవరిలో సంబంధిత రాష్ట్రాలకు పంపిందని, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కోసం ఇప్పటికే 6 అంతర్రాష్ట్ర సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ, ఏపీ దీర్ఘకాలిక నీటి అవసరాలకు ఈ ప్రాజెక్టు కీలకమన్నారు. రాష్ట్రాల మధ్య త్వరగా ఏకాభిప్రాయం సాధించి అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రాజెక్టు అమలైతే రాయలసీమ, దక్షిణ ఏపీకి సాగు, తాగునీటి రంగాల్లో పెద్ద మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్నాథపురంలో ఆషాడ సారె సమర్పణ - సుభద్రాదేవికి మహిళల పూజలు

### ఆషాడ మాసంలో సుభద్రాదేవికి సారె - జగన్నాథ ఆలయంలో భక్తి పారాయణం



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్




: ఆషాడ మాసం సందర్భంగా జగన్నాధపురంలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో సుభద్ర, బలరామ సహిత స్వామివారికి మహిళా భక్తులు ఆషాడ సారె సమర్పించారు. ఆషాడ మాసంలో భాగంగా స్థానిక జగన్నాథ స్వామి ఆలయంలో మహిళా భక్తులు సుభద్రాదేవికి ఆషాడ సారెను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు జగన్నాథ అష్టకాన్ని 27 సార్లు పారాయణం చేశారు. అనంతరం సారె సమర్పించిన అమ్మవారి ప్రసాదంతో పాటు దేవస్థానం ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండవేటి మురళీకృష్ణ, ప్రధాన అర్చకులు బృందావనం సుధీర్ ఆచార్యులు, చైర్‌పర్సన్ గంపల దుర్గాభవాని, కమిటీ సభ్యులు మాదిరెడ్డి అంజిబాబు, ఘంటసాల అనురాధ, తమ్మన మల్లేశ్వరి, పి.జంగాల సుదర్శన, దేవగుప్తపు భారతి, దేవగుప్తపు సత్యవాణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను తీసుకెళ్తున్న తెలుగుదేశం పార్టీ

### ప్రజల ఆదరణే కూటమి ప్రభుత్వానికి అతిపెద్ద బలం .... గోపు సత్యనారాయణ



మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నాలుగో రోజు మచిలీపట్నం నియోజకవర్గంలోని కానూరు గ్రామం 1, 2, 3, 4 బూత్‌లలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు,



కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు సహా అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విశేష ఆదరణ కనిపిస్తోందని, ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే డోర్ టు డోర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజలకు పార్టీకి మధ్య వారధిగా నిలిచి ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ చేర్చాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కూడా మచిలీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్‌లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి మినవల్లి నాగేశ్వరరావు, జి. రవి, సీహెచ్. సత్యం, దాసి విజయ్ కుమార్, జి. ప్రభాకర్, వీరవల్లి శ్రీను, దుర్గ, వై. ఈశ్వరరావు, పి. నాగరాజు, బసవాని ఏడుకొండలు, బసవాని రమేష్, జయరాజు, పీత రాము, మోపిదేవి కృష్ణ, బొట్ల సాయి, రాజులపాటి బాబీ, షేరు సుబ్రహ్మణ్యం, నడకదుటి జోజిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచిలీపట్నం పేరుతో జంతర్గామి విధ్వంసక నౌక నిర్మాణంపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం

### బందరు ప్రజల ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపునిచ్చినందుకు ధన్యవాదాలు



మచిలీపట్నం గేట్ వే ఆఫ్ మారవతిగా నిర్మితమవుతున్న 'మచిలీపట్నం పోర్టు' పేరుతో కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ సంస్థ ఓ భారీ జలాంతర్గామి విధ్వంసక నౌకను నిర్మించడం హర్షణీయం. భారత నౌకాదళం కోసం కేంద్రం నిర్మిస్తున్న ఎనిమిది జలాంతర్గామి విధ్వంసక నౌకలలో ఒకటి మచిలీపట్నం పేరుతో నిర్మించడం ఎంతో సంతోషకరం. ఈ నౌకను తూర్పు తీరంలో సముద్ర అంతర్భాగంలో నిఘా ఉంచేందుకు, జలాంతర్గాముల విధ్వంసానికి, తక్కువ శ్రేణి సముద్ర కార్యకలాపాలకు వినియోగించనున్నారు. మచిలీపట్నం పేరును జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా భారీ యుద్ధ నౌకను నిర్మించడం బందరు ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## నౌకాదళం యుద్ధనౌకకు మచిలీపట్నం నామకరణం.

### ఇది చారిత్రక నిర్ణయం అన్న మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్



కృష్ణాజిల్లా సముద్ర వాణిజ్య వారసత్వానికి ప్రతీక అయిన మచిలీపట్నం పేరును భారత నౌకాదళం అత్యాధునిక యుద్ధ నౌకకు పెట్టడం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయమని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేసారు. ప్రతి కృష్ణా జిల్లా లోని ప్రతి ఉక్కరికీ గర్వకారణం అన్నారు. నౌకాదళం కోసం నిర్మిస్తున్న 'మచిలీపట్నం' సబ్ మరైన్ వార్ఫేర్ షాల్లో వాటర్ క్రాఫ్ట్ ప్రారంభం కావడం దేశ తీర భద్రతను మరింత బలోపేతం చేసే ఆలోచన అని వ్యాస్ ప్రసంశించారు. ఎనభై శాతానికి పైగా స్వదేశీ సాంకేతికతతో రూపొందుతున్న ఈ నౌక ఆత్మనిర్భర్ భారత్ దిశగా భారత రక్షణ రంగం సాధిస్తున్న పురోగతికి నిదర్శనం అని బూరగడ్డ పేర్కొన్నారు. మచిలీపట్నం పేరును జాతీయ స్థాయిలో మరింత గర్వంగా నిలబెట్టిన భారత నౌకాదళానికి రక్షణ మంత్రిత్వ శాఖకు వేద వ్యాస్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## విక్కుర్తికి అభినందనల వెల్లువ

కృష్ణాజిల్లా : అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన ఇంచార్జ్‌గా నియమితులైన విక్కుర్తి




వెంకట శ్రీనివాసరావుకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. గురువారం అవనిగడ్డలోని ఆయన నివాసానికి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విక్కుర్తి వెంకట శ్రీనివాసరావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, నాయకత్వ లక్షణాలను కొనియాడిన నాయకులు, ఆయన సారథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు పార్టీ శ్రేణుల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేస్తానని విక్కుర్తి




వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు. రోజంతా ఆయన నివాసం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సందడితో సందడి వాతావరణం నెలకొంది.

## కృష్ణ జిల్లా గ్రంథాలయానికి ఐఏఎస్ పోటీ పరీక్షల

### 30 వేల రూపాయల విలువైనస్టడీమెటీరియల్అందజేసిన లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్




మచిలీపట్నం 30వేల రూ విలువైన పుస్తకాలు లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలోలి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ కు గురువారం సాయంత్రం

అందజేశారు .ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ఎల్మాట్లాడుతూ యువతకు ఉపయోగపడే ఐఏఎస్ మరియు పోటీ పరీక్షల స్టడీ పుస్తకాలు మరియు భారతీయ సంస్కృతిసాంప్రదాయాలకు సంబంధించి విలువైన గ్రంథాలను నగర ప్రజలకు ఉపయోగపడే విధంగా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యురాలు కంచర్లపల్లి శ్రీ చంద్ర నాగార్జున యూనివర్సిటీలో పి హెచ్ డి కోర్సును పూర్తి చేసి తనకు ఉపయోగపడిన విలువైన పుస్తకాలను ఇతరుల కోసం జిల్లా గ్రంథాలయంలో అందించడం ఆదర్శప్రాయం అని బాలాజీ అన్నారు జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన జిల్లా గ్రంథాలయానికి శ్రీ చంద్ర అందించిన చేయుత యువతకుస్ఫూర్తిదాయకమని తెలిపారు జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రధాన కార్యదర్శి అసిస్టెంట్ లైబ్రేరియన్ బీరం వెంకట రమణమాట్లాడుతూ తమ గ్రంథాలయంలో లేని విలువైన పోటీ పరీక్షల పుస్తకాలు సంస్కృతి సాంప్రదాయ గ్రంథాలు అందజేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకి శెట్టి వనజ, మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, అధ్యాపకులు లంకిశెట్టి హరినాథ్ బాబు, యువ న్యాయవాది లంకి శెట్టి సాయి ఫణి సంతోష్, మాదిరెడ్డి అంజి బాబు, లైబ్రరీ సిబ్బంది రామారావు, మాదిరెడ్డి సుగుణ కుమారి, విద్యార్థి విద్యార్థినిలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రూ.10 లక్షల సి ఎస్ ఆర్ విరాళం

### దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ సంస్థ సేవలు అభినందనీయం:....ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

Deepak NEXGEN Nutrition Empowered

కృష్ణాజిల్లా: మచిలీపట్నంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ అభివృద్ధికి దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి రూ.10 లక్షల



విరాళాన్ని అందించింది. హనుమాన్ జంక్షన్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లొద్దాని రమేష్ చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం సానుకూలంగా స్పందించి, జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేయనున్న యాక్టివ్ ఎల్ఈడీ స్క్రీన్ల కొనుగోలు కోసం రూ.10 లక్షల సి ఎస్ ఆర్ నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు సంస్థ డైరెక్టర్ అడుసుమిల్లి చైతన్య వాసు (మున్నా బాబు) గురువారం మచిలీపట్నంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ను కలిసి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక సదుపాయాలతో జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేయడంలో ఈ నిధులు కీలకంగా ఉపయోగపడతాయని అన్నారు. పోలీసు శాఖ ఆధునీకీకరణకు ప్రైవేట్ సంస్థలు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొంటూ, దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ గడ్డమీద సత్యనారాయణ మాతృమూర్తికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు నివాళి

సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీద సత్యనారాయణ గారీ మాతృమూర్తి శ్రీమతి పార్వతమ్మ పరమపదించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి స్వగృహానికి వెళ్లి పార్వతమ్మ అమృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గడ్డమీద సత్యనారాయణ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు. పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు చిక్కుల మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, గొల్ల నవీన్ తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

### క్యాంపు కార్యాలయంలో ప్రజలతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలను కలిసి వారి సమస్యలను ఓర్పుగా విన్నారు. వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, వాటిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సత్వర పరిష్కారానికి కృషి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో సదాశివపేట మండల ప్రజలకు పోలీస్ సూచనలు ఇన్స్పెక్టర్ డి. వెంకటేశం జనం, సంగారెడ్డి ప్రతినిధి : 1. పాడుపడ్డ లేదా పగుళ్లు ఉన్న ఇళ్లలో ఉండకూడదు. 2. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్ళకూడదు. 3. కరెంటు స్తంభాలు , తెగిన వైర్లు ఉన్న దగ్గరికి వెళ్ళకూడదు- ముట్టకూడదు. 4. పంట పొలాల దగ్గర బోర్ మోటార్స్ వేసినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. 5. పారుతున్న వాగులు ,వంతెనలు , నదులు గుండా నడిచేవారు కానీ వాహనదారులు విటి గుండా దాటకూడదు. 6. వర్షపు నీరు ఎక్కువగా చేరిన ప్రాంతాల్లో నడవ కూడదు. 7. చిన్నారులు , వృద్ధులు , గర్భిణీలు బయటకు వెళ్ళ వద్దు. 8. ఈత కోసం , చేపల వేటకు వెళ్లి మరియు సరదాగా సెల్ఫీ కోసం వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోకండి. 9. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112 కు కాల్ చేయండి.

## గోదావరి ప్రవాహాన్ని పరిశీలించిన జన్నారం ఎస్ఐ ఉదయ్ కిరణ్....

ఖానాపూర్ నియోజకవర్గం జూలై 30; జన్నారం మండలంలోని కలమడుగు గోదావరి నది ప్రవాహ ప్రాంతాన్ని జన్నారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉదయ్ కిరణ్ గురువారం పరిశీలించారు. భారీ వర్షాలతో నదిలో నీటి ప్రవాహం పెరగడంతో పరిస్థితిని స్వయంగా తనిఖీ చేశారు. ప్రజలు నది వద్దకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## పంటల బీమాపై రైతులకు ముఖ్య గమనిక

రేపల్లె జులై 30 రేపల్లె మండలంలోని బేతపూడి, కారుమూరు గ్రామాల్లో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో (పీఎంఎఫ్ బి వై ) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంట నష్టాల నుంచి ఆర్థిక రక్షణ పొందేందుకు పంటల బీమా ఎంతో ముఖ్యమైనదిఅనిఅన్నారు

## టి యు డబ్ల్యూ జె హెచ్ -143 బయ్యారం మండలం నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఖఔజీ ఎ-143

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో సభ్యత్వ నమోదు, నూతన మండల కమిటీ ఎన్నిక



లోకల్ గైడ్ బయ్యారం న్యూస్జూలై 30ఖఔజీ ఎ-143 ఆధ్వర్యంలో నేడు బయ్యారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం తో పాటుగా మండల కమిటీ ఎన్నిక జరిగింది. బయ్యారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సభ్యత నమోదు ప్రారంభించారు.ఖఔజీ ఎ-143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, ఈరగాని బిక్షం, గాడిపల్లి శేఖర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. మద్దినేని గుట్టయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బయ్యారం మండలంలో ని ప్రింట్ ం ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరై తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో ఖఔజీ ఎ -143 బయ్యారం మండల కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు: మహ్మద్ సుభాన్ (మహా న్యూస్) , పధాన కార్యదర్శి: పల్లెపొంగు ఉపేందర్(రాజ్ న్యూస్), ఉపాధ్యక్షులు:బయ్య మహేష్ (టి.వి.5), ఉపాధ్యక్షులు: వర్స ప్రకాశ్ (ప్రజా మార్గం), సహాయ కార్యదర్శి:పుల్లూరి ఉపేందర్ (మహానది), కోశాధికారి:పిల్లల నర్సింహారావు (ఎవ్జ), సభ్యులు:బండారి వీరన్న (సాక్షి), మండా రవి తోట శ్రీను దేశాయి వేంకటేశ్వర్లు కుంట ప్రభాకర్ (ప్రైమ్9), భూక్య చిట్టిబాబ్-9), భూక్య నరేందర్ (విజేత), నార పోగు రాంబాబు (జై తెలంగాణ),కేదాసు సుధాకర్ , హలావత్ లాలు (అవఓం10), అట్లూరి సంగన్న(నినాదం), కిషోర్ ( లోకల్ గైడ్).

## మొక్కలు నాటి.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం:



మిడ్జిల్ జులై 30( లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం పెద్దగుండ్ల తండా గ్రామ లో గురువారం మొక్కల పంపిణీతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న హరితహారం లక్ష్యాలను విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని జీవించేలా సంరక్షించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రామ పంచాయతీ తరఫున నిరంతరం చర్యలు చేపడుతున్నామని, ప్రతి ఇంటి ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చని వాతావరణాన్ని నెలకొల్పాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో యువత, మహిళలు, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ, అంగన్వాడి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో రంగారెడ్డి జిల్లా వ్యూహాత్మక స్థానాన్ని ఆక్రమించింది - రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో రంగారెడ్డి జిల్లా వ్యూహాత్మక స్థానాన్ని ఆక్రమించిందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి అన్నారు. జిల్లాలో ఎగుమతులను ప్రోత్సహించడానికి ఇప్పటికే ఉన్న పరిశ్రమలను తమ ఉత్పత్తులను ఎగుమతి చేసేలా ప్రోత్సహించడానికి, మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో రంగారెడ్డి జిల్లా ఒక వ్యూహాత్మక స్థానాన్ని ఆక్రమించి, రాష్ట్రంలోని అత్యంత చైతన్యవంతమైన పారిశ్రామిక మరియు ఎగుమతి ఆధారిత జిల్లాలలో ఒకటిగా ఆవిర్భవించింది అని అన్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం వలన, ఈ జిల్లా మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, నైపుణ్యం గల మానవ వనరులు, పరిశోధనా సంస్థలు, మరియు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ప్రాప్యత పరంగా గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది అని అన్నారు. సంవత్సరాలుగా, ఇది ఐటీ ం ఐటీఈఎస్, రక్షణ ం ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ మెటీరియల్స్, సోలార్ ప్యానెల్స్, ప్లాస్టిక్ ఉత్పత్తులు, మరియు క్వార్ట్జ్ ం ఫెల్డ్‌స్పార్ ఆధారిత పరిశ్రమలలో బలమైన ఉనికితో ఒక ప్రధాన తయారీ మరియు సేవల కేంద్రంగా అభివృద్ధి చెందింది అని పేర్కొన్నారు.డీజీఎఫ్‌టీ అధికారుల సమన్వయంతో డిస్ట్రిక్ట్ ఎక్స్ ఫర్ట్ హబ్ కింద నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్.ఎ. చవాన్, జాయింట్ డీజీఎఫ్‌టీ, శ్రీమతి ఎం. శ్రీ లక్ష్మి, జీఎం, డీఐసీ, శ్రీమతి ఎన్. సుమతి, అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ, ఏపీఈడీఏ, వాల్‌మార్ట్, ఇండియా పోస్ట్ వంటి ఎగుమతి ప్రోత్సాహక మండళ్ల ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు మరియు పలు సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని, వివిధ పథకాలు మరియు అవకాశాలపై అవగాహన కల్పించారు. ఇ-కామర్స్ ద్వారా వ్యాపార అభివృద్ధిపై అవగాహన కల్పించారు.అధికారులు పథకాలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, ఎగుమతి విధానాలు, అంతర్జాతీయ మార్కెటింగ్ అవకాశాలు, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక సహాయం, ఇ-కామర్స్ ద్వారా వ్యాపార విస్తరణ మరియు ఎగుమతుల సమయంలో వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వివరణ ఇచ్చారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు కొరకు ఇచ్చిన జీవో నం. 641ను తక్షణమే రద్దు చేయించండి

ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు ఏర్పాటు

డంపింగ్ యార్డ్ వల్ల 40 గ్రామాల భవిష్యత్తును అంధకారంలోకి

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌ను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం

అందజేసిన షాద్నగర్ బిజెపి ఇంచార్జ్ అందె బాబన్న, బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్నగర్ )రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును తక్షణమే నిలిపివేయాలని కోరుతూ షాద్‌నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ అందె బాబన్న, బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి కేంద్ర బొగ్గు ం గనుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకుడు జి. కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిద్ధాపూర్ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఆందోళనలు, వ్యవసాయం, పర్యావరణం, భూగర్భ జలాలు మరియు ప్రజారోగ్యంపై డంపింగ్ యార్డ్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి... జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించాలి

ఖమ్మం నగరం 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం జూన్ - 30 : లోకల్ గైడ్ విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, పాఠశాల వయస్సు గల ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ప్రోత్సహించారు. విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు, అధికారులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనం అన్నం, ఆకుకూరల పప్పు, సాంబారు, రాగిజావ ను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మియాపూర్‌లో విషాద ఘటన.. రెండు రోజులైనా గల్లంతైన వ్యక్తి జాడ లేదు.

తెలంగాణ రక్షణ సేన నాయకులు



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, జులై 30 : - శేరిలింగంపల్లి నియోజకవర్గం హైఫస్పేట డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ నారాయణ్ ఎస్టేట్స్ మంగళవారం రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య బాల్లయ్య అనే వ్యక్తి ఓపెన్ నాలాలో పడి గల్లంతైన ఘటన తీవ్ర ఆందోళనకు తెలంగాణ రక్షణ సేన నాయకులు గురిచేస్తోందని తెరాస నాయకులు అన్నారు. శేరిలింగంపల్లి తెరాస పార్టీ ఇంచార్జి వాసిలి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వారు గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. ఘటన జరిగి రెండు రోజులు గడిచినా బాలయ్య ఆచూకీ లభించకపోవడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై స్పందించిన తెలంగాణ రక్షణ సేన నాయకులు, ప్రభుత్వం కేవలం హైడ్రాపైనే కాకుండా నగరంలోని ఓపెన్ నాలాలు, ప్రమాదకర డ్రైనేజీల భద్రతపైనా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వర్షాకాలంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఓపెన్ నాలాలను మూసివేయడం, రక్షణ గోడలు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో విష్ణువర్ధన్ చారీ, షేక్ అస్లాం, మురుగేషన్ వేళ్ళు, సలాం తదితరులు పాలుగోన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గం లో ఘనంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహణ.

కల్లూరులో..కల్లూరు మరియు తల్లాడ మండలానికి సంబంధించి రైతు సదస్సు నిర్వహించిన రెవెన్యూ మంత్రి గౌ.పొంగులేటి శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ , ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ , కల్లూరు సబ్ కలెక్టర్ శ్రీ అజయ్ యాదవ్ .

అడిసషనల్ కలెక్టర్ , సబ్ కలెక్టర్ .



ఖమ్మం జిల్లా కల్లూరు, జూలై30,: లోకల్ గైడ్:కల్లూరు మరియు తల్లాడ మండలాల ప్రజలు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం లో వేలాదిగా పాల్గొని వారి సమస్యలు ను దరఖాస్తు రాసి నేరుగా స్వయంగా మంత్రి శ్రీ పొంగులేటి గారికి మరియు మీూా రాగమయి గారికి అందించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని తెలిపిన పొంగులేటి శ్రీనన్న గారు ..గత దీ=ూ ప్రభుత్వం చేసిన మోసం, దగా, దోపిడీ గురించి



ప్రజలకు వివరించారు.... ప్రజలు సమస్యలు తెలియజేసిన వెంటనే సంబంధిత అధికారులు ద్వారా పరిష్కార మార్గం చూపారు.... తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టీ గారికి మంత్రివర్యులు శ్రీ తుమ్మల గారికి, పొంగులేటి గారికి సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన... రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్ .

## భారీ వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీలో పరిస్థితులను పరిశీలించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గౌరవ శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి గారు



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గౌరవ శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి గారు పరిశీలించారు.వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గారు స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే గారు, వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైనేజీలు, రోడ్లు, నీటి ప్రవాహ మార్గాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు."భారీ వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలి. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి" అని ఎమ్మెల్యే గారు తెలిపారు.అలాగే, ప్రజలు వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే గారు కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి గారు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు గారు, బెల్లంపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ గారు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 50 వేల మెట్రిక్ టన్నుల క్రషింగ్‌తో సిద్దిపేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మరో మైలురాయి: హరీష్ రావు

ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి --

రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని మాజీ మంత్రి సూచన



సిద్దిపేట, జూలై 30(లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ 50 వేల మెట్రిక్ టన్నుల క్రషింగ్ పూర్తి చేసి మరో కీలక మైలురాయిని చేరుకుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్ రావు తెలిపారు. గురువారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆయిల్ ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, తక్కువ కాలంలోనే ఫ్యాక్టరీ ఈ స్థాయి విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. సిద్దిపేట ఫ్యాక్టరీలో ఆయిల్ రికవరీ (టర్న్ ఓవర్) శాతం ఎక్కువగా ఉండటం వల్ల రైతులకు అధిక ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ రోజుకు 600 టన్నులు, నెలకు 18 వేల టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో పనిచేస్తోందని తెలిపారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అప్పుడే రిఫైనరీని ఏర్పాటు చేశామని, పామ్ గెలలు ఫ్యాక్టరీలోకి వెళితే శుద్ధి చేసిన నూనె బాటిళ్ల రూపంలో వినియోగదారుల వంటింటికి చేరేలా ఆధునిక సదుపాయాలు కల్పించామని వివరించారు. పిప్పిని వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని కూడా అమలు చేస్తున్నామని తెలిపారు.కాళేశ్వరం నీళ్లు, చెక్‌డ్యామ్‌ల వల్ల భూభాగంలో తేమ పెరగడంతో సిద్దిపేట ప్రాంతం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా మారిందన్నారు. ప్రస్తుతం పామ్ గెలల ధర రూ.24 వేల వరకు చేరడంతో రైతుల్లో ఈ పంటపై ఆసక్తి పెరిగిందని చెప్పారు.రైతులకు అవసరమైన మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని, చందలాపూర్, ఎల్లాయిగూడ, ములుగు ప్రాంతాల్లో ఉన్న నర్సరీల ద్వారా అవసరమైన మొక్కలను సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు వ్యవసాయ, ఆయిల్ ఫెడ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉండాలని హరీష్ రావు సూచించారు. సిద్దిపేట జిల్లా ఆయిల్ పామ్ సాగులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పట్టణంలో పలు బస్తీలను పరిశీలించిన ఎమ్మెల్యే.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న పరిస్థితులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు.వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని,లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డ్రైనేజీలు,రోడ్లు,నీటి ప్రవాహ మార్గాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ప్రజల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని,క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని,లోతట్టు ప్రాంతాలు,నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటు వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలిని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలు వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి,బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి,బెల్లంపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్,పలువురు కౌన్సిలర్లు,నాయకులు అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\